
ప్రభాత
# నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | TGTEL/25/A0100 | వాస్తవాలే వార్తలుగా..

9.8.2025 శనివారం Saturday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 62 | పేజీలు : 16 Pages : 16 | వెల రూ. 2.00 | Published from : Hyderabad Circulated to : Telangana

రిపోర్టర్లు కావలెను
జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి నేటి సాక్షి ఆహ్వానం పలుకుతుంది.
తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.
9119949944
7897222788 - 7897222789


## బీజేపీకి తొత్తుగా ఎన్నికల సంఘం



- ఓట్ల దొంగతనానికి ఈసీ సహకారం
- తన ఆరోపణలపై ఎందుకు మౌనం
- వెంటనే ప్రజలకు నిజాలు వెల్లడించాలి
- బెంగళూరులో రాహుల్ తీవ్ర విమర్శలు

**బెంగళూరు, ఆగస్ట్ 8:** ఎన్నికల సంఘం తన బాధ్యతల్ని విస్మరిస్తోందని, రాజ్యాంగాన్ని గౌరవించాల్సిన సంస్థ ఇప్పుడు బీజేపీకి అనుకూలంగా పనిచేస్తోందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. ఓట్లను దొంగిలించేందుకు ఎన్నికల సంఘం సహకరిస్తోందని ఆయన విమర్శించారు. బెంగళూరులోని ఫ్రీడమ్ పార్క్‌లో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ శుక్రవారం మరోసారి ఎన్నికల సంఘాన్ని తీవ్రంగా విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించాలంటే ప్రజలు చైతన్యంతో ఉండాలని, ఈ ఎన్నికల్లో న్యాయం

మిగతా 4లో



## ట్రంప్ సుంకాల వడ్డింపు వేళ

04



## హైదరాబాద్ వరదనీరంతా
# మూసీలో చేరాలి

### ప్రణాళికలు సిద్ధం చేయండి

- భారీ వర్షాలతో నగరంలో ఇక్కట్లు
- సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు
- అప్రమత్తంగా ఉండాలని సూచన
- ఈదులవాగులో కొట్టుకపోతున్న కారును కాపాడిన స్థానికులు

“ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) పరిధిలోని కోర్ అర్బన్ ప్రాంతంలో వరద సంబంధిత సమస్యలను పరిష్కరించడానికి శాశ్వత చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. వర్షపు నీటిని మూసీ నదిలోకి మళ్లించడానికి సమగ్ర ప్రణాళికను రూపొందించాలి. ముఖ్యంగా అన్ని చెరువులు, నాలాలు, కాలువలు, ఇతర నీటి మార్గాలను మూసీకి క్రమపద్ధతిలో అనుసంధానించాలి”

**హైదరాబాద్, ఆగస్ట్ 8 :** హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) పరిధిలోని కోర్ అర్బన్ ప్రాంతంలో వరద సంబంధిత సమస్యలను పరిష్కరించడానికి శాశ్వత చర్యలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. హైదరాబాద్ నగరంలో వర్షాలతో తలెత్తుతున్న ఇబ్బందులు, వరద సమస్యకు శాశ్వత పరిష్కారంపై ఉన్నతాధికారులతో సీఎం శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.

మిగతా 2 లో

## ఎస్ఎల్‌బీసీ పనులను ప్రారంభించాలి

ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులను తిరిగి త్వరగా ప్రారంభించాలని అధికారులను రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డిఆదేశించారు. అవసరమైన అనుమతులపై త్వరలో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ నిర్వహిస్తారని చెప్పారు.



- పనులు ఆగిపోవడంతో ఎత్తిపోతలకు ఏటా రూ.750 కోట్లు
- అధికారులతో మంత్రి ఉత్తమ్ సమీక్ష

02



## రేపు బీజేపీలో చేరుతున్నా

బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

బీజేపీ రాష్ట్ర రాష్ట్ర అధ్యక్షుడుతో భేటీ

03



02

## సాయంత్రంలోగా చంపేస్తాం

- ఎంపీ రఘునందన్‌కు బెదిరింపులు

మెదక్ బీజేపీ ఎంపీ రఘునందన్ రావుకు మరోసారి బెదిరింపు ఫోన్ కాల్ వచ్చింది. హైదరాబాద్‌లోనే ఉన్నాం.. సాయంత్రంలోగా చంపేస్తామని ఎంపీని గుర్తు తెలియని వ్యక్తులు బెదిరించారు.



## సృష్టి కేసులో ఇద్దరు కేజీహెచ్ డాక్టర్లు

తవ్వినకొద్దీ బయట పడుతున్న అక్రమాలు

02

## ఐదుగురు ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారు



- రేపు బీజేపీలోకి గువ్వల బాలరాజు
- తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు



## సిట్ విచారణతో ఒరిగేదేమీ లేదు

- సీబీఐ విచాణతోనే దొంగలను పట్టుకునే ఛాన్స్
- ప్రభాకర్, రాధాకిషన్‌కు వేసినా తక్కువే
- సిట్ విచారణ అనంతరం బండి సంజయ్

03

## కమీషన్ల కోసమే కాళేశ్వరం నిర్మాణం

- ప్రతి పథకం వెనకా కమీషన్ల బాగోతం
- ఏ పనిచేసినా దోచుకేవడమే లక్ష్యం
- బిఆర్ఎస్ ఎదురుదాడితో తప్పించుకునే ఎత్తుగడ
- ఇందిరమ్మ ఇళ్ల పంపిణీలో మంత్రి పొంగులేటి విమర్శలు



**హనుమకొండ, ఆగస్ట్ 8 :** గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను కమిషన్ల కోసమే కట్టిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. వారు ఏ పని చేసినా కమిషన్ల కోసమే చేశారని అన్నారు. తెలంగాణను అడ్డంగా దోచుకున్నారని మండిపడ్డారు. ప్రతి పథకంలో కమిషన్ కోసమే నాటి ప్రభుత్వం పని చేసిందని మంత్రి పొంగులేటి ఆరోపించారు.

మిగతా 2 లో



02

## కాళేశ్వరం నివేదిక ఇవ్వండి

- సీఎస్‌ను కోరిన హరీష్ రావు

కాళేశ్వరం ప్రాజెక్టుపై కమిషన్ సమర్పించిన పూర్తి నివేదికను ఇవ్వాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఎమ్మెల్యే హరీష్ రావు కోరారు. శుక్రవారం సచివాలయానికి వెళ్లి రామకృష్ణరావును కలిశారు.

వివరాలు 4లో..

ప్రభాత
నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా...



# హైదరాబాద్ వరద నీరంతా మూసీలో చేరాలి

మొదటి పేజీ తరువాయి

నగరంలో వర్షాలతో తలెత్తుతున్న ఇబ్బందులు, వరద సమస్యకు శాశ్వత పరిష్కారంపై తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడా ప్రాణ నష్టం లేకుండా చూడాలన్నారు. సమీక్షకు సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, సెక్రటరీ ఇలంబర్తి, సీఎం సెక్రటరీ మాణిక్ రాజ్, ఈవీ నర్సింహా రెడ్డి, జేఎండీ పి.గౌతమి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. హైదరాబాద్‌లో గురువారం కురిసిన భారీ వర్షానికి యాదాద్రి భువనగిరి జిల్లాలో మూసీ ఉధృతంగా ప్రవహిస్తోంది. వలిగొండ మండలం సంగెం సమీపంలోని భీమలింగం వద్ద లోలెవల్ బ్రిడ్జిపై నుంచి మూసీ ప్రవాహం కొనసాగుతోంది. వరద ప్రవాహం ప్రమాదకర స్థాయిలో ఉండటంతో వంతనపై ఎవరూ ప్రయాణించకుండా పోలీసులు బ్రిడ్జికి ఇరువైపులా బారికేడ్లు ఏర్పాటు చేశారు. దీంతో సంగెం పరిసర గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. భువనగిరి నియోజకవర్గవ్యాప్తంగా గురువారం భారీ వర్షం కురిసింది. బీబీనగర్ మండలం రుద్రవెల్లి వద్ద బ్రిడ్జి కింద నుంచి మూసీ ప్రవహిస్తోంది. రంగారెడ్డి, హైదరాబాద్. యాదాద్రి భువనగిరి జిల్లాల్లో భారీ వర్షాలు కురవడంతో మూసీ నది ఉప్పొంగి ప్రవహిస్తోంది. చౌటుప్పల్ మండలంలో ఈదుల వాగు పొంగి ప్రవహించడంతో కారు కొట్టుకుపోయింది. స్థానికులు గమనించి ఏడుగురిని స్థానికులు కాపాడారు. కారు ఈదుల వాగు నుంచి వెళుండగా ఒక్కసారిగా వరదలో కొట్టుకుపోయింది. స్థానికులు తాడు వేసి ఏడుగురిని బయటకు లాగారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. యాదాద్రి భువనగిరి జిల్లా సంగం



భీమలింగం దగ్గర మూసీ లెవెల్ వంతెన పైనుంచి ప్రవహిస్తుంది. మూసీ నది వంతెనపై రాకపోకలను అధికారులు నిలిపివేశారు. హిమాయత్ సాగర్ రిజర్వాయర్ నీటి మట్టం పూర్తిస్థాయికి పెరగడంతో నాలుగు గేట్లు ఎత్తి దిగువకు నీటిని అధికారులు విడుదల చేశారు. దీంతో మూసీ ఉప్పొంగి ప్రవహిస్తుండడంతో పరీవాహక ప్రజలకు అధికారుల హెచ్చరికలు జారీ చేశారు. హుస్సేన్ సాగర్ కూడా పూర్తిస్థాయి నీటి మట్టానికి చేరింది.

## మహిళకు సీఎం రాఖీ శుభాకాంక్షలు

**హైదరాబాద్, ఆగస్టు 8:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని మహిళలందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక అయిన రాఖీ పండుగను అందరూ ఆనందంగా జరుపుకోవాలని అన్నారు. మహిళల సాధికారతతో పాటు మహిళలను కోటీశ్వరులను చేసే సంకల్పంతో ప్రజా ప్రభుత్వం వినూత్న కార్యక్రమాలు, పథకాలు అమలు చేస్తోందని అన్నారు. గృహజ్యోతి, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరా క్యాంటీన్లు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరులోనూ మహిళలకే పెద్దపీట వేయడం జరిగిందన్నారు. రాష్ట్రాభివృద్ధిలో మహిళలందరూ భాగస్వాములయ్యే వరకు ప్రజా ప్రభుత్వం వారికి అండగా ఉంటుందన్నారు. మహిళల రక్షణ, భద్రత విషయంలో ప్రభుత్వం తగిన చర్యలు చేపడుతుందని, మహిళల అభివృద్ధి, సంక్షేమం విషయంలో ఎక్కడా రాజీ పడేది లేదని అన్నారు. అక్కా చెల్లెళ్లందరికీ తమ ప్రభుత్వం ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని, అందరి దీవెనలతో విజయవంతంగా ప్రజా పాలన సాగిస్తుందని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు.

## కాళేశ్వరం నివేదిక ఇవ్వండి

**సీఎస్‌ను కోరిన హరీష్ రావు**

**హైదరాబాద్, ఆగస్టు 8:** కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ సమర్పించిన పూర్తి నివేదికను ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు కోరారు. శుక్రవారం ఆయన సచివాలయానికి వెళ్లి సీఎస్ రామకృష్ణరావును కలిశారు. జస్టిస్ ఘోష్ ఇచ్చిన 665 పేజీల నివేదిక ప్రతులను ఇవ్వాలని కోరుతూ.. కేసీఆర్, హరీష్‌రావు పేరుతో వేర్వేరు వినతి పత్రాలను అందజేశారు. అనంతరం వినతిపత్రాలు ఇచ్చినట్లు రశీదులు తీసుకున్నారు. హరీశ్‌రావు విజ్ఞప్తిని పరిశీలించి చెబుతామని సీఎస్ చెప్పినట్లు- సమాచారం. భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్, ముఠా గోపాల్, బండారు లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ తదితరులు హరీష్ రావు వెంట ఉన్నారు.

## ఆవరిస్తున్న క్యుములో నింబస్

**భారీ వర్షాలు పడతాయని హెచ్చరిక**

**హైదరాబాద్, ఆగస్టు 8:** రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి. అయితే దక్షిణ తెలంగాణకు భారీ వర్ష సూచన ఉన్నట్టు-వాతావరణ శాఖ తెలిపింది. ఉపరితల ఆవర్తనంతో మరో నాలుగు రోజులు వానలు దంచికొట్టనున్నాయని పేర్కొంది. నల్లగొండ, యాదాద్రి, నాగర్‌కర్నూల్, వనపర్తి, మహబూబ్‌నగర్, నారాయణపేట, గద్వాల జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఈ జిల్లాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లోనే బయటకు రావాలని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఇక క్యుములో నింబస్ మేఘాల వల్ల రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఇవాళ సాయంత్రం, రాత్రి సమయాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉంది. శుక్రవారం సాయంత్రం కూడా నగరంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. నిన్నటి అంత వర్షం కురిసే అవకాశం లేదని స్పష్టం చేశారు. మధ్యాహ్నం వరకు ఎలాంటి వర్ష సూచన లేదన్నారు. సాయంత్రం వేళ పలుచోట్ల ఉరుములు, మెరుపులు సంభవించనున్నాయి. మరో ఐదు రోజులపాటు- తెలంగాణలోని పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. 9, 10 తేదీల్లో నల్గొండ, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట్, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. 11, 12వ తేదీల్లో తెలంగాణవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో మోస్తరు వర్షాలు కరిసే అవకాశం ఉందని తెలిపింది. 13వ తేదీన తెలంగాణలోని అన్ని జిల్లాలో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.

## మెదక్ ఎంపీ రఘునందన్‌కు బెదిరింపులు

**సాయంత్రంలోగా చంపేస్తామంటూ ఫోన్ కాల్**

**హైదరాబాద్, ఆగస్టు 8:** బిజెపి మెదక్ ఎంపీ రఘునందన్‌రావుకు మరోసారి దుండగులు ఫోన్ చేసి బెదిరించారు. హైదరాబాద్‌లోనే ఉన్నామని, సాయంత్రంలోగా చంపేస్తామని హెచ్చరించారు. ఆయనకు ఇలా బెదిరింపు ఫోన్ కాల్ రావడం ఆరోసారి. తాజాగా 9404348431 నెంబర్ నుంచి ఫోన్ వచ్చినట్లు పోలీసులకు ఫిర్యాదు అందింది. రంగంలోకి దిగిన పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. మొదటిసారి రఘునందన్ రావుకు జూన్ 23న బెదిరింపు కాల్ వచ్చింది. మావోయిస్టుల పేరుతో ఆయన్ను సాయంత్రంలోగా చంపేస్తామంటూ బెదిరించారు. దీంతో ఆయనకు భద్రతను పెంచారు. ఆ తర్వాత పలు మార్లు బెదిరింపు కాల్స్ వచ్చాయి. ప్రతీసారి కూడా ఆయనకు కాల్ చేసి ఇదే విధంగా దుండగులు బెదిరిస్తున్నారు. ముఖ్యంగా ఆపరేషన్ కగార్ ఆపాలని లేకుండా చంపేస్తామని.. దమ్ముంటే కాపాడుకోవాలని దుండగులు హెచ్చరిస్తున్నారు. దీంతో పోలీసులు ఆయనకు కట్టుదిట్టమైన భద్రతను కల్పించారు.

## సృష్టి కేసులో ఇద్దరు కేజీహెచ్ డాక్టర్లు

**తవ్వినకొద్దీ బయట పడుతున్న అక్రమాలు**

**హైదరాబాద్, ఆగస్టు 8:** 'సృష్టి' ఫెర్టిలిటీకేసులో విశాఖపట్నంలోని కింగ్ జార్జ్ హాస్పిటల్ (కేజీహెచ్)కు చెందిన ఇద్దరు వైద్యులను గోపాలపురం పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో మత్తు వైద్య విభాగాధిపతి డాక్టర్ వాసుపల్లి రవి కుమార్, ప్రసూతి విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉషాదేవి ఉన్నారు. ఇక వాసుపల్లి రవి కుమార్ మాజీ ఎమ్మెల్యే తమ్ముడు కావడంతో ఈ కేసులో మరో రాజకీయ కోణాన్ని తీసుక రాబోతుంది. ఇదివరకు ఇదే కేసులో అరెస్టయి, బెయిల్ పై విడుదలైన డాక్టర్ విద్యుల్లత కూడా కేజీహెచ్ పిల్లల విభాగంలో పనిచేశారు. ఈ వైద్యులు కేజీహెచ్‌లో విధులు నిర్వహిస్తూనే 'సృష్టి' ఫెర్టిలిటీ-ఆసుపత్రిలో వైద్య సేవలు అందించేవారని ఆరోపణలు ఉన్నాయి. కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వాణి ఈ అరెస్టులపై తనకు వివరాలు తెలియవని తెలిపారు. డాక్టర్ వాసుపల్లి రవి కుమార్ గత మూడు రోజులుగా సెలవులో ఉన్నట్లు- సమాచారం. మరో వైపు, ప్రధాన నిందితురాలు డాక్టర్ నమ్రతతో సంబంధాలు కలిగి ఉన్న ఇద్దరు వైద్యులు డాక్టర్ రమ్య, డాక్టర్ రవిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దీంతో ఇప్పటివరకు ఈ కేసులో అరెస్టయిన వారి సంఖ్య 28కి చేరింది. దర్యాప్తులో బయటపడ్డ వివరాల ప్రకారం, సరోగసి పేరుతో డాక్టర్ నమ్రత ఇప్పటి వరకు సుమారు 50 మంది బాధితుల వద్ద నుంచి రూ.20 కోట్లకు పైగా వసూలు చేశారు. మరో కీలక నిందితురాలు సంతోషి ఏజెంట్ల ద్వారా 18 మంది శిశువులను సేకరించినట్లు- తేలింది. ముఖ్యంగా గిరిజన మహిళలను ప్రలోభపెట్టి వారి నుంచి శిశువులను కొనుగోలు చేసి, తమ క్లయింట్లకు ఒక్కో శిశువును రూ.50 లక్షలకు విక్రయించినట్లు- వెల్లడైంది. మొత్తం 80 మంది పిల్లలను అమ్మిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ నేపథ్యంలో పోలీసులు డాక్టర్ నమ్రత బ్యాంక్ ఖాతాలను ఫ్రీజ్ చేశారు. తల్లులను గుర్తించి శిశువులను తిరిగి వారికి అప్పగించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు- చేస్తున్నారు.

## కమీషన్ల కోసమే కాళేశ్వరం నిర్మాణం

**ప్రతి పథకం వెనకా కమీషన్ల బాగోతం**

**ఏ పనిచేసినా దోచుకేవడమే లక్ష్యం**

**ఎదురుదాడితో తప్పించుకునే ఎత్తుగడ**

**ఇందిరమ్మ ఇళ్ల పంపిణీలో మంత్రి పొంగులేటి**



**హనుమకొండ, ఆగస్టు 8:** గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను కమీషన్ల కోసమే కట్టిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. వారు ఏ పని చేసినా కమీషన్ల కోసమే చేశారని అన్నారు. తెలంగాణను అడ్డంగా దోచుకున్నారని మండిపడ్డారు. ప్రతి పథకంలో కమిషన్ కోసమే నాటి ప్రభుత్వం పని చేసిందని మంత్రి పొంగులేటి ఆరోపించారు. హన్మకొండ జిల్లాకేంద్రం బాలసముద్రంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లను ఆపేందుకు బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు కుట్రచేస్తున్నాయని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన కాళేశ్వరం కూలిపోయిందని మంత్రి పొంగులేటి తెలిపారు. కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన రిపోర్ట్ చూసి, బీఆర్ఎస్ నేతలను తెలంగాణ ప్రజలు అసహ్యించుకుంటున్నారని చెప్పారు. అయినా కూడా బీఆర్ఎస్ నేతలు నిస్సిగ్గుగా తమపై ఎదురుదాడి చేస్తున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం పేదవాళ్లకు సక్రమంగా ఇల్లు ఇస్తే ఇవాళ ఇల్లు అడిగేవారు కాదని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన కాళేశ్వరం కూలిపోయిందని మంత్రి పొంగులేటి తెలిపారు. కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన రిపోర్ట్ చూసి, బీఆర్ఎస్ నేతలను తెలంగాణ ప్రజలు అసహ్యించుకుంటు-న్నారని చెప్పారు. అయినా కూడా బీఆర్ఎస్ నేతలు నిస్సిగ్గుగా తమపై ఎదురుదాడి చేస్తున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం పేదవాళ్లకు సక్రమంగా ఇల్లు ఇస్తే ఇవాళ ఇల్లు అడిగేవారు కాదని స్పష్టం చేశారు. కులం, మతం, పార్టీలతో సంబంధం లేకుండా జిల్లా కేంద్రంలో 592 మందికి డబుల్ బెడ్రూం ఇళ్లు పంపిణీ చేసినట్లు స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం వచ్చిన 18 నెలలుగా సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా దూసుకుపోతున్నాయని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమకారిణి రహిమున్నీసాబేగానికి తొలి పట్టా అందించినట్లు- మంత్రి పొంగులేటి వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేశామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఏ పార్టీ కార్యకర్త అని కూడా చూడకుండా ఎంపిక చేసినట్లు చెప్పారు. 'పార్టీలకు అతీతంగా పేదవాడైతే చాలు.. ఇళ్లు ఇవ్వాలని అధికారులకు చెప్పాం. పేదల ముఖంలో నవ్వు చూడటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం. గత ప్రభుత్వం రెండు పడక గదుల ఇళ్లను కొందరికి మాత్రమే ఇచ్చింది. పదేళ్ల పాటు- ఎవరికీ రేషన్ కార్డులు ఇవ్వలేదు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మొదటి విడతలో 4.50 లక్షల మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం. 6.50 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు ఇచ్చాం. రైతుభరోసా కింద రైతుల ఖాతాల్లో 9 రోజుల్లోనే రూ.9 వేల కోట్లు- జమ చేశాం. భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం వేల కోట్ల కమిషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించింది. రూ.లక్ష కోట్లతో నిర్మించిన ప్రాజెక్టు మూడేళ్లకే కూలింది. నిర్మాణంలో జరిగిన అక్రమాలను విచారణ కమిషన్ బయటపెట్టింది. బీసీలకు రిజర్వేషన్లను పెంచుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చట్టం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన బిల్లులను కేంద్రంలోని భాజపా ఆమోదించలేదు. బీసీ రిజర్వేషన్లకు అడ్డుపడుతున్న భాజపాకు వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని పొంగులేటి తెలిపారు.



## ఎస్‌ఎల్‌బీసీ సొరంగం పనులను తిరిగి ప్రారంభించాలి

**పనులు ఆగిపోవడంతో ఎత్తిపోతలకు ఏటా రూ.750 కోట్లు**

**అధికారులతో మంత్రి ఉత్తమ్ సమీక్ష**

**హైదరాబాద్, ఆగస్టు 8:** ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులను తిరిగి త్వరగా ప్రారంభించాలని అధికారులను రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డిఆదేశించారు. అవసరమైన అనుమతులపై త్వరలో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ నిర్వహిస్తారని చెప్పారు. శుక్రవారం నీటిపారుదశాఖ ఉన్నతాధికారులు, ఇంజినీర్లతో మంత్రి సమీక్ష నిర్వహించారు. మూడు దశాబ్దాల తర్వాత నీటిపారుదల శాఖలో పదోన్నతులు, బదిలీలు జరుగుతున్నట్లు- చెప్పారు. ఎస్ఎల్‌బీసీ సొరంగం ప్రమాదం తర్వాత నిపుణుల కమిటీ సిఫార్సు లతో తిరిగి పనులు మొదలు పెట్టాలి. ముఖ్యమైన ప్రాజెక్టు 9 కి.మీ పనికే నిలిచిపోవడం దురదృష్టకరం అన్నారు. ఎస్ఎల్‌బీసీ పూర్తి కానందున ఎత్తిపోతలకు ఏటా రూ.750 కోట్లు- ఖర్చవుతోంది. అత్యాధునిక సాంకేతికతతో ముందుకెళ్లాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఎన్జీఆర్ఐ సర్వేతో భూగర్భం కి.మీ దిగువ వరకు మ్యాపింగ్ చేయొచ్చన్నారు. కచ్చితమైన ప్రణాళిక కోసం లైడార్ సర్వే కూడా చేస్తాం. నాణ్యతలో రాజీపడకుండా మంత్రివర్గం ఆమో దించిన అంచనాతో ప్రాజెక్టు పనులు చేపట్టాలని మంత్రి తెలిపారు. మరోవైపు ఎస్ఎల్‌బీసీ సొరంగానికి హెలికాప్టర్‌తో మాగ్నెటిక్ జియోఫిజికల్ సర్వేకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. రూ.2.36 కోట్లతో నామినేషన్ పద్ధతిన ఎన్జీఆర్ఐకి పనులు అప్పగించింది. ఎస్ఎల్‌బిసి సొరంగంలో జరిగిన ప్రమాదం తర్వాత అక్కడ పనులు ఆగిపోయాయి. దీంతో ఆ పనులను పునః ప్రారంభించాలని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సొరంగంలో ప్రమాదం తర్వాత నిపుణుల కమిటీ- సిఫార్సులతో పనులు తిరిగి మొదలు పెట్టాలని ఉత్తమ్ అన్నారు. ముఖ్యమైన ప్రాజెక్టు 9 కి.మి పనికే ఆగిపోవడం దురదృష్టకరం. ఎస్ఎల్‌బిసి పూర్తి కాకపోవడంతో ఎత్తిపోతలకు రూ.750 కోట్లు- ఖర్చవుతోంది. అందుకే అత్యాధునిక సాంకేతికతతో ముందుకు వెళ్లాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.

## ఐదుగురు ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారు

**తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు**

**హైదరాబాద్, ఆగస్టు 8:** బీఆర్ఎస్‌కు రాజీనామా చేసిన మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు బీజేపీలో చేరబోతున్నారు. ఇప్పటికే ఈ విషయం ప్రకటించారు. అయితే తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు బాంబు పేల్చారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఐదుగురు ఎమ్మెల్యేలు బీజేపీలో చేరేందుకు తమతో టచ్‌లో ఉన్నారని తెలిపారు. ఆ ఎమ్మెల్యేలు ఎవరనేది త్వరలో చెబుతామన్నారు. ఆ ఎమ్మెల్యేలు.. మా పార్టీలో చేరే తేదీలు సైతం తెలియజేస్తామని చెప్పారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఏబీఎన్‌తో రాష్ట్ర బీజేపీ చీఫ్ రాంచందర్ రావు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ నాయకత్వంపై నమ్మకం లేక తమ వైపు వారు చూస్తున్నారని పేర్కొన్నారు. అయితే ఆ పార్టీ నుంచి ఐదుగురు ఎమ్మెల్యేలే కాదని.. ఆ సంఖ్య మరింత పెరిగే అవకాశముందన్నారు. ఆగస్ట్ 10వ తేదీన బీజేపీలో అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు చేరనున్నారని తెలిపారు. బీజేపీలో చేరికలకు ఇది ఆరంభం మాత్రమేనని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల ముందు ఇలా పార్టీలో చేరే వారి సంఖ్య భారీగా పెరుగుతుందని ఆయన జోస్యం చెప్పారు. ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి అప్పగిస్తేనే అసలు దోషులు బయటకు వస్తారని ఆయన అభిప్రాయపడ్డారు. ఓటమి భయంతోనే రేవంత్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లడం లేదన్నారు. అయితే ఓటర్ల జాబితా అంశంపై కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు అయన అసహనానికి పరాకాష్టగా తెలంగాణ బీజేపీ చీఫ్ అభివర్ణించారు. బీసీల మీద ప్రేమ.. సీఎం రేవంత్ రెడ్డికి కొత్తగా వచ్చిందంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ఇదిలావుంటే అచ్చంపేట బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావుతో భేటీ అయ్యారు. తార్నాకలోని నివాసంలో ఆయన సమావేశమయ్యారు. ఇటీవలే గువ్వల బాలరాజు రాజీనామా చేశారు. ఈ నెల 10న ఆయన భాజపాలో చేరనున్నారు.

నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# సిట్ విచారణతో ఒరిగేదేమీ లేదు

- సీబీఐ విచాణతోనే దొంగలను పట్టుకునే ఛాన్స్
- ఫోన్ ట్యాపింగ్‌లో వేలకోట్ల వల
- వ్యాపార, సినీ, రాజకీయ ప్రముఖుల బ్లాక్‌మెయిల్
- ఎన్నికల్లో పట్టుబడ్డ వందలకోట్లు కెసిఆర్ ఖాతాలోకి
- భార్యాభర్తల ఫోన్లుకూడా ట్యాప్ చేసిన దుర్మార్గులు
- అత్యధికంగా నా ఫోన్ ట్యాప్ జరిగింది
- ప్రభాకర్ రావు, రాధాకిషన్ రావులకు ఉరిశిక్ష వేసినా తక్కువే
- సిట్ విచారణ అనంతరం మీడియాతో బండి సంజయ్



**హైదరాబాద్, ఆగస్ట్ 8:** ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణను సీబీఐకి అప్పగించాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ మరోమారు డిమాండ్ చేశారు. ఇందులో లోతుగా విచారణ చేసి నిజాలు నిగ్గు తేల్చాల్సి ఉందన్నారు. హైదరాబాద్‌లోని దిల్‌కుషా అతిథి గృహంలో సిట్ విచారణకు హాజరైన అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. కేసీఆర్‌తో సీఎం రేవంత్‌రెడ్డి కుమ్మక్కయ్యారని ఆరోపించారు. అందుకే కేసీఆర్ కుటుంబానికి సీఎం క్లీన్ చిట్ ఇచ్చారని విమర్శించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ సిట్‌కు అధికారాలు లేవని, విచారణతో కాలయాపన తప్ప ఇంకేం జరగదని అన్నారు. సిబిఐ విచారణకు ఎందుకు వెనకాడుతున్నారని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వంలో అత్యధికంగా నా ఫోన్ కాల్స్‌నే ట్యాప్ చేశారు. నా కుటుంబ సభ్యులు, పని మనుషుల ఫోన్లు కూడా ట్యాప్ చేశారు. భార్యాభర్తల ఫోన్లూ ట్యాప్ చేసి విన్నారు. నా వద్ద ఉన్న ఆధారాలు, సమాచారం అధికారులకు ఇచ్చాను. వాస్తవానికి మావోయిస్టులకు సంబంధించిన ఫోన్లు ట్యాప్ చేయాలి. కానీ, ఆ జాబితాలో మా పేర్లు పెట్టి ట్యాపింగ్‌కు పాల్పడ్డారు. రేవంత్‌రెడ్డి, హరీశ్‌రావు ఫోన్లు కూడా ట్యాప్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో మొదటిసారి వాంగ్మూలం ఇచ్చింది నేనే. కేసీఆర్ ప్రభుత్వం విచ్చలవిడిగా ఫోన్లు ట్యాప్ చేసింది. కేసీఆర్ కుమార్తె, అల్లుడి ఫోన్లు కూడా ట్యాప్ చేశారు. టీ–ఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ కేసు విచారిస్తున్న హైకోర్టు జడ్జి ఫోన్ కూడా ట్యాప్ చేశారు. ప్రభాకర్‌రావు, రాధా కిషన్‌రావు బాగోతం చెబుతుంటే నాకే సిగ్గనిపించింది. వారిద్దర్నీ సమాజం క్షమించదు. ఇద్దరికీ ఉరిశిక్ష వేస్తే ఒకేసారి చనిపోతారు.. క్షణక్షణం బాధపడాలి. మా కార్యకర్తలను, ఇతర పార్టీ నాయకులను క్షోభకు గురి చేశారు. ఇద్దరు నిందితులను కాపాడే ప్రయత్నం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేస్తోంది. వ్యాపారుల లావాదేవీలు తెలుసుకొని కేటీఆర్ బ్లాక్‌మెయిలింగ్ చేశారని బండి అన్నారు. ఫోన్ ట్యాపింగ్ ద్వారా రూ.వేల కోట్లు దోచుకున్నారు. ఎన్నికల వేళ కాంగ్రెస్ ఖమ్మం ఎంపీ అభ్యర్థి వద్ద రూ.7 కోట్లు–పట్టుకున్నారు. ఆ డబ్బు ఏమైందో తెలియదు. చాలామంది నాయకుల వద్ద రూ.వందల కోట్లు సీజ్ చేసి పట్టుకున్నారు. పట్టుబడిన డబ్బులను కేసీఆర్, కేటీఆర్‌కు ప్రభాకర్‌రావు, రాధాకిషన్‌రావు పంపారు. రూ.20 కోట్లు దొరికితే.. కేసీఆర్, కేటీఆర్ ఫోన్ చేశాక రూ.2 కోట్లు అవుతాయి. రూ. వేల కోట్లు అక్రమాలు జరిగితే.. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చర్యలు తీసుకోదా? ఈడీకి లేఖ రాస్తే విచారణ జరుపుతుంది. సిట్ అధికారులు నిజయితీ పరులు, వారిపై మాకు అనుమానం లేదు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపైనే మా అనుమానం అంతా. ఫోన్లు ట్యాప్ చేసినట్లు–ఆధారాలున్నా ఎంతకాలం గడుపుతారు. కమిషన్లు వేసి కాలయాపన చేస్తారు. నివేదికలు ఇచ్చినా చర్యలు లేవు. ఏడాది గడిచినా ఒక్క నాయకుడిని అరెస్టు చేయలేదని బండి సంజయ్ అన్నారు. తన ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి సిట్ అధికారులు అందించిన వివరాలు చూసి తాను షాక్ అయినట్లు మంత్రి బండి సంజయ్ తెలిపారు. తన ఫోన్, తన కుటుంబ సభ్యులతోపాటు–తన ఓఎస్డీ, వ్యక్తిగత సిబ్బంది ఫోన్ ట్యాప్ అయినట్లు–చెప్పారు. మావోయిస్టుల జాబితాలో తమ పేర్లు పెట్టి ట్యాప్ చేశారని మండిపడ్డారు. ఈ ఫోన్ల ట్యాపింగ్ వెనుక బీఆర్ఎస చీఫ్ కేసీఆర్ పాత్ర ఉందని కుండ బద్దలు కొట్టారు. ఈ కేసును ఇంకా ఎంత కాలం సాగదీస్తారు? అంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. ఈ కేసులో ఇప్పటివరకు కేసీఆర్ కుటుంబంలో ఒక్కరినైనా అరెస్టు చేశారా? అంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని బండి సంజయ్ నిలదీశారు.

### దాదాపు రెండు గంటలపాటు

ఫోన్ ట్యాపింగ్ కేసులో శుక్రవారం ఉదయం హైదరాబాద్‌లోని సిట్ కార్యాలయంలో అధికారుల విచారణకు కేంద్ర మంత్రి బండి సంజయ్ హాజరయ్యారు. దాదాపు రెండు గంటలపాటు బండి సంజయ్‌ను సిట్ అధికారులు ప్రశ్నించారు. ఈ కేసులో సాక్షిగా బండి సంజయ్ అందించిన వాంగ్మూలాన్ని వారు రికార్డు చేశారు. అందుకు సంబంధించిన ఆధారాలను సిట్ అధికారులకు బండి సంజయ్ అందజేశారు. తెలంగాణ బీజేపీ చీఫ్ అయినప్పటి నుంచి మీ ఫోన్ ట్యాప్ అయినట్లు అధికారులు వివరించారు. అలాగే ఎవరితో ఎంత సేపు మాట్లాడారన్న డేటాను సైతం ఆయనకు వారు సాక్ష్యాలతో సహా చూపించారు. మునుగోడు, హుజూరాబాద్ ఉప ఎన్నికల సమయంలో రాజకీయ నేతలతో బండి సంజయ్ మాట్లాడిన డేటాకు సంబంధించిన వివరాలను ఆయనకు సిట్ అధికారులు ఈ సందర్భంగా అందజేశారు.

# చౌకబారు విమర్శలపై క్షమాపణలు చెప్పాలి

### బండి సంజయ్‌కు కేటీఆర్ హెచ్చరిక



**హైదరాబాద్,ఆగస్ట్8(ఆర్ఎన్ఎ):** ఫోన్ ట్యాపింగ్ కేసు వ్యవహారంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ ఆరోపణల్లో నిజం ఉంటే నిరూపించాలని సంజయ్‌కు సవాల్ విసిరారు. లేదంటే 48 గంటల్లో వ్యాఖ్యలు ఉపసంహరించుకొని బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేదంటే లీగల్ నోటీసులు పంపుతానని హెచ్చరించారు. ఇంటెలిజెన్స్ విభాగంపై ఆయనకు కనీస పరిజ్ఞానం లేదని, కేంద్ర హోంశాఖ సహాయమంత్రిగా పని చేస్తున్నప్పటికీ.. ఆయనకు ఆ మాత్రం పరిజ్ఞానం లేకపోవడం విచారకరమని అన్నారు. ఎక్స్ వేదికగా కేటీఆర్ స్పందిస్తూ.. ఇంటెలిజెన్స్ విభాగం ఎలా పని చేస్తుందో సంజయ్ అర్థం చేసుకోలేరు. నిర్లక్ష్యంతో ఆయన చేసిన ప్రకటనలు హద్దు మీరాయి. చౌకబారు ఆరోపణలతో ఆయన మరింత దిగజారారు. రాజకీయ ఉనికి కోసం రోడ్లపై చౌకబారు నాటకాన్ని ఎంచుకున్నారని విమర్శించారు.

# అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తికి ఊరట

### నిషేధిత ఉత్తర్వులను వెనక్కి తీసుకున్న సుప్రీం



**న్యూఢిల్లీ, ఆగస్ట్ 8:** అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తికి ఊరట దక్కింది. గంతలో విధించిన నిషేధ ఉత్తర్వులను సుప్రీం వెనక్కు తీసుకుంది. హైకోర్టు జడ్జిపై ఆంక్షల విషయంలో గతంలో వెలువరించిన ఉత్తర్వులను సుప్రీంకోర్టు ఉపసంహరించుకుంది. అలహాబాద్ హైకోర్టుకు చెందిన ఓ న్యాయమూర్తి రిటైరయ్యేంతవరకూ ఆయనకు క్రిమినల్ కేసులు అప్పగించకూడదని ఆంక్షలు విధిస్తూ ఈ నెల 4న వెలువరించిన ఉత్తర్వులను ఉప సంహరించుకుంటు న్నట్లు పేర్కొంది. సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ అభ్యర్థన మేరకు న్యాయమూ ర్తులు జస్టిస్ జేబీ పార్దివాలా, జస్టిస్ ఆర్.మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం దీనిని వెనక్కి తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ కేసు విషయంలో తీర్పును పునఃపరిశీలించాలని కోరుతూ భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ నుంచి తమకు లేఖ అందిందని ధర్మాసనం పేర్కొంది. సంబంధిత న్యాయమూ ర్తికి ఇబ్బందులు కలిగించడం తమ ఉద్దేశం కాదని.. అయితే కొన్ని విషయాల్లో పరిమితులు దాటినప్పుడు న్యాయవ్యవస్థ గౌరవాన్ని కాపాడటమే కోర్టు పనిచే స్తుందని జస్టిస్ పార్దివాలా పేర్కొన్నారు. అంతకు ముందు ఇచ్చిన ఉత్తర్వులను వెనక్కి తీసుకున్నప్పటికీ అలహాబాద్ హైకోర్టు తీర్పు చట్టవిరుద్ధమని ఆందోళన వ్యక్తంచేశారు. న్యాయవ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసే ఇటువంటి ఆదేశాలను విస్మరించలేమని స్పష్టం చేశారు. ఒక సివిల్ వివాదంలో క్రిమినల్ చర్యలకు అనుమతినిస్తూ అలహాబాద్ హైకోర్టుకు చెందిన ఓ న్యాయమూర్తి ఇటీవల జారీచేసిన ఆదేశాలకు సంబంధించిన కేసులో రి–టైరయ్యేంత వరకూ ఆయనకు ఎలాంటి క్రిమినల్ కేసులు అప్పగించవద్దని ఈనెల 4న సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. ఈ వ్యవహారంలో సుప్రీంకోర్టు ఆదేశంలోని కొన్ని అంశాలు అమలుకాకుండా నిరోధించేందుకు ఫుల్ కోర్టును సమావేశపరచాలని అలహాబాద్ హైకోర్టుకు చెందిన 13 మంది న్యాయమూ ర్తులు గురువారం అలహాబాద్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి ఒక లేఖ రాశారు. హైకోర్టులపై పాలనాపరమైన పర్యవేక్షణ అధికారం సుప్రీంకోర్టుకు లేదని, అం దుకే ఆగస్టు 4నాటి సుప్రీం ఆదేశాల్లో 24వ, 26వ పేరాల్లోని నిర్దేశాలను అమలు చేయరాదని ఫుల్‌కోర్టు తీర్మానించాలని జడ్జీలు కోరారు. ఈ నేపథ్యంలో 'సుప్రీం' తన ఉత్తర్వులను వెనక్కి తీసుకుంది.

# అలీబాబా.. 40 దొంగలు

### కేసీఆర్ కుటుంబానికి ఇది సరిపోతుంది
### కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి



**హైదరాబాద్, ఆగస్ట్ 8:** తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ అడ్డంగా దోచుకున్నారని కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి మండిపడ్డారు. ఎంత దొరికితే అంత దోచుకున్నారని విమర్శించారు. అప్పులుల తెచ్చి అప్పుల్లోనూ కమిషన్లు దండుకున్న ఫ్యామిలీ వారిదని మండిపడ్డారు. శుక్రవారం గాంధీభవన్‌లో జగ్గారెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. ఇంకా చెప్పాలంటే అంచనా వేయలేనంతగా రాష్ట్రాన్ని దోచి పడేశారని తెలిపారు. అవినీతి ఎలా చేయాలో అనే యూనివర్సిటీకి కేసీఆర్ ప్రొఫెసర్ అని అభివర్ణించారు. రాష్ట్ర ప్రజల ఖజానా దోచుకోవడంలో కేసీఆర్ ఫ్యామిలీ దిట్ట అని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని అడ్డగోలుగా దోచుకొని.. సుద్దపూసలాగా.. నంగనాచి మాటలు మాట్లాడుతున్నారని కేసీఆర్ ఫ్యామిలీపై నిప్పులు చెరిగారు. అలీబాబా నలభై దొంగలు అనే –టైటిల్ కేసీఆర్ ఫ్యామిలీకి కరెక్ట్ సెట్ అవుతుందని స్పష్టం చేశారు. వారు స్థాపించిన పార్టీలోని కొత్త ప్రభాకర్ సుద్దపూసలాగా మాట్లాడుతున్నాడని చెప్పారు. ప్రజలకి ఏమైనా చేద్దామంటే ఖజానాలో మిగుల్చకుండా దోచుకొని పోయారంటూ కేసీఆర్ ఫ్యామిలీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదిలావుంటే బీఆర్ఎస్ నేత, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డిపై జగ్గారెడ్డి మరోసారి నిప్పులు చెరిగారు. నువ్వు నా క్యారెక్టర్ అంచనా వేయలేవంటూ కొత్త ప్రభాకర్ రెడ్డికి సూచించారు. రాష్ట్రంలో ఎవర్ని అడిగినా నా క్యారెక్టర్ గురించి చెబుతారన్నారు. నా క్యారెక్టర్‌కి, ప్రభాకర్ రెడ్డి క్యారెక్టర్‌కి చాలా తేడా ఉంటు–ందని పేర్కొన్నారు. ప్రభాకర్ రెడ్డికి ఉన్నంత ఆస్తి నా వద్ద ఉంటే ప్రజలకి ఎప్పుడో పంచేసే వాడినని తెలిపారు. పంచే గుణం మా అమ్మనాన్న నాకు ఇచ్చిన ఆస్తి అని చెప్పారు. భవిష్యత్తులో నేను రూ. వేల కోట్లు– సంపాదించినా వాటిని ప్రజలకే పంచుతానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. నా ఆస్తి నా పిల్లల కోసం కాదని.. ప్రజల కోసమని తెలిపారు. రూ. 1000 కోట్లు కొన్ని గంటల్లోనే పంచేస్తానన్నారు. ప్రభాకర్ రెడ్డికి ఎలా పంచాలో కూడా తెలియదని ఆక్షేపించారు. నేను ఎలాంటి వాడినో కేసీఆర్, హరీష్ రావుని అడిగి తెలుసుకోవాలంటూ ప్రభాకర్ రెడ్డికి సూచించారు. కొత్త ప్రభాకర్ రెడ్డి.. నీవు మగాడవయితే నా ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభాకర్ రెడ్డిది నా స్థాయి కాదన్నారు. కొన్ని విషయాల్లో ఎమోషనల్ కావ్వడం నా బలహీనత అని తెలిపారు. ప్రజల సమస్య వింటే వాళ్ళ కంటే ముందు నాకే ఏడుపు వస్తుందన్నారు. నా చుట్టూ పేదలు ఉంటారని.. నా వద్దకు క్యాన్సర్ పేషెంట్లు సైతం వస్తారని చెప్పారు. నేనేమైనా ప్యాకేజీల లీడర్ నా అంటూ బీఆర్ఎస్ నేతలను ఈ సందర్భంగా జగ్గారెడ్డి సూటిగా ప్రశ్నించారు. నేనేమి బీ ఫారంలు కొనుకొని రాలేదని వ్యంగ్యంగా అన్నారు. దొంగతనాలు మీరు చేసి.. మాపై నిందలు వేస్తారా? అంటూ బీఆర్ఎస్ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ మీలాగా ప్రైవేట్ కంపెనీనా? అని వారిని నిలదీశారు. ఇసుక దందాలలో మీరు సంపాదించింది ఎంత? అంటూ ఆ పార్టీ నేతలను ఆయన ప్రశ్నించారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లోని భూములు, చెరువులు కబ్జా చేసింది బీఆర్ఎస్ నాయకులేనని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

# రేపు బీజేపీలో చేరుతున్నా: గువ్వల

**హైదరాబాద్,ఆగస్ట్8(ఆర్ఎన్ఎ):** బీజేపీ సిద్ధాంతం, లక్ష్యం నచ్చే ఆ పార్టీలో చేరనున్నట్లు బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు తెలిపారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి వెళ్లిన ఆయన ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావుతో భేటీ అయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఆదివారం(ఆగస్టు 10న) బీజేపీ రాష్ట్ర చీఫ్ రామచందర్‌రావు సమక్షంలో తాను ఒక్కడినే ఆ పార్టీలో చేరుతానని చెప్పారు. అచ్చంపేటలో ఎవరు ఎన్ని సభలు, సమావేశాలు పెట్టుకున్న తనని ఏమీ చేయలేరని వ్యాఖ్యానించారు. బీజేపీలో గువ్వల చేరికను రాంచందర్ రావు అధికారికంగా ప్రకటించారు. గువ్వల ఈ నెల 10వ తేదీన కమలం పార్టీలో చేరనున్నారు. ఆయనతో పాటు మరికొంతమంది బీఆర్ఎస్ నాయకులు కూడా బీజేపీలో చేరే అవకాశం కనిపిస్తోంది. బీఆర్ఎస్‌ను గువ్వల బాలరాజు వీడిన తర్వాత ఆ పార్టీపై సంచలన ఆరోపణలు చేశారు. తనను చంపుతానంటూ వేలాది ఫోన్లు వచ్చాయని, ఇంత జరిగినా బీఆర్ఎస్‌లో ఎవ్వరూ తనను పట్టించుకోలేదని బాలరాజు ఆవేదన వ్యక్తం చేశారు. ఫామ్ హౌస్ కేసులో వంద కోట్లకు అమ్ముడు పోయానంటూ తనపై అబాండాలు మోపారని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ ఆదేశాల ప్రకారమే తనకు ఇచ్చిన రోల్‌ను ఫాంహౌస్‌లో పోషించానని, ఆ విషయం పార్టీ పెద్దలకూ తెలుసని వెల్లడించారు.

# ప్రైవేట్ డ్రైవర్లనూ వదలని సర్కార్

### బీమా ఎగ్గొట్టారని మండిపడ్డ కేటీఆర్



**హైదరాబాద్, ఆగస్ట్ 8:** కేవలం 20 నెలల్లోనే అన్ని వర్గాలను వంచించిన దగాకోరు రేవంత్ సర్కార్.. ప్రైవేట్ రంగంలోని డ్రైవర్లను సైతం నట్టేట ముంచిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఎన్నికల ముందు అసంఘటితరంగ కార్మికులకు, గిగ్ వర్కర్లకు అరచేతిలో వైకుంఠం చూపించిన రేవంత్.. గద్దెనెక్కాక ఉన్న పథకాన్ని కూడా ఊడగొట్టాడు! అని ధ్వజమెత్తారు. మహోదాత్త హృదయంతో, మానవీయ కోణంతో కేసీఆర్ ప్రభుత్వం ప్రారంభించిన డ్రైవర్లకు రూ. 5 లక్షల ప్రమాద బీమా పథకానికి ఇన్స్యూరెన్స్ ప్రీమియం ఎగ్గొట్టి, కాంగ్రెస్ ప్రభుత్వం బంద్ పెట్టింది.. నిరుపేద డ్రైవర్ల కుటు–ంబాలకు క్షోభను మిగిల్చింది అని కేటీ–ఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. 2024 అక్టోబర్ నుండి పథకాన్ని ఆపేసి.. ప్రమాదవశాత్తు మరణించిన డ్రైవర్ల కుటు–ంబాలను రేవంత్ రోడ్డున పడేశాడు అని కేటీ–ఆర్ పేర్కొన్నారు. రైతు బీమా, నేతన్నకు బీమా, డ్రైవర్లకు బీమా వంటి ఎన్నో పథకాలతో సబ్బండ వర్ణాల ప్రజల భవిష్యత్తుకు కేసీఆర్ ధీమా అందిస్తే.. ఒక్కో పథకానికి మంగళం పాడి పేద కుటు–ంబాల భవిష్యత్తును అగమ్యగోచరంగా మారుస్తోంది ఈ కర్కశ కాంగ్రెస్ ప్రభుత్వం. రూ. 5 లక్షల ప్రమాద బీమా పథకాన్ని తిరిగి ప్రారంభించాలని, పెండింగ్ క్లెయిమ్‌లను వెంటనే సెటిల్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.. లేకుంటే డ్రైవర్ల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టి, ఈ అమానవీయ సర్కార్ మెడలు వంచుతామని కేటీ–ఆర్ హెచ్చరించారు.

# మెడిసిటీ కళాశాలలో గంజాయి కేసు

### విద్యార్థులు గంజాయి అమ్ముతున్నట్లు గుర్తింపు



**మేడ్చల్, ఆగస్ట్ 8:** వైద్య విద్యార్థులు కూడా గంజాయి మత్తులో పడ్డారు. ఏకంగా సీనియర్లు అమ్మడం, జూనియర్లు దానికి అలవాటు పడడం జరిగింది. మేడ్చల్ మెడిసిటీ మెడికల్ కళాశాలలో గంజాయి కేసులో కొత్తకోణం బయటపడింది. మూడేళ్లుగా కాలేజీలో చదువు తున్న వైద్య విద్యార్థులు కూడా గంజాయిని విక్రయిస్తున్నట్లు విచారణలో తేలిందని హైద రాబాద్ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో పోలీస్ అధికారులు తెలిపారు. డ్రగ్స్‌పై ఈగల్ పోలీ సులు నిర్వహిస్తున్న ఆపరేషన్‌లో మెడిసిటీ వైద్య విద్యార్థులు గంజాయి తీసుకున్నట్లు గురువారం పోలీసులు గుర్తించారు. డ్రగ్స్ టెస్టులో గంజాయి పాజిటివ్ వచ్చిన పలువురు విద్యార్థుల్ని డీ–అడిక్షన్ సెంటర్‌కు పంపించారు. ఈ కేసులో దర్యాప్తు చేపట్టిన ఏఎన్‌బీ అధికారులకు మరిన్ని విషయాలు తెలిశాయి. సీనియర్ విద్యార్థులే జూనియర్లకు గంజాయి అలవాటు చేశారని, వారే వాటిని విక్రయించినట్లు గుర్తించారు. వైద్య విద్యార్థులకు గంజాయి విక్రయించిన డ్రగ్ పెడ్లర్ బొల్లారానికి చెందిన హరాఫత్ అలీఖాన్‌ను అరెస్టు చేసినట్లు తెలిపారు. నిందితుడు అలీఖాన్ బీదర్‌కు చెందిన జరీనా బాను నుంచి గంజాయిని కొనుగోలు చేసి.. వైద్య విద్యార్థులకు అమ్ముతున్నట్లు పోలీసులు చెప్పారు.

# పిడుగుపాటుకు ఎత్తిపోతల పైపులైన్ దిమ్మెలు నేలమట్టం

**నాగర్‌కర్నూల్, ఆగస్ట్ 8:** కొల్లాపూర్ నియోజకవర్గం, పెంట్లవెల్లి మండల పరిధిలోని మెరుపులు ఉరుములతో కూడిన వర్షానికి పిడుగు పడింది. పిడుగుపాటుకు ఎంగంపల్లి తండా గ్రామ సమీపంలో కృష్ణానది తీరాన నిర్మించిన ఎత్తిపోతల పథకం పైపులైన్ దిమ్మెలు నేలమట్టం అయ్యాయి. ఈ మినీ ఎత్తిపోతల పథకాన్ని 1994లో నిర్మించారు. దీని ద్వారా ఎంగంపల్లి తండా మల్లేశ్వరం మంచాలకట్ట కొన్ని గ్రామాలకు దాదాపుగా 650 ఎకరాలకు సాగునీరు సరఫరా జరిగేది. ఎత్తిపోతల పథకం నిర్మించిన మొదలు కొన్నేళ్లపాటు– ఉపయోగంలో ఉన్నా చాలాకాలం నుంచి మోటార్లు రిపేరు అయ్యాయనే నెపంతో నిరుపయోగంగా మారి శిథిలావ్యవస్థకు చేరింది. దీనిని మరమ్మతులు చేపట్టి, మళ్లీ ఉపయోగంలోకి తీసుకురావాలని రైతులు ఎంతో కాలం నుంచి కోరుతునన్నారు. కృష్ణానది చెంతన ఉన్న సాగుకు నీరు అందక రైతులు మాజీ ఎంఎల్‌లకు, ప్రస్తుత మంత్రి జూపల్లి కృష్ణారావుకి వినతిపత్రాలు ఇచ్చినా పట్టించుకోకపోవడంతో ఎత్తిపోతలపై రైతన్నలు ఆశలు వదులుకున్నారు.

నేటి సాక్షి

TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా...



## సంపాదకీయం



# ట్రంపరితనంను ఎదురించాల్సిందే!

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హద్దుమీరి ప్రవర్తిస్తున్న తీరు మరోమారు ప్రపంచ వ్యాప్తంగా నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. ఏ దేశం ఎవరితో దోస్తానా చేయాలో..ఎవరితో వాణిజ్యం చేయాలో అన్న ఆంక్షలు విధించే హక్కు ట్రంప్‌కు ఎక్కడిదని ప్రశ్నించాలి. ఈ విషయంలో మోడీ దేశ సార్వభౌమాధికారాన్ని నిలబెట్టాలి. ట్రంప్ ఆంక్షలను అంగీకరించేది లేదని గట్టిగానే చెప్పాలి. చర్చలు జరిపేది లేదంటున్న ట్రంప్‌తో మనం కూడా అంతే మొండి వైఖరితో ఉండాలి. 140 కోట్ల జనాభా ఉన్న భారత్‌తో పెట్టుకుంటే ఏమవుతుందో చెప్పగలగాలి. ఒకవైపు మనపై వాణిజ్య ఆంక్షలు విధిస్తూ..మ-రోవైపు పాక్‌ను దువ్వుతున్న తీరు అమెరికా ద్వంద్వ నీతిని తెలియ చేస్తోంది. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న భారత్‌పై అమెరికా విధించిన అదనపు సుంకాలు తీవ్ర దుమారం రేపుతున్న వేళ ట్రంప్ ఏ మాత్రం తగ్గేది లేదన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ఈ విషయంలో రెండు దేశాల మధ్య ఓ రకంగా విభేదాలు పొడసూపి నట్లుగానే భావించాలి. ట్రంప్ ఏకపక్ష నిర్ణయాలు భారత్‌కు పరీక్షగా మారాయి. ఈక్రమంలో మోడీ కూడా మనదేశ సార్వభౌమాధికారాన్ని కాపాడుకుంటూనే ముందుకు సాగాలి. ప్రపంచంలోనే అత్యధిక సుంకాలను తమపై విధించడంతో భారత్ దీటుగా స్పందించింది. తమ దేశంలోని రైతులు, మత్స్యకారులు, పాల ఉత్పత్తుల రంగంలోని వారి ప్రయోజనాలే ముఖ్యమని స్పష్టం చేసింది. అవసరమైతే ఆ భారాన్ని తామే భరిస్తామని వెల్లడించింది. మరోవైపు భారత్‌పై మరిన్ని ఆంక్షలను విధిస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. ఇక ఆయన విధించిన సుంకాలు గురువారం నుంచి అమల్లోకి వచ్చాయి. దీనివల్ల అమెరికాలో కొన్నింటి ధరలు పెరగనున్నాయి. అయితే, అమెరికా అదనపు సుంకాల వల్ల రెండు దేశాల మధ్య తలెత్తిన వివాదం తాత్కాలికమేనని, త్వరలోనే సమసిపోతుందని ప్రవాస భారతీయ సంఘాలు అభిప్రాయపడుతున్నాయి. చర్చలు ఫలించి త్వరలో ఒప్పందం కుదరనుందనే ఆశాభావం వ్యక్తం చేశాయి. 50 లక్షల మంది ప్రవాస భారతీయులు అమెరికా అభివృద్ధిలో భాగస్వాములుగా ఉన్నారని పేర్కొన్నారు. భారతీయ ఉత్పత్తులపై 50శాతం సుంకాలను వేయడాన్ని ఇండియన్-అమెరికన్ల నేత, బైడెన్ మాజీ సలహాదారు అజయ్ భుటోరియా ఖండించారు. 'అమెరికాలో తక్కువ ధరలకు లభించే 50శాతం జనరిక్ మందులను భారత్ సరఫరా చేస్తోంది. ఈ సుంకాలు వాటి ధరలను పెంచుతాయి. దీనివల్ల అమెరికాలోని కుటుంబాలు, సీనియర్ సిటిజన్లు, చిన్న వ్యాపారులు ఇబ్బందులు పడతారు. మసాలా దినుసులు, పప్పులు, దీపావళి దుస్తుల ధరలు పెరుగుతాయని పేర్కొన్నారు. దుస్తులు, పాదరక్షల ధరలు 37శాతం దాకా పెరగవచ్చని అభిప్రాయపడ్డారు. ఇది ఎలా ఉన్నా మనం కూడా తగ్గేదేలా లేదన్నట్లుగా వ్యవహ రించాలి. కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ ఇదే విషయాన్ని గుర్తుచేశారు.. ట్రంప్ విధించిన అదనపు సుంకాలపై ప్రధాని మోదీ గట్టిగా సమాధానమిచ్చారు. తమ రైతుల ప్రయోజనాల విషయంలో ఎప్పటికీ రాజీ పడబోమని, దానికి ఎంత మూల్యమైనా చెల్లించడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. రైతుల ప్రయోజనాలే మాకు అత్యంత ముఖ్యం. రైతులు, మత్స్యకారులు, డెయిరీ ఉత్పత్తిదారుల ప్రయోజనాల విషయంలో భారత్ ఎప్పటికీ రాజీ పడబోదు. వారిని కాపాడటం కోసం సుంకాల భారాన్ని సొంతగా భరించడానికీ సిద్ధం అని ప్రధాని స్పష్టం చేశారు. రష్యా నుంచి చమురు కొంటుందన్న కారణంతో భారత్‌పై 50శాతం సుంకాలను విధించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. మరో బాంబు పేల్చారు. తదుపరి మరిన్ని ఆంక్షలను చూస్తారంటూ హెచ్చరించారు. శ్వేతసౌధంలోని ఓవల్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. 'భారత్‌పై మేం 50శాతం సుంకాలను విధించిన విషయం మీకు తెలుసు. ఆ దేశం రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకునే దేశాల్లో రెండో స్థానంలో ఉంది. తొలిస్థానంలో ఉన్న చైనాకు అతి దగ్గరగా ఉంది. అందుకే భవిష్యత్తులో మరిన్ని ఆంక్షలను చూడబోతున్నారని పేర్కొన్నారు. ట్రంప్ తీరు చూస్తుంటే పిచ్చోడి చేతిలో రాయిలా ఉంది. తన వైఖరిని నెగ్గించుకోవడమే ఆయనకు ముఖ్యంగా ఉంది. ఎలన్ మస్క్ లాంటి వారినే దూరం పెట్టిన ట్రంప్‌కు భారత్ ప్రయోజనాలు ముఖ్యం కాదు. ఇకపోతే ఆపరేషన్ సింధూర్ తరవాత భారత్ సైనికంగా బలపడడంతో కూడా ట్రంప్ తట్టుకోవడం లేదని తెలుస్తోంది. ఇది కూడా ట్రంప్ వైఖరికి కారణం కావచ్చని వశ్లేషిస్తున్నారు. భారత్‌పై గతంలో విధించిన 25శాతం సుంకాలు గురువారం నుంచి అమల్లోకి వచ్చాయి. అదనంగా విధించిన మరో 25శాతం ఈ నెల 27వ తేదీ నుంచి అమల్లోకి వస్తాయి. మన దేశంతోపాటు అనేక దేశాలపై సుంకాలు గురువారం నుంచే అమల్లోకి వచ్చాయి. దీనివల్ల బిలియన్ల కొద్దీ డాలర్లు అమెరికాకు వస్తాయని ట్రంప్ ప్రకటించారు. ఈ సుంకాలు 10శాతం నుంచి 50శాతం దాకా ఉన్నాయి. మోడీ అధికారంలోకి వచ్చిన తరవాత గత పదకొండేళ్లుగా ఇలా ఎప్పుడూ జరగలేదు. అవినీతిరహితంగా పాలన సాగుతుందన్న పేరు వచ్చింది. అలాగే సాహసోపేత నిర్ణయాలు కూడా తీసుకుని సత్తా చాటింది. అయోధ్య, కాశ్మీర్, ట్రిపుల్ తలాక్ విషాయల్లో సాహసోపేత నిర్ణయాలు తీసుకున్నారు. ఇటీవల ఆపరేషన్ సిందూర్ ద్వారా మన సైనిక సత్తా చాటాం. పాక్‌కు గట్టిగా బుద్ది చెప్పాం. ప్రపంచవ్యాప్తంగా భారత్చర్యలకు గట్టి మద్దతు లభించింది. మోడీ సర్కార్ సాహస నిర్ణయాలకు వెనకాడదని రుజువు చేసుకుంది. సర్జికల్ స్ట్రయిక్స్ తరవాత, ఆపరేషన్ సిందూర్తరవాత కూడా పాక్ వైఖరిలో మార్పు రాలేదు. దాయాది దేశాన్ని ప్రపంచంలో దోషిగా నిలబెట్టిన ఘనత మోడీదే అని చెప్పక తప్పదు. ట్రంప్ విషయంలో ఏ నిర్ణయం తీసుకుంటారో అని దేశం ఆసక్తిగా ఎదురు చూస్తోంది. ఈ క్రమంలో భారత్ తన సార్వభౌమాధికరం ముఖ్యమని చాటి చెప్పాలి.

# ఉజ్వల్ యోజనకు సబ్సిడీ కొనసాగింపు

- చమురు కంపనీలకుకు 30 వేల కోట్ల సబ్సిడీ చెల్లింపు
- కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయం



**న్యూఢిల్లీ, ఆగస్ట్ 8 :** ప్రధాని నరేంద్రమోదీ ఆధ్వర్యంలో కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది.ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ కంపనీలకుకు 30 వేల కోట్ల సబ్సిడీని కేంద్ర కేబినెట్ ఆమోదించింది. దేశీయ ఎల్ పీజీ అమ్మకాలపై కంపెనీలకు కలిగే నష్టాలను భర్తీ చేయడానికి ఈ సబ్సిడీని ఉద్దేశించారు. దీనిని 12 భాగాలుగా చెల్లిస్తారు. 2025-26 ఆర్థికసంవత్సరానికి ప్రధాన మంత్రి ఉజ్వల యోజన వినియోగదారులకు రూ. 12 వేల సబ్సీడీని కొనసాగించడానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. భారతదేశం అంతటా శుభ్రమైన వంట గ్యాస్ నిరంతరం వినియోగించుకునేలా ప్రోత్సహించడం ద్వారా లబ్దిదారులకు ఎల్ పిజి కనెక్షన్లు మరింత చౌకగా అందించడమే ఈ సబ్సిడీ లక్ష్యం.మూడు ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ కంపెనీలకు సబ్సిడీలను అందించనున్నట్లు- పెట్రోలియం, సహజవాయు-ువు మంత్రిత్వశాఖ తెలిపింది.ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసిఎల్) భారత పెట్రోలియం కార్పొరేషన్ (బిపిసిఎల్) హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ ( హెచ్ పిసిఎల్) మధ్య పంపిణీ చేస్తుంది. అంతర్జాతీయంగా చమురు ధరల్లో మార్పుల నుంచి వినియోగదారులకు రక్షణ కల్పించడం, ప్రభుత్వ రంగ చమురు కంపెనీలకు మద్దతు ఇవ్వడం ఈ నిర్ణయం లక్ష్యం అని కేబినెట్ సమావేశం అనంతరం కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. చమురు, గ్యాస్ రంగాల్లో అనిశ్చితి కారణంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు- తెలిపారు.మధ్యతరగతికి వంటగ్యాస్ అందుబాటులో ఉండేలా చూడడం కోసం, రూ.30 వేల కోట్ల సబ్సిడీ ఆమోదించినట్లు- తెలిపారు అశ్విని వైష్ణవ్ .ప్రధాన్ మంత్రి ఉజ్వల్ యోజన (పిఎంయువై) 2016 మే లో ప్రారంభమైంది. భారతదేశం అంతటా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు, వయోజన మహిళలకు డిపాజిట్ లు లేకుండా ఎల్ పిజి కనెక్షన్లు ఇవ్వడం లక్ష్యంగా సాగుతోంది. 2025 జూలై 1 నాటికి దేశవ్యాప్తంగా 10కోట్ల 33 లక్షల ఎంఎంయువై కనెక్షన్లు పంపిణీ చేశారు. ఉజ్వల యోజన సబ్సిడీ కొనసాగించడం వల్ల వినియోగదారుడు ఎటు-వంటి డిపాజిట్ లేకుండానే ఎల్ పిజి కనెక్షన్ అందుకుంటాడు.అంతేకాదు, సిలెండర్, ప్రెషర్ రెగ్యులేటర్, సేఫ్టీ హోస్, డమొస్టిక్ గ్యాస్ కన్స్యూమర్ కార్డు బుక్ లెట్ అందించడంతో పాటు- ఇన్‌స్టలేషన్ చార్జీలకోసం సెక్యూరిటీ- డిపాజిట్ ను కవర్ చేస్తుంది. ఉజ్వల 2.0 పథకం కింద వినియోగదారుడు తన మొదటి స్టవ్, రీఫిల్ కూడా ఉచితంగా పొందుతారు. అంతర్జాతీయ ఎల్ పిజి ధరల అస్థిరత నుంచి ఉజ్వల్ యోజన వినియోగదారులను కాపాడేందుకు, క్రమబద్ధీకరించి ప్రోత్సహించేందుకు ప్రభుత్వం 2022 మేలో లక్ష సబ్సిడీని ప్రవేశపెట్టింది. సంవత్సరానికి 12 రీఫిల్ లకు 14.2 కిలోల సిలెండన్ ను కేవలం 200 రూపాయలకే అందిస్తుంది. ఈ సబ్సిడీని 2023 అక్టోబర్ లో రూ.300 కు పెంచారు.ఉజ్వల యోజన లబ్దిదారులలో ఎల్ పిజి సగటు- తలసరి వినియోగం (పిసిసి) క్రమంగా పెరిగింది. 2019-20లో మూడు రీఫిళ్లనుంచి 2022.23లో సగటు- వినియోగం 3.68 కి పెరిగింది. 2024-25లో సుమారు 4.47 రీఫిల్ లకు చేరింది. ఇది వంటగ్యాస్ వినియోగంలో మహిళలు చూపుతున్న శ్రద్ధను ప్రతిబింబిస్తోంది.

# బీజేపీకి తొత్తుగా ఎన్నికల సంఘం

- ఓట్ల దొంగతనానికి ఈసీ సహకారం
- తన ఆరోపణలపై ఎందుకు మౌనం
- వెంటనే ప్రజలకు నిజాలు వెల్లడించాలి
- బెంగళూరు సమావేశంలో రాహుల్ తీవ్ర విమర్శలు



**బెంగళూరు, ఆగస్ట్ 8:** ఎన్నికల సంఘం తన బాధ్యతల్ని విస్మరిస్తోందని, రాజ్యాంగాన్ని గౌరవించాల్సిన సంస్థ ఇప్పుడు బీజేపీకి అనుకూలంగా పనిచేస్తోందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. ఓట్లను దొంగిలించేందుకు ఎన్నికల సంఘం సహకరిస్తోందని ఆయన విమర్శించారు. బెంగళూరులోని ఫ్రీడమ్ పార్క్‌లో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ శుక్రవారం మరోసారి ఎన్నికల సంఘాన్ని తీవ్రంగా విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించాలంటే ప్రజలు చైతన్యంతో ఉండాలని, ఈ ఎన్నికల్లో న్యాయం నిలవాలంటే అధికార యంత్రాంగం కక్ష సాధింపులు చేయకుండా వ్యవహరించాలంటూ రాహుల్ గాంధీ హితవు పలికారు. అంతేకాదు, కర్ణాటకతో పాటు ఇతర రాష్ట్రాల్లో కూడా ఇలాంటి మోసాలు జరుగుతున్నాయని ఆయన హెచ్చరించారు. ఈ క్రమంలో మీరు రాజ్యాంగాన్ని తాకాలని అనుకుంటే, ఒకసారి ఆలోచించాలని సూచించారు. ఈ విషయంలో మీరు ఎంత తెలివిగా దాక్కున్నా, మేము మిమ్మల్ని పట్టుకుంటామన్నారు. ఇందుకు కొంచెం సమయం పట్టొచ్చు, కానీ, తప్పకుండా పట్టుకుంటామని రాహుల్ గాంధీ ఎన్నికల సంఘానికి వార్నింగ్ ఇచ్చారు. ఎన్నికలు దేశ గుండె చప్పుడని, అలాంటి క్రమంలో ఒక్క ఓటు దొంగిలించబడినా అది జనాభా గొంతును నొక్కేయడమేనని వ్యాఖ్యానించారు. కర్ణాటకలో ఇలాంటి ఘటనలు జరిగితే, అది రాష్ట్ర ప్రజలకు మాత్రమే కాదు, దేశ వ్యాప్తంగా డెమాక్రసీకి సవాల్‌గా మారుతుందన్నారు. నిజంగానే ఎన్నికల సంఘం ఎవరి పక్షం వైపు ఉందని ప్రశ్నలు పలువురిలో వచ్చే అవకాశం ఉంది. ఇది ఒక్క కర్ణాటక సమస్య మాత్రమే కాదు. దేశవ్యాప్తంగా ఎన్నికల సమగ్రత గురించి చర్చకు దారితీస్తుంది. కానీ, రాహుల్ గాంధీ ఇక్కడితో ఆగలేదు. ఆయన రాజ్యాంగాన్ని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, దాన్ని కాపాడటానికి తాము ఎంతకైనా సిద్ధమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కేంద్ర ఎన్నికల సంఘానికి రాహుల్ గాంధీ ఐదు ప్రశ్నలు సంధించారు. డిజిటల్ ఓటర్ల జాబితాను ఎందుకు దాచి పెడుతున్నారు?. సీసీ పుటేజీని ఎందుకుఎవరి ఆదేశాలతో తొలగిస్తున్నారు? నకిలీ ఓట్ల నమోదును ఎందుకు అడ్డుకోలేకపోతున్నారు. విపక్షాలను ఈసీ ఎందుకు భయపెడుతోంది. భాజపా ఏజెంట్‌గా ఈసీ మారిపోయిందా?అంటూ ప్రశ్నించారు. ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. భారత ప్రజాస్వామ్యం ఎంతో అమూల్యమైనదని ఈ సందర్భంగా రాహుల్ అన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల సమయంలో బెంగళూరు సెంట్రల్ లోక్‌సభ స్థానంలోని మహదేవపుర అసెంబ్లీ స్థానంలో లక్ష కంటే ఎక్కువ దొంగ ఓట్లున్నాయి. ఎన్నికల సంఘం బిజెపితో కుమ్మక్కయ్యిందని రాహుల్ ఆరోపించారు. 40 మందితో కూడిన బృందం ఆరు నెలలపాటు నిర్వహించిన విశ్లేషణలో వేలాది నకిలీ ఎంట్రీలు, నకిలీ చిరునామాలు చెల్లని ఫొటోలు, అనుమానాస్పద ఫారం 6 దరఖాస్తులు బయట పడ్డాయని రాహుల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున ఖర్గే, కెసి వేణుగోపాల్, సిఎం సిద్దరామయ్య, డిప్యూటి సిఎం డికె శివకుమార్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలావుంటే రాహుల్ ఆరోపణలపై ఎన్నికల సంఘం స్పందించింది. తను చేసే వాదనలను ధృవీకరిస్తూ అధికారిక ప్రకటనపై సంతకం చేయాలి లేదా దేశానికి క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీకి ఎన్నికల సంఘం సవాల్ విసిరింది. రాహుల్ గాంధీ దగ్గర రెండు ఆప్షన్‌లే ఉన్నాయి. ఒకటి ఆయన చేసే ఆరోపణలు నిజమనుకుంటే.. డిక్లరేషన్‌పై సంతకం చేయడం లేదా.. ఇసిఐపై అసంబద్ధ ఆరోపణలు చేసినందుకు దేశానికి క్షమాపణలు చెప్పడం అని ఎన్నిక సంఘం వర్గాలు తెలిపాయి.

# షాంఘై సదస్సుకు ప్రధాని మోడీ

**స్వాగతించిన చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి**



**న్యూఢిల్లీ, ఆగస్ట్ 8:** ఆగస్టు చివరలో తియాంజిన్ వేదికగా జరగనున్న షాంఘై సహకార సదస్సు లో పాల్గొనేందుకు ప్రధాని మోదీ వెళ్లనున్నారని వార్తలు వచ్చాయి. ఇందుకు సంబంధించి షెడ్యూల్ ఖరారైనట్లు- తెలుస్తోంది. ఈ పరిణామాలపై స్పందించిన బీజింగ్.. ప్రధాని మోదీ పర్యటనను స్వాగతించింది. ఈ శిఖరాగ్ర సమావేశం సభ్యదేశాల మధ్య సంఘీభావం, స్నేహం, ఫలవంతమైన ఫలితాలకు వేదిక కానుందని ఆశాభావం వ్యక్తం చేసింది. ద్వైపాక్షిక వార్షిక సదస్సులో భాగంగా ప్రధాని మోదీ ఆగస్టు 30న జపాన్‌లో పర్యటించనున్నారు. అనంతరం ఆగస్టు 31, సెప్టెంబర్ 1 తేదీల్లో షాంఘై సహకార సంస్థ సదస్సులో పాల్గొనేందుకు చైనా వెళ్లనున్నారు. ఇదే విషయంపై చైనా విదేశాంగ అధికార ప్రతినిధి గువా జియాకున్ స్పందిస్తూ.. ఎస్‌సీవో సభ్యదేశాలు సహా 20 దేశాల నేతలు, 10 అంతర్జాతీయ సంస్థల అధిపతులు ఇందుకు హాజరుకానున్నారని చెప్పారు. అయితే, ప్రధాని జపాన్, చైనా పర్యటనలకు సంబంధించి అధికారికంగా ఇప్పటివరకు ఎటువంటి ప్రకటన వెలువడలేదు. ప్రధాని మోదీ చైనాలో చివరిసారిగా 2018లో పర్యటించారు. అనంతరం చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ 2019లో భారత్‌లో పర్యటించారు. ఆ తర్వాత 2020లో లద్దాఖ్ సరిహద్దుల్లో భారత్-చైనా సైనికుల మధ్య ఘర్షణతో ఇరుదేశాల మధ్య దౌత్య సంబంధాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. వీటి పునరుద్ధరించేందుకు సైనిక, దౌత్యాధికారుల మధ్య అనేక దఫాల్లో చర్చలు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే గతేడాది రష్యాలో జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో చైనా అధ్యక్షుడితో ప్రధాని మోదీ భేటీ అయ్యారు. తాజాగా మోడీ షాంఘై సదస్సులో పాల్గొనడానికి వెళ్లనుండడం ప్రాధాన్యం సంతరించుకుంది.

# కూనంనేని ఎన్నికపై పిటిషన్ తిరస్కరణ




**న్యూఢిల్లీ,ఆగస్ట్8 :** కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఎన్నికను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు డిస్మిస్ చేసింది. గతంలోనే కూనంనేని ఎన్నికపై దాఖలైన పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. దీంతో హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ జలగం వెంకట్రావు సుప్రీంకోర్టులో అప్పీల్ చేశారు. కాగా.. అడ్మిషన్ స్థాయిలోనే ఈ పిటిషన్‌ను ద్విసభ్య ధర్మాసనం డిస్మిస్ చేసింది.

# ట్రంప్ సుంకాల వడ్డింపు వేళ

**పుతిన్‌తో ప్రధాని మోడీ ఫోన్ సంభాషణ**

**ఉక్రెయిన్ యుద్ధ పరిస్థితిపై చర్చించట్లు ప్రకటన**




**న్యూఢిల్లీ, ఆగస్ట్ 8:** ట్రంప్ సుంకాల బెదిరింపుల వేళ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు ప్రధాని మోదీ ఫోన్ చేశారు. ఈ సందర్భంగా ఉక్రెయిన్‌కు సంబంధించి తాజా పరిస్థితులను ప్రధాని మోదీకి పుతిన్ వివరించినట్లు తెలిసింది. ఈ సంక్షోభం ముగింపునకు శాంతియుత చర్చలే పరిష్కార మార్గమని భారత్ తన వైఖరిని మరోసారి స్పష్టం చేసినట్లు ప్రధానమంత్రి కార్యాలయం వెల్లడించింది. భారత్-రష్యాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలపైనా ఇరువురు నేతలు చర్చించారు. ఇరుదేశాల మధ్య ప్రత్యేక, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంపై ఇరువురు నేతలు తమ నిబద్ధతను చాటుకున్నట్లు- తెలిసింది. ఈ సందర్భంగా 23వ భారత్-రష్యా వార్షిక సదస్సులో భాగంగా ఈ ఏడాది చివరలో భారత్‌లో పర్యటించాలని పుతిన్‌కు ప్రధాని మోదీ ఆహ్వానించినట్లు- పీఎంవో వెల్లడించింది. అయితే, రష్యా నుంచి చమురు కొనుగోలు నేపథ్యంలో భారత్‌పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సుంకాలు విధించిన వేళ ప్రధాని మోదీ పుతిన్‌తో సంభాషించడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇకపోతే ఇదే అంశంపై చర్చించేందుకు పుతిన్‌తో భారత భద్రతా సలహాదారు అజిత్ దోబల్ ఇప్పటికే మాస్కోలో ఉన్నారు. ఆయన పుతిన్‌తో భేటీ అయ్యారు. ఇరు దేశాలకు సంబంధించిన తాజా పరిస్థితులను వారు చర్చించారు.

ప్రభాత
నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శనివారం
9 ఆగస్టు 2025
కరీంనగర్


తాము ఏం చేసినా 'దేశం కోసం - ధర్మం కోసం' చేస్తాం.! మా జీవితాలే సమాజాభివృద్ధి కోసమంటూ నిత్యం మైకుల్లో 'ఊకదంపుడు ఉపన్యాసాలు' ఇస్తుంటారు 'కాషాయపార్టీ' నేతలు.! తాము చేస్తే సంసారం.. ఇదే పని ఇతరులు చేస్తే వ్యభిచారం.. అని అదే వేదికపై 'ఉన్క మీద రోకలి వలె ఉరుకులాడుతరు..' ఈ పార్టీ వారు.! దీనికి చక్కని ఉదాహరణ.. ఇటీవల ఆ పార్టీకి 'కడిగిన ముత్యం' వంటి నాయకుడని 'భావించి 'డాక్టర్ సాబ్'కు ఏకంగా 'జగిత్యాల జిల్లా అధ్యక్ష బాధ్యతలు' అప్పగించింది అధిష్టానం.ఈ వ్యక్తికి జిల్లా అధ్యక్ష బాధ్యతలా.? 'ఖర్మ' ఇక పార్టీ బతికి బట్టకట్టినట్టే.! వచ్చే వరుస 'స్థానిక' ఎన్నికల్లో విజయం సాధించినట్టే.! నీళ్లారిచ్చి దండంపెట్టుడు తప్ప పీకేదేముండదని 'సొంత పార్టీ-క్యాడరే' అవతలి వారి విజయాన్ని ఖరారు చేసేసి 'నవరంధ్రాలు' మూసుకున్నారు.! సరిగ్గా ఇలాంటి ఘనతవహించిన సదరు నాయకుడు..పథకం ప్రకారం..తనది కాని ఇంటిని 'మధ్యవర్తి'గా ఉండి..మరో ఇద్దరు వేర్వేరు ప్రాంతాలకు చెందిన'పలుకుబడిగల వ్యాపారులకు' ఒకే ఇంటిని ఒకరికి తెలీకుండా మరొకరికి అమ్మి 'కుచ్చుటోపీ' పెట్టేశాడు. 'బయాన రూపంలో..' రూ.20 లక్షలు వసూలు చేసుకుని జేబులు నింపుకున్నాడు.అవన్నీ కుదరదు.. మీరు తీసుకున్న 'బయాన' తిరిగి ఇచ్చేయమంటే..ఇప్పుడు మీ దిక్కున్నచోట చెప్పుకోండి..ఏం పీక్కుంటరో పీక్కోండని 'బెదిరించడం'తో జగిత్యాల బిజెపి జిల్లా అధ్యక్షుడు 'యాదగిరి బాబు' గారి బండారం వెలుగులోకి వచ్చింది.!

- నేటి సాక్షి, జగిత్యాల (రాధారపు నర్సయ్య)









# చెవిలో 'పువ్వు'.. చెరింత 'లవ్వు'

## ఒకే ఇంటిని ఇద్దరికి అమ్మిన 'జగిత్యాల బీజేపీ జిల్లా అధ్యక్షుడు'


### అసలీ 'డబుల్ బండారం' ఏంటీ?

జగిత్యాల జిల్లా మెట్ పల్లి మున్సిపల్ పరిధిలో విలీనమైన 'వెంకట్రావుపేట' హైవేపై గఫార్ పెట్రోల్ పంపు దగ్గర 'ఒక భవనం' అమ్మకానికి వచ్చింది. ఇది బత్తుల లలిత అనే మెట్ పల్లి వారికి చెందిన బిల్డింగ్. దీన్ని తాను అమ్మిపిస్తాని ఆ ఇంటి ఓనర్ లలిత భర్త రవితో మాట్లాడుకుని తొలుత ఆర్మూర్ కు చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి 'బాబూ సార్' అనే వ్యక్తి కి రూ.1,30,00,000 లకు బేరం కుదుర్చుకుని..గడిచిన నాలుగు నెలల క్రితం రూ.10 లక్షలు 'బయాన' తీసుకున్నారు.ఇందులో భాగంగానే ఇబ్రహీం పట్నం మండలం రాజేశ్వర్ రావు పేట మాజీ ఎంపీటీసీ నోముల.గంగాధర్ చేత ఒక 'విక్రయనామపత్రం' కూడా రాసుకున్నారు. బయాన తర్వాత ఇవ్వాల్సిన మిగితావి కిస్తులను తనకు 'బ్యాంక్ లోన్' వచ్చినంక కట్టి రిజిస్ట్రేషన్ చేయించుకుంటాని అందులో రాసుకున్నారు. దీంతో ఆయన 'బ్యాంకు లోన్' తీసుకునేందుకు ఓ 'ప్రైవేటు బ్యాంకు'ను ఆశ్రయించారు. ఈక్రమంలో ఆ భవనానికి ఎలాంటి 'లోన్' ఇవ్వడం కుదరదని తేల్చేయడంతో 'ఆర్మూర్-బాబూ సర్' ఆందోళన చెందారు. 'డాక్యుమెంట్ల-వెరిఫికేషన్' చేయడంతో ఆ భవనం 'బఫర్ జోన్'లో ఉంది..మున్సిపల్ లో వెంకట్రావు పేట గ్రామపంచాయతీ పర్మిషన్ మాత్రమే ఉంది కాబట్టి..ఎట్టిపరిస్థితుల్లోనూ లోన్ ఇవ్వడం కుదరదని 'యూనియన్ బ్యాంక్' వారు తేల్చి చెప్పారు.దీంతో ఆయన లబోదిబోమంటూ 'మున్సిపల్ కార్యాలయం'లో సంప్రదిస్తే వారు ఔను.. అది 'గ్రామ పంచాయతీ' అనుమతి ఉంది..కానీ.. మున్సిపల్ అనుమతి రాదని చెప్పేయడంతో బాధితుడు తనకు 'మధ్యవర్తి'గా ఉండి 'విక్రయనామ పత్రం' రాసిచ్చిన 'నోముల.గంగాధర్'ను సంప్రదించారు.నీకు డాక్టర్ రాచకొండ యాదగిరి బాబు ఆ ఇల్లు నీకు రాసిచ్చాడా.? లేక ఇంటి ఓనర్ 'బత్తుల.రవి' రాసిచ్చాడా.? మరి ఎవరూ రాసివ్వనిదీ..నాకెందుకు అమ్మినట్టు.? ఇప్పుడు నేనిచ్చిన బయాన రూ.10 లక్షలకు ఎవరు బాధ్యులు.? దానికి ఆయన మీతో 'కొనిపించిన' బిజెపి జగిత్యాల జిల్లా అధ్యక్షుడు 'యాదగిరి బాబు' వద్దకు పరుగులు పెట్టాడు. అతను మోసపోయాడట మనల్ని నిలదీసేందుకు వస్తున్నారు. ఇప్పుడేంటీ సంగతని అడిగితే విషయం దాటవేసినట్టు సమాచారం.! ఆ తర్వాత 'బాబూ సార్' యాదగిరి బాబుకి ఫోన్ చేస్తే..ఎవరు మీరు.?ఏం కావాలి.? అని నిర్లక్ష్యంగా మాట్లాడినట్టు బాబు సార్ పేర్కొంటున్నారు. మళ్లీ మళ్లీ ఫోన్ చేస్తే..దానికి ఆయన 'ఎట్టిపరిస్థితుల్లో'నైనా సరే తీసుకున్న బయాన తిరిగి ఇచ్చుడు ఉండదు .. దానికి సరిపడా వేరే చోట రూ.10 లక్షల మందం భూమిని ఇస్తానడంతో వివాదం పురుడు-పోసుకుంది.

### మరో వ్యాపారి నుండీ రూ.10 లక్షల బయాన

ఈ వివాదం ఇలా ముదురుతుండగానే..'మధ్యవర్తి' యాదగిరి బాబు ఇబ్రహీంపట్నం మండలం వేములకుర్తికి చెందిన అడువాల.రాము అనే 'పౌల్ట్రీ వ్యాపారి'కి రూ.1,12,75,000 లకు బేరం కుదుర్చుకుని అమ్మిపించాడు. వీరివద్ద నుంచి కూడా రూ.10 లక్షలు బయాన పొందారు.ఇందుకు గాను 2025 జనవరి 31 న యాదగిరి బాబు బత్తుల లలిత-రవి లకు చెందిన వెంకట్రావు పేట లో గల బిల్డింగ్ ను రూ.1,12,75,000 లకు ఖరీదైందని..రూ.10 లక్షలు బయాన కూడా తీసుకున్నామని ఒక 'విక్రయనామపత్రం' రాముకు రాసిచ్చారు.రెండో కిస్తు 2025 ఫిబ్రవరి 08న బత్తుల లలిత పేరుమిద ఉన్న బ్యాంకు లోన్ చెల్లించాలని..'ఎన్.ఓ.సీ' వచ్చిన తర్వాత ఫైనల్ కిస్తు 2025 మార్చి-31లోగా చెల్లిస్తే ..కొనుగోలుదారు కోరిన వారి పేరుమీద రిజిస్ట్రేషన్ చేయించి ఇస్తామని ఆ పత్రంలో రాసుకున్నారు. బ్యాంకు లోను వచ్చినా..

రాకున్నా.. గడువులోగా కట్టాల్సిందేనంటూ అందులోనే రాసుకున్నారు.కాగా..బయనా పెట్టిన రెండు రోజులకే ఇంటి ఓనర్ కూతురు నుంచి రాముకు 'లీగల్-నోటీసులు' వచ్చాయి. ఈ ప్రాపర్టీ పై సర్వ అధికారాలు నాకున్నాయి.. ఎవరు కొన్నా వారిపై కోర్టులో 'సూట్ ఫైల్' చేస్తామని.. యాదగిరి బాబుకు ఇచ్చిన మీ రూ.10 లక్షలు వాపస్ తీసుకోమని ఆ లీగల్ నోటీసులో ఖరాఖండిగా చెప్పేశారు.దీంతో మొదటి కిస్తు కోసం డబ్బులు రెడీగా పెట్టుకున్నప్పటికీ లీగల్ నోటీసు వచ్చింది..ఎలా అని



ఆలోచిస్తూనే..రాము మిగితా కిస్తుల చెల్లింపు కోసం ఒక ప్రైవేటు బ్యాంక్ ను కూడా ఆశ్రయించారు.దానికి ఆయన డాక్యుమెంట్ లన్నీ ఓకే ఉంటే 70 లక్షల రూపాయల వరకు ఇవ్వొచ్చు..బట్ ఈ సైట్ కి కాదని తేల్చేయడంతో .. ఎందుకూ.? అని ఆరా తీశారు.ఇది 'బఫర్ జోన్'లో ఉంది.. మున్సిపల్ అనుమతి రాదని చెప్పేయడంతో బాధితుడు తన 'మధ్యవర్తి' యాదగిరి బాబు ను ఆశ్రయించి మీ భవనం కొనడం కుదరదు..నేనిచ్చిన బయాన రూ.10 లక్షలు తిరిగి ఇచ్చేయుమని 'లీగల్-నోటీసు' గురించి 'బఫర్ జోన్' గురించి చెప్పి 'బయానా-వాపస్' ఇచ్చేయుమని ఒత్తిడి తెచ్చారు.దీంతో యాదగిరి బాబు సరే..అది వదిలేయండి..! ఆ బిల్డింగ్ కు బదులు 'వేరేచోట' ల్యాండ్ ఇస్తాను..సరిపెట్టుకోండి.! లేదంటే మీ దిక్కున్న చోట చెప్పుకోండి.! మీరు కూడా ఏం పీక్కుంటారో పీక్కోండని..ఉల్టా బెదిరించడంతో 'బయానా-బాధితులకు' పుండు మీద కారం చల్లినట్లైంది.మంచిది.! ఏం పీకాల్నో..పీకే చూపిస్తామని వాగ్వాదం పెట్టుకోవడంతో 'వివాదం' మరింత ముదిరింది.! ఒకే ఇంటిని ఇద్దరికి ఎలా అమ్ముతావు..? ఒక జాతీయ పార్టీకి జిల్లా స్థాయి అధ్యక్షుడివి..

ఇలాంటి చీటింగ్ యవ్వారాలు అవసరమా.? ఎక్కడ తేల్చుకోవాలో..అక్కడే తేల్చుకుంటామని..బాధితులు(ఆర్మూర్ బాబూ సార్-వేములకుర్తి రాము) ఇద్దరూ 'వేర్వేరు'గా .. యాదగిరి బాబు కు ఖరాఖండిగా అల్టిమేటం ఇచ్చేయడంతో 'ట్రయాంగిల్- పంచాయతీ' మంచి రసకందాయంలో పడింది. ఎలాగైనా మేమిచ్చిన మా 'బయానా' వసూల్ చేసుకుంటామని 'ఆ-ఇద్దరు బాధితులు' పేర్కొంటుంటే.. హో చూద్దాం లే.! మీరు పీకిన్నాడు..నేను పీకించుకుంటానని ప్రతి సవాల్ విసరడం తో 'గోల్ మాల్ యవ్వారం' రోడ్డునపడింది.! ఇచ్చిన బయానకు.. నేనిచ్చిన భూమిని తీసుకుని పక్కకు జరుగుమని..వినకుంటే 'మీ ఖర్మ-నా ప్రప్తాం' అంటూ బలుపు లెవెల్లో సవాల్ విసరడంతో.. కంగుతున్న బాధితులు.. సరే మంచిది.. చూసుకుందాం .! 'బస్తీ మే సవాల్' అంటూ వివాదాన్ని మంచి రసకందాయంలో పడేసుకున్నారు.

ఇక్కడో చిన్న 'ట్విస్ట్'.!

'ఆటలో అరటి పండు'లా డాక్టర్ యాదగిరి బాబు సార్.. ఆర్మూర్ బాబూ సార్..లిద్దరూ గత వెంచర్ లలో 'రియల్ ఎస్టేట్ భాగస్వాములంట'.! మెట్ పల్లి రిలయన్స్ పెట్రోల్ బంక్ వెనుక నిర్మించిన 'అపార్టుమెంట్'లో.. ఆర్మూర్ లో కొనుగోలు చేసిన ఒక ఎకరం స్థలంలో ఇద్దరి మధ్య 'టార్చర్' లెవెల్లో పంచాయతీలు పెట్టుకున్నట్టు బాధితులే పేర్కొంటున్నారు.ఇందులో ఆ స్థలాన్ని ఒక అడ్వకేట్ దగ్గర కూర్చుని సగం-సగం రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్టు వినిపించింది.ఆ తర్వాత ఇప్పుడు ఈ 'బిల్డింగ్' కొనుగోలు కూడా 'వివాదాస్పదం' కావడంతో ఇక ఇతనితో 'యవ్వారం' కుదరదని ..అన్నీ అనవసరపు లిటిగేషన్ లే ఉంటాయని.. 'బయాన' వాపస్ కే పట్టుబడుతున్నారు. *సరే.. ఏం జరుగుతుందో చూద్దాం.. డాక్టర్ సాబ్.. 'కడిగిన ముత్యం'వలె బయటకొస్తారో.! కట్టించుకున్న బయాన రిటర్న్ ఇచ్చేస్తాడో.?ముదిరిన వివాదం ఎలా పరిష్కారం అవుతుందో కాలమే నిర్ణయిస్తుంది.!!*



నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI

# ఒక కొమ్మ పువ్వులు.. ఒక గూటి దివ్వెలు

**ప్రేమానురాగాలకు ప్రతీక రక్షాబంధన్**

**అన్నా చెల్లెలు, అక్కాతమ్ముళ్లు జరుపుకునే ప్రత్యేక పండుగ నేడు రాఖీ పౌర్ణమి**






వెలకట్టలేని బంధాలను, వదులుకోలేని అనుబంధాలను గుర్తు చేసే మధుర బంధమే రక్షాబంధన్..సోదరీ సోదరుల అనురాగం, ఆప్యాయత, అనుబంధాల ప్రతీక రక్షాబంధన్. పేగుతో పంచుకున్న అనుబంధాన్ని దారంతో ముడి వేసి తోబుట్టువుగా గుర్తుచెప్పే చిన్న దారానికే వెన్నెలా కరిగిపోయే అన్నదమ్ముల ఆప్యాయతను కలబోసుకున్న అపురూపమైన పండుగ రాఖీ పౌర్ణమి. శ్రావణ మాసం వచ్చిందంటే చాలు సోదర సోదరీమణుల మధ్య ఆనందోత్సాహాలు వెల్లివిరుస్తాయి. వీరి అనుబంధానికి ప్రతీకగా నిలుస్తుంది రక్షాబంధన్, కుటుంబంలో అన్నా చెల్లెళ్లు, అక్కా తమ్ముళ్ల అనుబంధం చాలా గొప్పది. పండు వెన్నెల చల్లదనంలా పదికాలాల పాటు నిలుస్తుంది. ఈ బంధం లో ఆనందమే కాకుండా కుటుంబ కీర్తి వంశ మర్యాదలు దాగి ఉంటాయి. సామాజిక క్షేమాభిలాష ఉంటుంది. పరస్పర స్నేహంతో సాగే సంస్కార సంపన్నత ఉంటుంది. సహృదయాల భావనలు ఉంటాయి. ఇవన్నీ కలిసి పోగులుగా కూర్చుకొని దీక్షగా కట్టుకునేదే రాఖీ పండుగ. సోమవారం రాఖీ పౌర్ణమి ఉండటంతో ఇప్పటికే గ్రామాల్లో పట్టణాల్లో సందడి నెలకొంది. మార్కెట్లో వివిధ రకాల రాఖీలతో విక్రయాలు ఊపందుకున్నాయి. 'రక్షా బంధన్'నే రాఖీ పౌర్ణమి అని పిలిచే ఈ పండుగను కొన్ని ప్రాంతాల్లో శ్రావణ పౌర్ణమి, జంద్యాల పౌర్ణమి అని కూడా పిలుస్తారు. అన్నాచెల్లెళ్లు అక్కాతమ్ముళ్ల మధ్య ప్రేమానురాగాలకు సూచకంగా రక్షా బంధన్ ను జరుపుకుంటారు. కొంత కాలం క్రితం వరకూ ఉత్తర, పశ్చిమ భారతదేశాలలో ఈ పండుగను చాలా వైభవంగా జరుపుకునేవారు. ఇప్పుడు దేశమంతా జరుపుకుంటున్నారు. అన్నకుగాని తమ్మునికి కానీ ప్రేమ సూచకంగా సోదరి కట్టే రాఖీ జీవితాంతం ఒకరికొకరు రక్షాగా ఉండాలనే సందేశాన్ని ఇస్తుంది ఈ పండుగ. సోదరి తన తోబుట్టువులు మహోన్నత శిఖరాలకు ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటుంది.

### మహాలక్ష్మిగా భావించి..

ఆడపడుచులను తమ ఇంటి మహాలక్ష్మిగా, పరాశక్తి ప్రతీకకగా భావించే గొప్ప సంస్కృతి మనది. అక్కాచెల్లెళ్లకు అన్ని సమయాల్లో, కష్ట సుఖాల్లో అండగా ఉంటామని భరోసా కల్పించేందకు ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ వేడకలు జిల్లా వ్యాప్తంగా నిర్వహించేందుకు అన్నివర్గాల వారు సిద్ధమయ్యారు.

### మార్కెట్ లో సందడే.. సందడి..

రక్షాబంధన్ వేడుకల్లో కీలకమైన రాఖీలు వివిధ రకాల ఆకృతుల్లో దర్శనమిస్తున్నాయి. విరివిగా రాఖీల విక్రయ స్టాల్స్ జిల్లా వ్యాప్తంగా వెలిశాయి. రాఖీల అమ్మకాలు, కొనుగోళ్లతో మార్కెట్ కళకళ లాడింది. స్థానిక వ్యాపారులు గుజరాత్, మహా రాష్ట్ర, ఒడిశా హైదరాబాద్ ప్రాంతాల నుంచి వివిధ రకాల ఆకర్ష ణీయమైన రాఖీలను తీసుకువచ్చి హెూల్సేల్ ధర లకు అమ్మకాలు చేపడుతున్నారు. ఈ ఏడాది ఆకర్ష జీయ-ంమైన బాక్స్ రాఖీలు, రంగు పూసలతో కూడిన, చేనేత కళాకారులు రూపొందించిన రాఖీలు ఆకట్టుకుంటున్నాయి. జ్యూయలరీ షాపుల్లో వెండి, బంగారు రాఖీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అలాగే గిఫ్ట్ షాపులు, స్వీట్ దుకాణాలు కొనుగోలుదారులతో కిటకిటలాడాయి.







## శ్రావణ పౌర్ణమియే రాఖీ పండగ

శ్రావణమాసంలో అనేక పర్వదినాలు వస్తుంటాయి. విష్ణుమూర్తి జన్మనక్షత్రం శ్రవణం. ఈ నక్షత్రం చంద్రునితో కూడిన మాసం కావడంతో శ్రావణమాసం అంటారు. ఈ మాసంలో వర్షాలు ఎక్కువగా కురుస్తాయి. ఆకాశం మబ్బులతో వెండికొండలను తలపిస్తుంటుంది. పూర్వకాలం వేద అధ్యయనం శ్రావణమాసంలోనే ప్రారంభమయ్యేది. విష్యత్‌పురాణంలో రక్షాబంధన్ గురించి వివరించారు. బలి చక్రవర్తిని విష్ణుమూర్తి దేవతల కోరిక మేరకు బంధిస్తాడు. అయితే ఈ బంధం అతనికి రక్షణగా నిలుస్తుందని వరమిచ్చినట్టు తెలుస్తోంది. పాల్కురికి సోమనాథుడు ఈ పౌర్ణమిని నూలి పున్నమిగా అభివర్ణించాడు. కర్ణాటకలో నారికేళ పున్నమిగా పండగ నిర్వహిస్తారు. శ్రావణ పూర్ణిమను భారతదేశమంతా

స్థానిక సంప్రదాయాల నేపథ్యంలో వేడుకగా నిర్వహిస్తుంటారు. నార్లీ పండగ, నూలి పున్నమి ఇలా రకరకాల పేర్లతో పిలుస్తుంటారు. భారతావనిలో శ్రావణ పౌర్ణమిని పర్వదినంగా పాటించడం వేదకాలం నుంచీ ఉంది. వేదాధ్యయనం చేసేవారు ఉపాకర్మ అనే పేరుతో శ్రావణ పౌర్ణమి రోజున విశేష కార్యాలను నిర్వర్తిస్తుండేవారు. వారి నియమాలలో ఒకటైన యజ్ఞోపవీతధారణకు ఈ రోజున ప్రాధాన్యాన్ని ఇస్తుండేవారు. ఉపనయనం అనే విధి సంస్కారం దీనికి ఆధారంగా ఉండేది. యజ్ఞోపవీతాన్నే యజ్ఞ సూత్రం అని కూడా అంటారు. ఈ పౌర్ణమినాడు మహారాష్ట్ర, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో సముద్రతీర వాసులు సముద్రం దగ్గరకు వెళ్లి సముద్రుడిని పూజించి కొబ్బరికాయలను కొడతారు. అందుకే దాన్ని నార్లీ పౌర్ణమి అనిపిలుస్తారు. వేదకాలంలో ఇది సాక్షాత్తు విష్ణుశక్తి స్వరూపంగా ఉన్నట్లు తెలుస్తోంది. రక్షా బంధాన్ని ఇప్పట్లోలా సోదరి, సోదరుడికి కట్టడమనేది తొలిరోజుల్లో ఉండేది కాదు. భర్త చేతికి భార్య కట్టేది. శత్రు జయాన్ని కలిగిస్తాయన్న నమ్మకంతో ఆవాలు, అక్షతలను వేసి పొట్లం కట్టేవారు. ఆవాలు, అక్షితలను రక్షాద్రవ్యం అనేవారు. ఈ రక్షాద్రవ్యాలున్న పొట్లాన్ని ఒక పరిశుభ్రమైన వస్త్రంలో ఉంచి మూటకట్టేవారు. దాన్ని పీఠంపై ఉంచి పూజించిన తర్వాత దాన్ని పురోహితుడితో చేతికి కట్టించుకునేవారు. పూజ చేసిన ఆ పొట్లం విష్ణుశక్తికి ప్రతిరూపమని నమ్మకం. ఆరోజుల్లో రాక్షసులకు, దేవతలకు చాలాకాలం యుద్ధం జరిగింది. రోజురోజుకూ దేవతల శక్తి సన్నగిల్లడం చూసిన ఇంద్రుని భార్య శచీదేవి శ్రావణ పౌర్ణమి నాడు విధివిధానంగా రక్షను రూపొందించి విష్ణుశక్తి స్వరూపమైన ఆ రక్ష మహిమను, శ్రావణ పౌర్ణమి విశేషాలను వివరించి దాన్ని ఇంద్రుడి చేతికి కట్టింది. ఆ తర్వాతే ఇంద్రుడు రాక్షసులను జయించగలిగాడు... ఇలా ఆనాడు ఒక భార్య భర్త చేతికి రక్షా బంధాన్ని కట్టిన సందర్భం ఉంది. కాలక్రమంలో ఆవాలు, అక్షతలు వేసి పూజించి కట్టిన పొట్లం నేడు రాఖీకి మధ్యలో పువ్వుగానో, కుచ్చుగానో మారిపోయి ఉండవచ్చని చెబుతారు. తర్వాత కాలంలో ఇది అన్నకు చెల్లెలు రాఖీగా కట్టే సంప్రదాయంగా మారిపోయి ఉండవచ్చు.

## బలి చక్రవర్తికి రాఖీ పండుగకి సంబంధమేంటి?

**పురాణాలు ఏం చెబుతున్నాయి?**

అన్నా చెల్లెలి అనుబంధం.. జన్మజన్మలా సంబంధం.. జాబిలమ్మకిది జన్మదినం.. కోటి తారకల కోలాహలం' అంటూ ఎన్నో పాటలు అన్నాచెల్లిలి అనుబంధం గురించి వివరిస్తున్నాయి. అన్నయ్య లేదా తమ్ముడు తనకు ఎలాంటి కష్టం వచ్చినా తోడుగా నిలుస్తాడని చెల్లెలి నమ్మకం. తన అన్నకు ఎలాంటి నష్టం రాకూడదని, సమస్యల చిక్కుముడి నుంచి విడుదల కలగాలని, జీవితాంతం సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ చెల్లెలు రాఖీని కడుతుంది. తన సంతోషాన్ని కోరుకొని రాఖీ కట్టిన చెల్లిలికి అన్నయ్య ఏదో ఒక కానుకను బహుకరించి చెల్లెలి ముఖంలో సంతోషాన్ని చూస్తాడు.. నీకు ఎలాంటి కష్టం వచ్చినా ఈ అన్నయ్య ఉన్నాడమ్మ... నన్ను గుర్తు చేసుకో.. నీకు ఒక ధైర్యంగా ఉంటాను అంటూ అన్నయ్య తన చెల్లెలికి ధైర్యం చెప్తాడు.. సొంత తోబుట్టువులు లేకపోతే కుటుంబంలో లేదా తెలిసిన వారిలో ఎవరినైనా అన్నా అని పిలిచి రాఖీ కడితే వారి మధ్య అన్నాచెల్లిలి బంధం ఏర్పడుతుంది. అది రాఖీకి ఉన్న గొప్పతనం..

మానవీయ సంబంధాలను పటిష్టం చేసేందుకు పరస్పర సోదర భావాన్ని, స్నేహ సౌరభాలను విరజిమ్ముతూ శాంతి సౌభ్రాతృత్వాలను పరిమళింపజేసే అపురూప వేడుక రక్షాబంధనం. ఏటా శ్రావణ పౌర్ణమి రోజున దేశవ్యాప్తంగా జరుపుకునే ఈ పండుగను రాఖీ పౌర్ణమిగా కూడా పిలుస్తారు. తోబుట్టువుల మధ్య కల్మషం లేని బంధానికి గుర్తుగా, ఆత్మీయత అనురాగాల నడుమ అట్టహాసంగా జరుగుతోంది. సహెూదర ప్రేమకు ప్రతిరూపంగా, ఆత్మీయ బంధాలకు సంకేతాత్మకంగా రక్షాబంధనం నిలుస్తోంది. నిద్రావస్థలో ఉన్న మానవీయ విలువలను తిరిగి సాక్షాత్కరింపజేస్తుంది. సభ్య సమాజానికి సంస్కారాన్ని అందిస్తుంది. మానవత్వపు విలువలు కనుమరుగవుతున్న తరుణంలో రాఖీ సాటి మనుషులను ఓదర మానులుగా చూడాలన్న ఆకాంక్షను బలపరుస్తుంది. సంప్రదాయాలు ఉట్టిపడేలా దేశవ్యాప్తంగా రాఖీ పౌర్ణమిని ఘనంగా జరుపుకోనున్నారు.

### అసలు నేపథ్యం

దేవ దానవులకు ఉధృత స్థాయిలో యుద్ధం జరుగుతోంది. త్రిలోకాధిపత్యమే లక్ష్యంగా సాగుతున్న రణరంగంలో రాక్షసుల ధాటికి దేవతలే తల్లడిల్లుతున్న సమయం. అమరావతికి అధిపతి దేవేంద్రుడు సైతం నిస్సహాయస్థితికి లోనై తరు-ణమది. అసహాయ స్థితిలో తన పరివారంతో సహా అమరావతిలో తలదాచుకున్న దేవేంద్రుడి నిశ్చేష్టతను గమనించిన ఆయన సతీమణి శచీదేవికి ఓ ఉపాయం తడుతుంది. రాక్షస రాజుతో తలపడేందుకు భర్తను సమాయత్తపర్చాలని తలుస్తుంది. లయకారుడైన పరమేశ్వరుడిని, లక్ష్మీనారాయణున్ని ఆరాధిస్తుంది. అనంతరం భర్త దేవేంద్రుని చేతికి రక్షా కంకణం కడుతుంది. ఆ ఉత్తేజంతో రాక్షసులతో యుద్ధం చేసి త్రిలోకాధిపత్యం సాధిస్తాడు దేవేంద్రుడు. అలా శచీదేవితో ప్రారంభమైన రక్షాబంధనం కాలక్రమంలో పరిణామం చెందుతూ ప్రస్తుత దశకు చేరుకుంది.

బలిచక్రవర్తి కోరిక మేరకు శ్రీమహావిష్ణువు అతనితో పాటే పాతాళ లోకవాసానికి అంగీకరిస్తాడు. భర్త సాహచర్యం కోసం శ్రీమహాలక్ష్మీ రక్షను రూపొందించి బలిచక్రవర్తి చేతికి కట్టి సోదర భావంతో అభ్యర్థించి భర్తను వైకుంఠానికి తీసుకెళ్తుంది. ఈ కారణంగా రక్షాబంధనానికి అంతటి ప్రాధాన్యత ఏర్పడింది. అందుకే రక్షాబంధనం చేసే సమయంలో 'యేనబద్ధో బలీ రాజా దానవేంద్రో మహాబూబలః తేన త్వా మభీబద్నామి రక్షే మ చలమా చల' అనే శ్లోక పఠనం చేస్తారు.

### శ్రావణపౌర్ణమి రోజునే హయగ్రీవ జయంతి

మరణమే లేకుండా వరం అనుగ్రహించేలా తపస్సు చేసిన ఓ రాక్షసుడిని లక్ష్మీదేవి కటాక్షిస్తుంది. హయగ్రీవ ముఖాకృతి (గుర్రం రూపంలో ఉన్న తల) రూపంలో ఉన్న వ్యక్తి నుంచి మాత్రమే మరణం సంభవించేలా ఆ రాక్షసుడిని అనుగ్రహిస్తుంది. వర గర్వంతో దేవతలను తీవ్ర ఇక్కట్లు పాలు చేస్తుంటాడు. చివరికి శివుడు ఉపాయంతో మహావిష్ణువు విల్లుకు బాణాన్ని సంధించి తీవ్ర అలసటతో వాలిపోయాడు. అతన్ని నిద్ర లేపేందుకు దేవతలెవరూ సాహసించలేదు. చివరికి ఓ కీటకాన్ని పంపి వింటి నారిని కొరికేలా ప్రోత్సహిస్తాడు. తద్వారా విష్ణువుకు మెలకువల వస్తుందని భావిస్తాడు. కీటకం తాడును కొరకగానే పొరపాటున వింటిని ఉన్న బాణం తగిలి విష్ణువు తల ఎగిరిపోతుంది. దేవీ అనుగ్రహంతో గుర్రం తలను తెచ్చి విష్ణుమూర్తి శరీరానికి అతికించమని చెప్తుంది. అలా పునర్జన్మించిన విష్ణుమూర్తి హయగ్రీవుడి రూపంలో ఆ రాక్షసుని సంహరిస్తాడు. శ్రావణపౌర్ణమి రోజున హయగ్రీవ జయంతి నిర్వహిస్తారు.






# ఆసియాకప్‌లో పలువురు ఆటగాళ్లు ఆడటంపై సందిగ్ధత!?

ఇటీవల ఇంగ్లాండ్ తో జరిగిన ఐదు టెస్టుల అండర్సన్-టెండూల్కర్ ట్రోఫీలో భారత్ అద్భుతమైన పోరాట పటిమ ప్రదర్శించిన సంగతి తెలిసిందే. 2-2తో సిరీస్ సమం చేయడంతోపాటు సిరీస్ లో తన ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. ఓవరాల్ గా 33 సెషన్లలో భారత్ ఆధిక్యం దక్కించుకోగా. ఇంగ్లాండ్ కేవలం 21 సెషన్లకే పరిమితమైంది. మరో 18 సెషన్లలో ఇరుజట్లు ఉమ్మడిగా ఆధిక్యంలో నిలిచాయి. అయితే ఈ సిరీస్ లో విశేషంగా రాణించిన కొంతమంది భారత స్టార్లు వచ్చే నెల నుంచి జరగబోయే ఆసియాకప్ లో ఆడటం లేదు. వర్క్ లోడ్ మేనేజ్మెంట్ లో భాగంగా ఇంగ్లాండ్ పై 3 టెస్టులు మాత్రమే ఆడిన బుమ్రా.. 14 వికెట్లతో రాణించాడు. తనను మెయిన్ గా టెస్టులకు, అదికూడా ముఖ్యమైన సిరీస్ లలోనే ఆడిస్తుండటంతో టీ20 ఫార్మాట్ లో జరుగుతున్న ఆసియాకప్ కు తను దూరమయ్యే అవకాశముంది. హెడ్ కోచ్ గా గౌతం గంభీర్ శకం మొదలయ్యాక, టీ20లలో యువరక్తంతో ఉరకెలెత్తుతోంది. ఈ క్రమంలో భారత టెస్టు కెప్టెన్ శుభమాన్ గిల్ కు ఓపెనింగ్ పొజిషన్ లో చోటు దక్కడం లేదు. సంజూ శాంసన్, అభిషేక్ శర్మ కుదురుకోవడంతో ఫస్ట్ చాయిస్ ఓపెనర్లుగా వారినే ఆడిస్తున్నారు. కాస్త స్లోగా ఆడే గిల్.. టీ20 ప్రణాళికల్లో ప్రస్తుతానికి లేదు. అలాగే దులీప్ ట్రోఫీలో నార్త్ జోన్ కు తను కెప్టెన్ గా ఎన్నికవడంతో ఆసియాకప్ నుంచి తను తప్పుకోక తప్పదు. తను కూడా ఓపెనర్ కాబట్టి, ప్రస్తుతానికి ఓపెనింగ్ పొజిషన్ లో ఖాళీ లేకపోవడంతో తను ఆసియా కప్ లో ఆడలేదు. అలాగే తను వెస్ట్ జోన్ కు ఎంపికవడంతోపాటు దులీప్ ట్రోఫీలో ఆడటంతో జైస్వాల్ ఆసియా కప్ ను మిస్సవ్వక తప్పదు. 2022 ప్రపంచకప్ తర్వాత టీ20 జట్టులో రాహుల్ అంతగా ఆడటం లేదు. ఫస్ట్ చాయిస్ వికెట్ కీపర్ గా సంజూ శాంసన్ ఆడుతుండటంతో తనకు చాన్స్ దొరకడం లేదు. అలాగే రిజర్వ్ లుగా ధ్రువ్ జురెల్, జితేశ్ శర్మ ఉండటంతోపాటు వయసు పైబడటం కూడా రాహుల్ ను ఈ ఫార్మాట్ కు దూరం చేస్తోంది. అయితే ఐపీఎల్లో తను ఈ ఏడాది 500ంకుపైగా పరుగులు సాధించాడు. ఇంగ్లాండ్ పర్యటనలో పాదం గాయంతో ఐదో టెస్టుకు దూరమైన వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్ .. ఆసియా కప్ కు కూడా దూరమవడం ఖాయం.

అయితే గత కొంతకాలంగా తను టీ20 ప్రణాళికల్లో లేదు. ఫస్ట్ చాయిస్ వికెట్ కీపర్ గా సంజూ ఉండటంతో పంత్ కు చాన్స్ దక్కడం లేదు. అయితే టెస్టుల్లో మాత్రం పంతే ఫస్ట్ చాయిస్ వికెట్ కీపర్ గా ఉన్నాడు. ఇక ఈ ఏడాది ఐపీఎల్లో పేలవ ఫామ్ రిత్యా, కొంతకాలంపాటు టీ20ల్లో జాతీయ జట్టు తరపున చోటు దక్కక పోవచ్చు.

# టెస్టు ర్యాంకింగ్స్‌లో దిగజారిన గిల్ ర్యాంకు




ఇంగ్లాండ్ తో జరిగిన అండర్సన్-టెండూల్కర్ ట్రోఫీలో భారత టెస్టు కెప్టెన్ శుభమాన్ గిల్ విశేషంగా రాణించిన సంగతి తెలిసిందే. ఇంగ్లాండ్ గడ్డపై రాణించలేడని, అతని అత్యధిక స్కోరు కేవలం 30 మాత్రమే అని ఎద్దేవా చేసిన వారికి, తన బ్యాటింగ్ తో సమాధానమిచ్చాడు. ఈ సిరీస్ లో నాలుగు సెంచరీలతోపాటు 754 పరుగులు సాధించి, సిరీస్ లీడింగ్ రన్ స్కోరర్ గా నిలిచాడు. అలాగే ఒక టెస్టు సిరీస్ లో అత్యధిక పరుగులు చేసిన టీమిండియా కెప్టెన్ గా కూడా గిల్ రికార్డులకెక్కాడు. అయినప్పటికీ, ఇటీవల ప్రకటించిన ఐసీసీ టెస్టు ర్యాంకింగ్స్ లో తన ర్యాంకు దిగజారింది. ఏకంగా నాలుగు స్థానాలు కోల్పోయాడు. ఇందుకు గల కారణం.. అతను ఐదో టెస్టులో విఫలం కావడమేనని తెలుస్తోంది. ఈ టెస్టులో కేవలం 32 రన్స్ మాత్రమే చేసిన గిల్ ఏకంగా టాప్-9 నుంచి 13కి పడి పోయాడు. అయినా కూడా ఈ మ్యాచ్ లో ఇండియా ఆరు పరుగులతో థ్రిల్లింగ్ విక్టరీ నమోదు చేసి, సిరీస్ ను 2-2తో సమం చేసింది. ఇక ఈ సిరీస్ లోనే ఐదు టెస్టులు ఆడిన ఏకైక భారత పేసర్ గా నిలిచిన మహ్మద్ సిరాజ్.. లీడింగ్ వికెట్ టేకర్ గా నిలిచాడు. ఆఖరి టెస్టులో ఒక ఫైఫర్ తో సహా తొమ్మిది వికెట్లు తీశాడు. దీంతో తన కెరీర్ బెస్ట్ ర్యాంకుకు చేరుకున్నాడు. తాజాగా ప్రకటించిన ర్యాంకుల్లో 15వ ర్యాంకును దక్కించుకున్నాడు. అదే టెస్టులో విశేషంగా రాణించిన మరో పేసర్ ప్రసిధ్ కృష్ణ కూడా తన కెరీర్ బెస్టు ర్యాంకును దక్కించుకున్నాడు. తను 59వ ర్యాంకును దక్కించుకున్నాడు. ఇక ఈ సిరీస్ లో ఐదో టెస్టులో ఆడిన గస్ అట్కిన్సన్ టాప్ -10 బౌలర్ల జాబితాలో చోటు దక్కించుకోగా, ఇంగ్లీష్ లీడింగ్ వికెట్ టేకర్ జోష్ టంగ్ కూడా కెరీర్ బెస్టు ర్యాంకును దక్కించుకున్నాడు. మరోవైపు ఐదో టెస్టులో సెంచరీతో దుమ్ము రేపిన యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ కెరీర్ బెస్టు ర్యాంకును దక్కించుకన్నాడు. ఈ సిరీస్ లో తొలి టెస్టులో శతకం బాదిన ఈ యువ ఓపెనర్.. ఆ తర్వాత కీలకమైన ఐదోటెస్టు రెండో ఇన్నింగ్స్ లోనూ సెంచరీని బాదాడు. నిజానికి ఈ టెస్టులో టాప్ స్కోరర్ తనే. ఈక్రమంలో అటు ఆస్ట్రేలియా, ఇటు ఇంగ్లాండ్ లోనూ ఆడిన తొలి టెస్టులోనే సెంచరీ చేసిన భారత క్రికెటర్ గా గుర్తింపు పొందాడు. ఇప్పుడీ టాప్-5 ర్యాంకుతో తనలో మరింతగా ఆత్మవిశ్వాసం పొందిందనడలో సందేహం లేదు. జో రూట్, హేరీ బ్రూక్ వరుసగా తొలి రెండు స్థానాలలో కొనసాగుతున్నారు.

# అత్యాచారం కేసులో చిక్కుకున్న క్రికెటర్ హైదర్ అలీ



పాకిస్తానీ క్రికెటర్ హైదర్ అలీని అత్యాచారం కేసులో భాగంగా గ్రేటర్ మాంచెస్టర్ పోలీసులు అరెస్టు చేశారు. అతను పాకిస్తాన్ ఎ జట్టుతో కలిసి ఇంగ్లాండ్ పర్యటనలో ఇంగ్లాండ్ లయన్స్‌తో ఆడటానికి వెళ్ళాడు. మాంచెస్టర్ పోలీసులు ఇమెయిల్ ద్వారా, "సోమవారం, ఆగస్టు 4, 2025న అత్యాచారం గురించి ఫిర్యాదు అందిన తర్వాత, మేము 24 ఏళ్ల వ్యక్తిని అరెస్టు చేశాము" అని తెలిపారు. పాకిస్తానీ క్రికెటర్ హైదర్ అలీ 2 అక్టోబర్ 2000న పాకిస్తాన్ పంజాబ్‌లో జన్మించాడు. 24 ఏళ్ల ఈ క్రికెటర్ పాకిస్తాన్ తరపున వన్డే, టీ20లలో అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడాడు, అతను భారత్‌తో జరిగిన ప్రపంచ కప్‌లో మ్యాచ్ ఆడాడు. అతనికి ఆటలో రోహిత్ శర్మ ఆదర్శమని చెబుతుంటాడు. అతను పీఎస్ఎల్ లో ఇస్లామాబాద్ యునైటెడ్ తరపున ఆడతాడు. 2023లో ఇంగ్లాండ్ కౌంటీ క్లబ్ డెర్బీషైర్‌లో ఆడాడు. హైదర్ అలీ 2 అక్టోబర్ 2000న పాకిస్తాన్ పంజాబ్‌లోని అటాక్‌లో జన్మించాడు, అతని తండ్రి భూస్వామి. అతని సోదరుడు రావల్పిండి రామ్స్ తరఫున ఆడాడు. 2015లో హైదర్ టేప్ బాల్ క్రికెట్‌తో తన క్రికెట్ కెరీర్‌ను ప్రారంభించాడు, కొన్ని నెలల తర్వాత అతను అల్ ఫైసల్ క్రికెట్ క్లబ్‌లో చేరాడు. హైదర్ అలీ సెప్టెంబర్ 2019లో ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లోకి ప్రవేశించాడు. తర్వాత ఏడాది అంటే సెప్టెంబర్ 1, 2020న అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రం చేశాడు. వికీపీడియా ప్రకారం, అలీ భారతీయ క్రికెటర్ రోహిత్ శర్మను తన ఆదర్శంగా తీసుకుంటాడని తెలుస్తోంది. హైదర్ అలీ 35 అంతర్జాతీయ టీ20 మ్యాచ్‌లలో భారత్‌తో కేవలం ఒకే మ్యాచ్ ఆడాడు, అది కూడా ప్రపంచ కప్‌లో. అతను 23 అక్టోబర్ 2022న మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లో జరిగిన టీ20 ప్రపంచ కప్‌లో భారత్-పాకిస్తాన్ మ్యాచ్‌లో ఆడాడు. అయితే, అతను అందులో సరిగా ఫెర్ఫార్మ్‌చేయలేకపోయాడు. అతను కేవలం 2 పరుగులు చేసి హార్దిక్ పాండ్యా బౌలింగ్‌లో అవుట్ అయ్యాడు. ఈ మ్యాచ్‌లో భారత్ 4 వికెట్ల తేడాతో విజయం సాధించింది, ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ విరాట్ కోహ్లి 82 పరుగులతో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. అలీ నవంబర్ 1, 2020న జింబాబ్వేతో జరిగిన మ్యాచ్‌లో తన వన్డే అరంగేట్రం చేశాడు. దీనికి ముందు, సెప్టెంబర్ 1, 2020న, అతను ఇంగ్లాండ్‌తో మాంచెస్టర్‌లో టీ20 అరంగేట్రం చేశాడు. అతను 2023లో చివరిసారిగా అంతర్జాతీయ మ్యాచ్ ఆడాడు, అయితే అతను త్వరలో జాతీయ జట్టులోకి తిరిగి వస్తాడని భావించారు, కాని అంతకు ముందే అత్యాచారం ఆరోపణలు వచ్చాయి. దీని తరువాత, పాకిస్తాన్ క్రికెట్ బోర్డు విచారణ పూర్తయ్యే వరకు అతన్ని సస్పెండ్ చేసింది. హైదర్ అలీ 2 వన్డే మ్యాచ్‌లలో మొత్తం 42 పరుగులు చేశాడు. 35 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లలో 32 ఇన్నింగ్స్‌లలో అలీ 124.69 స్ట్రైక్ రేట్‌తో 505 పరుగులు చేశాడు, ఇందులో 3 అర్ధ సెంచరీలు ఉన్నాయి.

# జడేజా నిలకడైన బ్యాటర్..

## ఇంగ్లండ్ గడ్డపై అత్యంత నిలకడగా రాణించాడు

## జడేజాపై మాజీ క్రికెటర్ అజయ్ జడేజా ప్రశంసల జల్లు

టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజాపై మాజీ క్రికెటర్ అజయ్ జడేజా ప్రశంసల జల్లు కురిపించాడు. ఇంగ్లండ్ గడ్డపై అత్యంత నిలకడగా రాణించిన బ్యాటర్ అని కొనియాడాడు. ఐదు టెస్టుల అండర్సన్-సచిన్ ట్రోఫీలో రవీంద్ర జడేజా 10 ఇన్నింగ్స్‌ల్లో 86 సగటుతో 516 పరుగులతో రాణించాడు. ఇందులో ఐదు హాఫ్ సెంచరీలతో పాటు ఓ శతకం ఉంది. మరోవైపు శుభ్‌మన్ గిల్ 754 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఓ టెస్ట్ సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన తొలి భారత కెప్టెన్‌గా చరిత్రకెక్కాడు. దాంతో ఈ సిరీస్ 2-2తో సమమైంది. తాజాగా ఈ సిరీస్ గురించి మాట్లాడిన అజయ్ జడేజా.. శుభ్‌మన్ గిల్ కంటే రవీంద్ర జడేజా మెరుగ్గా, నిలకడగా రాణించాడని కొనియాడాడు. ' రవీంద్ర జడేజా గురించి ఏం చెప్పాలి? అతను ఏం చేయగలడో అది చేశాడు. అద్భుత ప్రదర్శన కనబర్చాడు. శుభ్‌మన్ గిల్ 754 పరుగులు చేశాడు. అతను అత్యుత్తమ ప్రదర్శన కనబర్చాడని అందరూ కొనియాడుతున్నారు. జడేజా 500 ప్లస్ రన్స్ చేశాడు. కానీ శుభ్‌మన్ గిల్ కంటే నిలకడగా రాణించాడు. అతను నాలుగు ఇన్నింగ్స్‌ల్లో ఔట్ అవ్వలేదు. మరో ఎండ్‌లో అతనికి సహకారం లభించలేదు. కేవలం రెండు ఇన్నింగ్స్‌ల్లో మాత్రమే త్వరగా ఔటయ్యాడు. రవీంద్ర జడేజా ప్రదర్శనతోనే టీమిండియా ఈ సిరీస్‌ను సమం చేసుకుంది. లార్డ్స్ టెస్ట్‌లోనూ అద్భుత ప్రదర్శన కనబర్చాడు. ఆఖరి టెస్ట్‌లో మెరుగ్గా ఆడాడు.'అని అజయ్ జడేజా చెప్పుకొచ్చాడు.




# 17 ఏళ్లకే కెప్టెన్.. వరల్డ్ రికార్డు నమోదు!



టీమిండియాలో 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశి రికార్డుల గురించే ఇటీవల కాలంలో ఎక్కువగా చర్చ జరిగింది. అయితే, క్రికెట్ ప్రపంచంలో సంచలనం సృష్టించిన మరొక యువ కెప్టెన్ జాక్ వుకుసిక్ గురించి తెలుసుకుందాం. ఈ యువ క్రికెటర్ ఇంటర్నేషనల్ క్రికెట్‌లో అత్యంత పిన్న వయస్కుడైన కెప్టెన్‌గా రికార్డు సృష్టించాడు. టీనేజ్ క్రికెటర్లు అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టడం అనేది ఇప్పుడు సర్వసాధారణం. అయితే, కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టడం అనేది చాలా అరుదు. ఇప్పుడు జోక్ వుకుసిక్ అనే 17 ఏళ్ల యువ క్రికెటర్ అంతర్జాతీయ టీ20 క్రికెట్‌లో అతి చిన్న వయసులో కెప్టెన్సీ పగ్గాలు చేపట్టి ప్రపంచ రికార్డు సృష్టించాడు. జోక్ వుకుసిక్ అంతర్జాతీయ క్రికెట్‌లో కెప్టెన్సీ చేసిన అతి చిన్న వయసు ఆటగాడిగా చరిత్ర సృష్టించాడు. కేవలం 17 సంవత్సరాల 311 రోజుల వయసులో క్రొయేషియా తరపున సైప్రస్‌పై కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టి ఈ రికార్డును సాధించాడు. 2022లో ఫ్రాన్స్ కెప్టెన్ నోమాన్ అమ్జాద్ (18 ఏళ్ల 24 రోజులు) పేరిట ఉన్న రికార్డును జోక్ బద్దలు కొట్టాడు. కొద్ది రోజుల క్రితం, వైభవ్ సూర్యవంశీ అనే 14 ఏళ్ల యువ క్రికెటర్ టీ20ల్లో అతి చిన్న వయసులో సెంచరీ చేసి రికార్డు సృష్టించాడు. అదే విధంగా, జోక్ వుకుసిక్ కూడా అంతర్జాతీయ క్రికెట్‌లోనే కాదు, టీ20లలో కూడా కెప్టెన్సీ చేసిన అతి చిన్న వయసు క్రికెటర్‌గా నిలిచాడు. వైభవ్ సూర్యవంశీ చిన్న వయసులో సెంచరీ సాధిస్తే, జోక్ వుకుసిక్ చిన్న వయసులో కెప్టెన్‌గా నిలిచి రికార్డు నెలకొల్పాడు.టీ20 క్రికెట్‌లో అత్యంత చిన్న వయసులో కెప్టెన్సీ చేసిన రికార్డు గతంలో పాకిస్తాన్ ఆటగాడు తైమూర్ అలీ పేరిట ఉండేది. అతను 2009లో 17 ఏళ్ల 358 రోజుల వయసులో క్వెట్టా బియర్స్‌కు కెప్టెన్సీ చేశాడు. 16 సంవత్సరాల తర్వాత ఇప్పుడు ఆ రికార్డును జోక్ వుకుసిక్ బద్దలు కొట్టాడు. ఈ యువ క్రికెటర్ భవిష్యత్తులో కూడా ఇలాంటి అద్భుతాలు సృష్టిస్తాడని క్రికెట్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# చెన్నైకి గుడ్ బై చెప్పనున్న అశ్విన్!

2026 ఐపీఎల్ సీజన్‌కు చాలా సమయం ఉన్నప్పటికీ ట్రేడింగ్?పై రోజుకో ?చర్చ తెరపైకి వస్తుంది. ఇప్పటికే రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ సంజు శాంసన్ జట్టును వీడేందుకు నిర్ణయించుకున్నాడని రీసెంట్?గా వార్తలు రాగా, సీనియర్ ప్లేయర్లు రవిచంద్రన్ అశ్విన్ కూడా అదే బాటలో నడిచేందుకు డిసైడ్ అయినట్లు తెలుస్తోంది. తాజాగా అతడు కూడా తనను జట్టు నుంచి రిలీజ్ చేయాలని చెన్నై సూపర్ కింగ్స్? ఫ్రాంచైజీకి రిక్వెస్ట్ చేశాడనని సమాచారం. రవిచంద్రన్ అశ్విన్ తనను రిలీజ్ చేయాలని చెన్నై సూపర్ కింగ్స్ మేనేజ్?మెంట్?కు విజ్ఞప్తి చేసినట్లు సమాచారం. అయితే దీనిపై అశ్విన్ నుంచి గానీ లేదా ఫ్రాంచైజీ నుంచి గానీ, అధికారికంగా ప్రకటన రావాల్సి ఉంది. కాగా ఐపీఎల్ తొలి ఎడిషన్? నుంచి ఆడుతున్న అశ్విన్, 2008 నుంచి 2015 వరకు చెన్నైతోనే ఉన్నాడు. ఆ తర్వాత దాదాపు తొమ్మిది సీజన్లలో పంజాబ్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్, పుణె సుపర్ జెయింట్స్ తదితర జట్లకు ఆడాడు. ఇక దాదాపు పదేళ్ల తర్వాత ఈ సీజన్?లోనే అశ్విన్ చెన్నైలో చేరాడు. అశ్విన్?ను చెన్నై 2024లో జరిగిన మెగావేలంలో రూ.9.75 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసింది. 2025 సీజన్?లో 9 మ్యాచ్?లు ఆడిన అశ్విన్ 7 వికెట్లే తీసి నిరాశపర్చాడు. అయితే ఇప్పుడు చెన్నై నుంచి వెళ్లిపోయి, రాజస్థాన్ రాయల్స్‌కు ప్రాతినిధ్యం వహించాలను అనుకుంటున్నట్లు సమాచారం.అయితే అశ్విన్ వచ్చే ఏడాది ట్రేడింగ్ లేదా వేలంలోకి వెళ్లడం అనేది పూర్తిగా చెన్నై ఫ్రాంచైజీ నిర్ణయమే.



ప్రభాత
# నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..




# వార్-2..కూలీపై సర్వత్రా ఆసక్తి

## హీరోల ఎంట్రీపై ఉత్కంఠ కలిగించేలా మేకింగ్



ఎన్టీఆర్ వార్-2. రజనీకాంత్ కూలీ చిత్రాలపై ఇప్పుడు సర్వత్రా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ రెండూపోటీగా విడుదలవుతున్నాయి. సినిమా స్టార్ కాగానే హీరో కనిపించే విధానానికి చెక్ పెట్టేస్తున్నారు మేకర్స్. గతంలో ఓ స్పెషల్ సాంగ్ లేదా ఓ చిన్న ఎలివేషన్లతో హీరో ఎంట్రీ ఉండేది. కానీ ఇప్పుడు మాత్రం మినిమం అరగంట గ్యాప్ ఉండాల్సిందే. ఈ మధ్య సలార్, కల్కిలో అరగంట తర్వాతే యంగ్ రెబల్ స్టార్ దర్శన భాగ్యం లభించింది.. జస్ట్ కటౌట్ కనిపిస్తే చాలు అనుకుంటు-న్న ఫ్యాన్స్. ఈ గ్యాప్ పెద్దగా లెక్క చేయడం లేదు. ఇప్పుడు కూలీ, వార్ 2లో రజనీకాంత్, జూనియర్ ఎంట్రీ- కూడా ఇలాగే ఎ÷-లాన్ చేసినట్లు- టాక్ నడుస్తోంది. కూలీలో రజనీకాంత్ స్క్రీన్ పై కనిపించేంది మూవీ స్టార్ట్ అయిన గంట తర్వాత అన్నది బజ్ నడుస్తోంది. ఈ గంటలోనే మిగిలిన క్యారెక్టర్లన్నింటినీ చూపించబోతున్నాడట లోకేశ్ కనగరాజ్. అటు- బాలీవుడ్ ఎంట్రీకి సిద్ధమౌతున్న తారక్ కూడా -టైటిల్ కార్డ్స్ పడిన అరగంట తర్వాతే కనిపించబోతున్నాడట. వార్ 2లో హృతిక్- తారక్ ఫేస్ ఆఫ్ అండ్ సాంగ్ స్క్రీన్ తగలబడి పోతాయంటున్నారు బాలీవుడ్ క్రిటిక్స్. ఇలా హీరోలను సినిమా స్టార్టయిన అరగంటకు, గంటకు చూపించి ప్రేక్షకుడికి అ-టె-న్షన్ క్రియేట్ చేస్తున్నారు మేకర్స్. ఏదేమైనా తమ ఫేవరేట్ హీరోల కోసం ఎంత సేపైనా వెయిట్ చేసేందుకు రెడీగానే ఉన్నారు డై హార్ట్ ఫ్యాన్స్. రెండు హై ఆక్టేన్ మూవీస్ కూలీ, వార్ 2 బాక్సాఫీస్ దగ్గర బిగ్గెస్ట్ వార్‌కు రెడీ అవుతున్నాయి. రెండూ తెలుగు సినిమాలు కాదు కానీ అలా అని పొరుగు సినిమాలనీ తీసేయలేం. ఎందుకంటే ఇద్దరు టాలీవుడ్ బిగ్గెస్ట్ స్టార్ హీరోలు నాగార్జున, జూనియర్ ఎన్టీఆర్ ఈ చిత్రాల్లో భాగం కాబోతున్నారు. సో మన సినిమాలుగా రిసీవ్ చేసుకుంటున్నారు టాలీవుడ్ ఆడియన్స్. మరి ఆగస్టు 14న ఏ సినిమా హిట్ టాక్ తెచుకుంటుందో బాక్సాఫీస్ దగ్గర బ్లాక్ బస్టర్ సౌండ్ చేస్తుందో లెట్స్ వెయిట్.



## మళ్లీ లైన్‌లోకి వచ్చిన అనుపమ

టిల్లు స్క్వేర్‌తో హోమ్లీ లుక్కు నుండి మేకోవర్ అయిన అనుపమ పరమేశ్వరన్ ఈ ఏడాది డ్రాగన్‌తో ఓ మంచి శుభారంభాన్ని ఇచ్చింది. అయితే ఇటీవల వచ్చిన జానకి వి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ చెరిపేసింది. -టైటిల్ వివాదం వల్ల సరైన ప్రమోషన్లు చేయక ఏదో రిలీజ్ చేశామంటే చేశాం అని తూతూ మంత్రంగా, వ్యవహారం సాగింది. దీని వల్ల కేరళలో చాలా గ్యాప్ తర్వాత వచ్చిన ఫిల్మ్ తన కెరీర్‌కు యూజ్ కాకుండా పోయింది. ఈ రిజల్ట్ ముందే ఊహించారేమో తెలుగులో కూడా రిలీజ్ చేయాలనుకుని చివరి నిమిషంలో వెనక్కు తగ్గారు మేకర్స్. అనుపమ పరమేశ్వర్ కు ఆఫర్ల కొదవ లేదు కానీ చేసిన సినిమాలన్నీ వాయిదాల బాట పడుతున్నాయి. ఇప్పటికే తమిళ్, మలయాళంలో కంప్లీటైన లాక్ డౌన్ లాస్ట్ ఇయర్, పెట్ డి-టె-క్టివ్ ఈ ఏడాది ఫస్ట్ ఆఫ్‌లో థియేటర్లలో హాయ్ చెప్పాల్సి ఉండగా రిలీజ్ డిలే అవుతున్నాయి. టాలీవుడ ఫిల్మ్ పరదా కూడా ప్రవీణ్ కండ్రేగుల శుభం ప్రాజెక్టుపై ఫోకస్ చేయడంతో పోస్ట్ పోన్ అవుతూ ఎట్టకేలకు ఆగస్టు 22న డేట్ లాక్ చేసుకుంది. పరదా బైలింగ్వల్ మూవీగా రాబోతుంది. ఇటు- తెలుగు, అటు- మలయాళంలో రిలీజ్ చేయనున్నారు మేకర్స్. నెక్ట్స్ త్రీ మంత్స్‌లో త్రీ ఇండస్ట్రీల్లో అనుపమ సందడి చేయనుంది. పరదాతో పాటు- తమిళ పడమ్ బైసన్ రాబోతుంది. మారి సెల్వరాజ్ స్పోర్ట్ డ్రామాలో విక్రమ్ సన్ ధ్రువ్ విక్రమ్ హీరో. అక్టోబర్ 17పై ఇప్పటికే కర్చీఫ్ వేసుకుంది ఈ సినిమా. ఇదే కాకుండా బెల్లంకొండ సాయి శ్రీనివాస్ తో చేస్తున్న కిష్కిందపురి కూడా అదే నెలలో తీసుకు రానున్నారని టాక్. అనేక వాయిదాల అనంతరం బ్యాక్ టు- బ్యాక్ సినిమాలతో వస్తోంది అనుపమ.



## సుధీర్ బాబు జటాధార

'జటాధర'తో ప్రేక్షకుల్ని అలరించేందుకు సిద్ధమవుతున్నారు సుధీర్‌బాబు . ఆయన హీరోగా నటిస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రాన్ని వెంకట్ కల్యాణ్ తెరకెక్కిస్తున్నారు. ఆధ్యాత్మిక అంశాలతో ముడిపడి ఉన్న సూపర్ నేచురల్ థ్రిల్లర్‌గా రానుంది. విజువల్ ఎఫెక్ట్స్‌కు ప్రాధాన్యత ఉన్న చిత్రమిది. సోనాక్షి సిన్హా కథానాయిక. తాజాగా ఈ సినిమా టీ-జర్‌ను ప్రభాస్ విడుదల చేశారు. ఇందులో సోనాక్షి పవర్‌ఫుల్ లుక్‌లో కనిపించారు. దురాశకు, త్యాగానికి మధ్య జరిగే పోరాటాన్ని చూసేందుకు అందరూ సిద్ధంగా ఉండాలని చిత్రబృందం పేర్కొంది. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది.



## కాంతారా నుంచి కనకవతి పరిచయం

కన్నడ నటుడు రిషభ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'కాంతార చాప్టర్ -1. 2022లో రిలీజై బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచిన 'కాంతార' సినిమాకు ప్రీక్వెల్ గా ఈ సినిమా వస్తుంది. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం అక్టోబర్ 2న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ప్రమోషన్స్ షురూ చేశారు మేకర్స్. ఇందులో భాగంగా ఈ సినిమాలో నటిస్తున్న కథానాయక రుక్మిణి వసంత్‌ని పరిచయం చేశారు మేకర్స్. రుక్మిణి వసంత్ ఇందులో కనకవతిగా కనిపించబోతున్నట్లు- ప్రకటించారు. హొంబాలే ఫిల్మ్స్ పతాకంపై విజయ్ కిరంగదూర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా.. అజ్నీశ్ లోకనాథ్ సంగీతం అందిస్తున్నారు. ఇక ఈ చిత్రాన్ని కన్నడతో పాటు- తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, బెంగాలీ, ఇంగ్లీష్ భాషల్లో విడుదల చేయనున్నారు.

## అషు రెడ్డి.. చీరలో కూడా హై గ్లామర్ ట్రీట్!

ట్రెండ్ సెట్టర్‌గా నిలిచిన అషు రెడ్డి తరచూ సోషల్ మీడియా వేదికగా తన ఫోటోషూట్లతో, స్టైల్ స్టేట్మెంట్లతో అభిమానులను ఆకట్టుకుంటోంది. ఒకవైపు సినిమాలు, వెబ్ షోలు, యాంకరింగ్, మరోవైపు ఇన్‌స్టాగ్రామ్‌లో రకరకాల లుక్స్ తో ఫాలోవర్లను పెంచుకుంటోంది. ఆమె పోస్ట్ చేసే ప్రతి ఫోటో సెకండ్లలో వైరల్ అవుతూ ట్రెండింగ్ లోకి వస్తుంటుంది.

లేటెస్ట్ గా అషు రెడ్డి ఒక ట్రెడిషనల్ లుక్‌లో నెటిజన్లను మెస్మరైజ్ చేసింది. చక్కటి చీరతో క్లాసీ మేకోవర్‌లో ఫోటోషూట్ చేసింది. మెస్మరైజ్ చేసే చిరునవ్వుతో, స్మార్ట్ పోజులతో అషు ఎట్రాక్షన్ పెంచింది. మోడ్రన్ ఎలిగెన్స్‌తో పాటు సాంప్రదాయ హంగు కలిపిన ఈ లుక్స్ కి నెటిజన్లు ఫిదా అయి-ఎపోయారు. క్రీమ్ కలర్ కాంబినేషన్‌లో ఉండే ఈ చీరలోని ఫ్లోరల్ డిజైన్, లైట్ మెటీరియల్ స్టైలింగ్ అషు లుక్‌ని మరింత అందంగా చూపించింది.

ఈ ఫోటోలకి "మాయం అయింది నా మనస్సు నీ వల్ల" అంటూ క్యాప్షన్ పెట్టింది. హ్యాష్‌ట్యాగ్స్‌తో పాటు, తన ఫొటోషూట్ బృందానికి క్రెడిట్ ఇస్తూ పోస్ట్ చేసింది. ఆమెను ఫాలో అయ్యే అభిమానులు, స్నేహితులు కామెంట్స్‌లో వర్షంలా ప్రశంసలు కురిపిస్తున్నారు. "సింప్లిసిటీకి, బ్యూటీకి పర్‌ఫెక్ట్ డెఫినిషన్", "గార్జియస్", "ఫెయిరీ టేల్ లుక్" అని కామెంట్స్ వెల్లువెత్తుతున్నాయి. అషు రెడ్డి ట్రెడిషనల్ లుక్‌లోనూ ఎంత స్టన్నింగ్‌గా కనిపించగలదో మరోసారి నిరూపించుకుంది.



Printed, Published and Owned by **SHAIK FAREED,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED.** RNI NO : **TGTEL/25/A0100** Email: netisakshinews@gmail.com. Phone No: 9119949944, 966605221

# కేంద్ర ప్రభుత్వం పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

- బిజెపి మహా సంపార్క్ అభియాన్ కార్యక్రమంలో యాదీశ్
- మహేశ్వరం మండల్ బిజెపి పార్టీ అధ్యక్షులు ఆధ్వర్యంలో మహా సంపత్ అభియాన్ కార్యక్రమం

**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల బిజెపి అధ్యక్షులు టి. యాదిశ్ ఆధ్వర్యంలో... బిజెపి మహా సంపర్క్ అభియాన్ లో భాగంగా, ఇంటింటికి బిజెపి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది, యాదిశ్ మాట్లాడుతూ....కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు, ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు బస్వా పాపయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి, మహేశ్వరం మండల ఎన్నిక ల కన్వీనర్ అనంతయ్య గౌడ్, జిల్లా కార్యదర్శి అయిల్లా యాదయ్య గౌడ్, బీజేవైఎం చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ కుండే వెంకటేష్, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సుదర్శన్ యాదవ్, గిరిజన మోర్చా రాష్ట్ర నాయకులు పంతు నాయక్, దేశ్యనయక్, కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి యాదయ్య, నందిశ్వర్, బీజేవైఎం



మండల అధ్యక్షులు శ్రవణ్, మరియు రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, బీజేవైఎం నాయకులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# ఖాళీ స్థలం ఉన్న ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాలేదు



- దివ్యాంగుల కుటుంబం ఆవేదన....
- ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండి కుతుబ్

**నేటి సాక్షి,నారాయణపేట, ఆగస్టు 8 :** ఖాళీ స్థలము ఉన్నా కూడా తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాలేదని అమరచింత మునిసిపాలిటీ ఎనిమిదవ వార్డుకు చెందిన ఆలియా, కిషన్ దంపతులు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండి కుతుబ్ ఆ కుటుంబాన్ని కలిశారు. ఖాళీ స్థలం ఉంటే ఇందిరమ్మ ఇల్లు వస్తుందని దరఖాస్తు చేశామని అయినప్పటికీ తమకు ఇల్లు మంజూరు కాలేదని హాలియా దంపతులు తెలిపారు. ఈ సందర్భంగా కుతుబ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని 4000 ఆసరా పించను వికలాంగులకు 6000 ఇస్తామని ప్రకటనలు గుప్పిస్తూ ఆచరణలో మాత్రం ఇలాంటి వారికి ఇండ్లు పింఛన్లు మంజూరు చేయకపోవడం ఏంటని ప్రశ్నించారు. మున్సిపాలిటీ కేంద్రంలో అర్హులైన వారు చాలామంది ఉన్నారని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అధికారులు వార్డుల్లో తిరిగి నిజమైన లబ్ధిదారులను గుర్తించాలని ఈ విషయంలో అధికారులు పూర్తిగా విఫలమైనట్లు ఆయన ఆరోపించారు. నిజమైన లబ్ధిదారులకు ఇల్లు మంజూరు చేయకపోతే ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తావని ఆయన హెచ్చరించారు.

# ఘనంగా పండగల సాయన్న జయంతి వేడుకలు

**నేటి సాక్షి, నారాయణపేట,ఆగస్టు 8 :** బహుజన సమాజ్ పార్టీ మక్తల్ అసెంబ్లీ ఆధ్వర్యంలో పండుగల సాయన్న జయంతి ని శుక్రవారం మక్తల్ బహుజన సమజ్ పార్టీ అసెంబ్లీ అధ్యక్షుడు కె.వి నరసింహ ఆధ్వర్యంలో ముదిరాజ్ ముద్దుబిడ్డ పండుగల సాయన్న జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భహుజన సమాజ్ పార్టీ నారాయణపేట జిల్లా కార్యదర్శి బండారి చంద్రశేఖర్ రావడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బహుజన్ పార్టీ మక్తల్ అసెంబ్లీ అధ్యక్షుడు కెవి నరసింహ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మొట్టమొదటిగా ముదిరాజ్ ముద్దుబిడ్డ యుద్ధ వీరుడు బహుజన వీరుడు పేదల పక్షన నిలబడ్డ వీరుడు పండుగల సాయన్న అంటూ తెలంగాణ రాష్ట్రంలో ఇలాంటి మహనీయుల చరిత్ర కానరాకుండా తుంగలో తొక్కిన ప్రభుత్వాలు నేటికైనా పండుగల సాయన్న ముదిరాజ్ ముద్దుబిడ్డ లాంటి గొప్ప గొప్ప మహనీయుల చరిత్రలు ప్రజలకు తెలిసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అలాగే పండుగల సాయన్న జయంతులు మరియు వర్ధంతిలు ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలనిఈ సందర్భంగా అన్నారు అలాగే ముదిరాజుల ముద్దుబిడ్డ పండుగల సాయన్న చరిత్ర అనేక పాఠ్యపుస్తకాలలో కూడా చేర్చాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో



బహుజన సమాజ్ పార్టీ మొక్కల అసెంబ్లీ అధ్యక్షుడు కె వి నరసింహ బహుజన సమాజ్ పార్టీ నారాయణపేట జిల్లా కార్యదర్శి బండారి చంద్రశేఖర్ నారాయణపేట జిల్లా మైనార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అమీర్ మక్తల్ అసెంబ్లీ ఇన్చార్జ్ పాలెం వెంకటయ్య అసెంబ్లీ ఉపాధ్యక్షుడు పరుశు రాం బహుజన సమాజ్ పార్టీ మక్తల్ అసెంబ్లీ టౌన్ అధ్యక్షుడు లక్ష్మిన్ మీడియా మిత్రులు మరియు చంద్రప్ప తదితరులు పాల్గొని పండుగల సాయన్న జయంతి కార్యక్రమం విజయవంతం చేశారు.

# భక్తులకు, పేదలకు అన్నదానం తో పాటు స్వీట్లు పంపిణీ

- 1568 రోజులుగా పేదలకు అన్నదాన కార్యక్రమం..
- మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్

**నేటి సాక్షి ప్రతినిధి, వేములవాడ: ( కోక్కుల వంశీ ) :** మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1568 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజున రాజన్న ఆలయం వద్ద 150 మంది పేదలకు భక్తులకు అన్నార్తులకు అన్నదానం తో పాటు స్వీట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ తెలిపారు. శుక్రవారం అన్నదాతలుగా మోటూరి శ్రీనివాస్ భాగ్యలక్ష్మి దంపతులు, మోటూరి అశ్విన్ రితిక దంపతులు, అనూష సంతోష్ దంపతులు, చిన్నారులు ఆశ్రిత, హన్సిక, సుహాస్ గార్లు, చల్లా సత్తయ్య మణెమ్మ దంపతులు శాశ్వత దాతలుగా జువ్వాడి వెంకటేశ్వరరావు స్నేహలత దంపతులు, ప్రతాప స్వప్న సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ



శరత్ చంద్ర దంపతులు, శిరీష సాయిచంద్ర దంపతులు, శర్వాణి రవిచంద్ర దంపతులు, హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయికృష్ణ ఉన్నారని, ఒక్క పూటైనా పేదలకు భోజనం అందించ డానికి సహకారం అందించే దాతలు ట్రస్టు సభ్యులను గాని 9246939388 నంబరుకు గాని సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్, డాక్టర్. బెజ్జంకి రవీందర్,మహమ్మద్ అబ్దుల్ రఫీక్, పాత సంతోష్, నంది సాయి కుమార్, చల్లా సత్తయ్య, పసుల శ్రీనివాస్, సగ్గు రాహుల్, మోటూరి శ్రీనివాస్, తాటికొండ పవన్, గంప రాజేందర్, గంప రవి, పిట్టల రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సోదర-సోదరీమణుల అనుబంధానికి ప్రతీక రాఖీ పౌర్ణమి



**నేటి సాక్షి, జగిత్యాల :** సోదర సోదరీమణుల అనుబంధానికి ప్రతీక రాఖీ పండగ అని ప్రిన్సిపల్ స్వప్న తెలిపారు. జగిత్యాల మండల కేంద్రంలోని మిషన్ కాంపౌండ్ లో గల స్లేట్ హైస్కూల్లో శుక్రవారం నాడు రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు ఈ వేడుకల్లో విద్యార్థిని విద్యార్థులు రాఖీ కట్టుకొని మీకు మేము రక్ష మాకు మీరు రక్ష మనమంతా దేశానికి ధర్మానికి రక్షా అని నినాదాలు చేశారు. తదనంతరం పాఠశాల ప్రిన్సిపల్ స్వప్న మాట్లాడుతూ రాఖీ పండుగ నేపథ్యం, ప్రాముఖ్యత, సోదర సోదరీమణుల ఆప్యాయత అనురాగాల గురించి విద్యార్థులకు తెలియజేశారు. శ్రావణ మాసంలో పౌర్ణమి నాడు వచ్చే ఈ పండగ ఎంతో నేపథ్యం కలిగి ఉంది. దేవతలకు రాజు అయిన ఇంద్రుడు రాక్షసుల పైన యుద్ధం గెలవడానికి దేవాను దేవతలకు రాఖీ కట్టి నేనున్నాను అనే భరోసా కల్పించారని చివరికి ధర్మమే గెలుస్తుంది అని విద్యార్థిని విద్యార్థులకు రక్షాబంధన్ పండగ ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ కు మద్దతు గా తరలి వెళ్లిన నాయకులు




**నేటి సాక్షి, గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్) :** ఫోన్ టాపింగ్ పై సిట్ విచారణలో భాగంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ హైదరాబాదులోని దిల్కుషా గెస్ట్ హౌస్ కు విచారణకు హాజరైన సందర్భంగా ఆయన కు మద్దతుగా గన్నేరువరం మండల బిజెపి అధ్యక్షుడు తిప్పర్తి నికేష్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు హైదరాబాద్ తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ ,ఎలేటి చంద్రారెడ్డి, పుల్లెల రాము ,విలాసాగరం రామచంద్రం, పంబాల రాజశేఖర్, బండి తిరుపతి, అటికం రామచంద్రం, కాంతాల రాజిరెడ్డి , కొంకటి సాయి గణేష్ , సాయి దీపు , శేఖర్ రెడ్డి, కూన ప్రశాంత్, బద్దం సన్నీ రెడ్డి, నూనె రాజేందర్రెడ్డి, సుంకరి శ్రీను, వడ్ల తేజ ,తదితరులు తరలి వెళ్లారు.

# సత్యలక్ష్మి మాత అమ్మవారికి ప్రత్యేక పూజలు



**నేటి సాక్షి, గన్నేరువరం, ( బుర్ర అంజయ్య గౌడ్:** గన్నేరువరం మండల కేంద్రంలో రోషిని కాలనీలో శ్రావణ శుక్రవారం రోజున స్వయంభు శ్రీ సత్యలక్ష్మి మాత గుడిలో ఉదయం నుండి భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి ఓడి బియ్యం పోసి మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గిరిజన హక్కుల దినోత్సవాన్ని జయప్రదం చేయండి

- ఆగస్టు 12 ప్రపంచ గిరిజన హక్కుల దినోత్సవాన్ని జయప్రదం చేయండి
- తెలంగాణ గిరిజన సంఘం విజ్ఞప్తి



**నేటి సాక్షి, హనుమకొండ జిల్లా ఆగస్టు 8 న్యూస్ :** తెలంగాణ గిరిజన సంఘం విజ్ఞప్తి ఐక్యరాజ్యసమితి పిలుపులో భాగంగా ఆగస్టు 9 న గిరిజన తెగలు తమ హక్కుల కోసం ప్రపంచ గిరిజన దినోత్సవాన్ని జరుపుకోవాలని పిలుపునిచ్చింది. అందులో భాగంగా తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో తండాలు, మండల కేంద్రాల్లో ఆగస్టు 9 నుండి 13 వరకు జరుగుతున్న జెండా ఆవిష్కరణలు, ప్రదర్శనల్లో గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ గిరిజన సంఘం హనంకొండ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పల్లకొండ శ్రీకాంత్, వి వీరన్న నాయక్ లు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి వి.వీరన్న నాయక్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా గిరిజన తెగల ఉనికి ప్రమాదంలో పడుతోందని, వారికి ఉన్న హక్కులు క్రమంగా కోల్పోతూ కోట్లాదిమంది నిరాశ్రయులుగా మారుతున్న తరుణంలో గిరిజన హక్కులను కాపాడుకునేందుకు ప్రభుత్వాలు, గిరిజన హక్కుల సంఘాలు పూనుకోవాలని 1994 లో ఐక్యరాజ్యసమితి తీర్మానించింది. ఆగస్టు 9న ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అన్ని రకాల గిరిజన తెగలు ప్రపంచ హక్కుల దినంగా జరుపుకోవాలని పిలుపునిచ్చి. తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం ఈ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తున్న కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం లేదని తెలిపారు. రాజ్యాంగంలోని గిరిజన హక్కులను కాపాడుకుందాం, అడవులు, భూముల నుండి గిరిజనులను గెంటివేయడాన్ని ఆపాలి, గిరిజనులకు ఇచ్చిన హామీల అమలుకై పోరాడుదాం అనే నినాదాలతో ప్రపంచ ఆదివాసి గిరిజన హక్కుల దినోత్సవాన్ని జరుపుతున్నట్లు తెలిపారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి రాజ్యాంగంలో గిరిజనులకు కల్పించిన హక్కులు, చట్టాలను గతంలో ఎన్నడులేని విధంగా కాలరాసే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. అడవులు, అటవీ సంపదను కార్పొరేట్లకు కట్టపెట్టేందుకు గిరిజన హక్కులను కాలరాస్తూ నూతన అటవీ సంరక్షణ చట్టం 2023ను ఆమోదించిందన్నారు. దీనివలన దేశంలో కోట్లాదిమంది గిరిజనులు అడవుల నుండి గెంటి వేయబడి నిరాశ్రయులుగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇతర మతాల ప్రభావం వలనా తరతరాలుగా గిరిజను కాపాడుకుంటూ వస్తున్న సంస్కృతి, భాష, ప్రకృతి ఆరాధనా వంటి ఆచారాలు కనుమరుగవుతున్నాయని అన్నారు. గిరిజన తెగల ఉనికిని కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం 2027లో చేపట్టబోయే జనాభా లెక్కల మతం కాలంలో షెడ్యూల్ ట్రైబ్ విశ్వాసాలు లేక ప్రకృతి ఆరాధికులు అనే ప్రత్యేక కాలాన్ని పొందుపరచాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా గిరిజనులకు ఇచ్చిన 16 రకాల వాగ్దానాలను తక్షణం అమలు చేసేందుకు తక్షణం కార్యాచరణ ప్రకటించాలన్నారు. ఇచ్చిన వాగ్దానాల్లో ఒక్కటి కూడా అమలు చేయకుండా కాలయాపన చేస్తూ గిరిజనులను మోసం చేస్తుందని విమర్శించారు. సామాజిక న్యాయాన్ని అమలు చేస్తున్నామని గొప్పలు చెపుతున్న ప్రభుత్వం ఇప్పటివరకు గిరిజన శాఖకు గిరిజన మంత్రిని నియమించలేదని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న గిరిజన వ్యతిరేక విధానాలపై రాబోయే కాలంలో పోరాడేందుకు గిరిజనులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు. సిద్దు లాలూ డీజే లాలూ తిరుపతి రమేష్ వీరన్న శారదా నముకు లలిత జిల్లా కార్యదర్శి వాంకుడోత్ వీరన్న నాయక్ తెలంగాణ గిరిజన సంఘం తదితరులు పాల్గొన్నారు

# గోపన్ పల్లిలో వైభవంగా వరలక్ష్మీ వ్రత వేడుకలు



**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 8 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని గోపన్ పల్లి లో శుక్రవారం వరలక్ష్మీ వ్రత వేడుక పూజా కార్యక్రమాన్ని భక్తుశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రముఖ పురోహితుడు మఠం సూగయ్య స్వామి ఇంట్లో ఈ వరలక్ష్మీ వ్రతం పూజా కార్యక్రమాన్ని శాస్త్రుత్తంగా నిర్వహించారు. శ్రావణమాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం రోజున ఈ వ్రతం వేడుక పూజ చేస్తారు. అందులో భాగంగానే సర్వమంగళ సంప్రాప్తి, సకలాభీష్ట సిద్ధి కలుగుతుందన్న ఉద్దేశంతో ఈ పూజా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సూగయ్య స్వామి తెలిపారు. అంతేకాకుండా ఈ పూజ వల్ల వరలక్ష్మీ అమ్మవారి సంపూర్ణ అనుగ్రహం లభిస్తుందన్నారు. ముత్తైదువులు ఈ వ్రతం పూజా కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం చేయడం వల్ల వారు నిత్య సుమంగళీగా వర్ధిల్లుతారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా వరలక్ష్మీ వ్రత వేడుక పూజా కార్యక్రమాన్ని పురస్కరించుకొని సంకల్పం, కలశపూజ, మహాగణపతి పూజ, సూక్తంతో లక్ష్మీ పూజ, లక్ష్మీ అష్టోత్తర శతనామావళి మరియు నైవేద్యములు, మహా మంగళ హారతి తదితర పూజా కార్యక్రమాలను పూజారి మఠం సురేష్ స్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

# ఉపాధ్యాయుల భర్తీతో పాటు పాఠ్య పుస్తకాలను అందజేయాలి

- బెంగాలీ పాఠశాలలో ఉపాధ్యాయుల భర్తీతో పాటు పాఠ్య పుస్తకాలను ప్రభుత్వం అందజేయాలి



**నేటి సాక్షి కొమురం భీమ్ ఆసిఫాబాద్ ప్రతినిధి ఆగస్టు 8** :కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్నగర్ మండలంలో పి.ఆర్.టి.యూ కాగజ్ నగర్ అర్బన్ అధ్యక్షుడు రతన్ గైన్ ఓ ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ఉన్న ఎకైక పాఠశాల అయిన బెంగాలీ పాఠశాలలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్ ను కలిసి పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించినట్లు తెలిపారు. గత పది సంవత్సరాలుగా తమ ప్రాంతంలో ఉన్న బెంగాలీ పాఠశాల మంజూరుకు ప్రయత్నించగా 2023లో పాఠశాల మంజూరు చేసారని కానీ కేవలం గణితం మరియు ఈ.వి.ఎస్ మధ్యమాలకు సంబంధించిన పాఠ్యపుస్తకాలు మాత్రమే పంపిణీ చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం స్పందించి పూర్తి స్థాయి సబ్జెక్టులకు చెందిన పాఠ్యపుస్తకాలు మంజూరు చేసినట్లయితే బెంగాలీ ప్రాంత విద్యార్థులు తమ మాతృభాష పాఠశాలలో చదువుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ మేరకు వినతిపత్రం స్వీకరించిన అనంతరం ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకు వెళ్లి త్వరలోనే పరిష్కారానికి కృషి చేయనున్నట్లు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సభ్యసాచి ఘోష్ హామీ ఇచ్చినట్టు తెలిపారు.

# విగ్రహాం ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



**నేటి సాక్షి,నారాయణపేట, ఆగస్టు 8 :**రుద్ర సముద్రం గ్రామంలో అంబేద్కర్ గారి విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను వెంటనే అరెస్ట్ చేయాలని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కొక్కు శంకర్, ప్రధాన కార్యదర్శి కొండన్ భరత్ మాట్లాడుతూ నారాయణపేట జిల్లా లో ని మక్తల్ మండలంలో ని రుద్రసముద్రం గ్రామంలో నిన్న రాత్రి కరెంట్ లేని సమయంలో గుర్తు తెలియని దుండగులు మనభారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహాన్ని ధ్వంసం చేయడం జరిగింది. దళిత వ్యతిరేక శక్తుల దాడిలో అంబేద్కర్ గారి చూపుడు వేలును విరగొట్టడం, మొహం, తల మీద చెప్పులతో కొట్టి రాక్షస ఆనందాన్ని పొందిన దుండగులు. ఇదే రుద్ర సముద్రం గ్రామంలో అంబేద్కర్ గారి విగ్రహాన్ని ఈ విధంగా ధ్వంసం చేయడం ఇది రెండవసారి ఈ విధంగా అంబేద్కర్ గారి విగ్రహాన్ని గుర్తుతెలియని దుండగులు మొదటిసారి ధ్వంసం చేసినప్పుడు ఆ గ్రామానికి చెందిన అంబేద్కర్ యువజన సంఘం, నాయకులు మక్తల్ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇచ్చినప్పటికీ కూడా అధికారులు అక్కడ ఎలాంటి రక్షణ చర్యలను చేపట్టక పోవడం, కనీసం రక్షణగా సీసీ కెమెరాలన కూడా ఏర్పాటు చేయకపోవడం వల్లనే మరోసారి యదేచ్ఛగా భారతరత్న డాక్టర్ అంబేద్కర్ గారి విగ్రహాన్ని ధ్వంసం చేశారు. ఇప్పటికైనా పోలీస్ అధికారులు తక్షణమే డా.బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను గుర్తించి, అరెస్టు చేసి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని ధ్వస్సం అయిన అంబేద్కర్ గారి విగ్రహం యొక్క చూపుడు వేలును సరి చేయాలని లేని పక్షంలో జిల్లా మొత్తం పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయడానికి అయిన వెనుకాడబోమని హెచ్చరిస్తున్నం. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కొక్కు నర్సింహ, మాజీ అధ్యక్షుడు హనుమంతు, సామాజిక కార్యకర్త నారాయణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్టాపనలో దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్



**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 8 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం కౌకుంట్ల మండలం తిరుమలపూర్ లో శుక్రవారం జరిగిన శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి హాజరైన ఎమ్మెల్యేను గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికి శాలువాలు కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాపతినిధులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలు



**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 8 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శ్రావణమాసం మూడవ శుక్రవారం సందర్భంగా సామూహిక వరలక్ష్మి వ్రత పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడాది దేవాలయంలో శ్రావణమాసం లోని ప్రతి శుక్రవారం అమ్మవారికి పలు పూజా కార్యక్రమాలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అలాగే భాగంగానే వరలక్ష్మి వ్రత పూజా కార్యక్రమాలను కూడా నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈ వరలక్ష్మి వ్రత పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో, సాంప్రదాయ రీతిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం అర్చకుడు తరిమల హరిశంకర శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని రకరకాల పూలతో, వివిధ ఆభరణాలతో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేసి ఈ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన గిర్దవార్లకు ఘనంగా సన్మానం



**నేటి సాక్షి, గన్నేరువరం,(బుర్ర అంజయ్య గౌడ్) :** గన్నేరువరం మండలం తహశీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న గిర్దవార్లు రజనీకాంత్ రెడ్డి, రఘు ఇతర మండలాలకు బదిలీ పై వెళ్లారు. కాగా వారి స్థానంలో గంగాదర మండలం నుండి గిర్దవరి కె.ప్రవీణ్, చొప్పదండి మండలం నుండి టి.త్రిపాల్ సింగ్ బదిలీ పై వచ్చి గన్నేరువరం తహశీల్దార్ కార్యాలయంలో జైన్ అయ్యారు వారికి ఈ సందర్భంగా రేవేన్యూ అధికారులు, రేషన్ డీలర్లు ఘనస్వాగతం పలికారు. రేషన్ సంఘం అధ్యక్షుడు బోడ ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో రేషన్ డీలర్లు శాలవాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నరేందర్, డిప్యూటీ తహశీల్దార్ ప్రణీత్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనాథ్, జూనియర్ అసిస్టెంట్ చంద్రారెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

## వరలక్ష్మి వ్రత శుభాకాంక్షలు

**పేట ఎమ్మెల్యే చిట్టెం పర్నికా రెడ్డి**



**నేటి సాక్షి,నారాయణపేట, ఆగస్టు 8 :** వరలక్ష్మి అమ్మవారు చల్లగా దీవించాలని నారాయణ పేట్ ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి కోరారు..ప్రతి ఏడాది శ్రావణ మాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం రోజు ఈ వ్రత వేడుకను భక్తి శ్రద్ధలతో జరుపుకోవడం ఎంతో సంతోషకరమైన విషయమని అన్నారు. వ్రతం అనేది శ్రేయస్సు మరియు సంపద దేవత అయిన లక్ష్మీ దేవతను దీవించే ఒక పండుగ అని అన్నారు. ప్రధానంగా దక్షిణ భారత దేశంలో వివాహిత మహిళలు ఈ వ్రతాన్ని శ్రావణమాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం రోజు ఆచరిస్తారన్నారు.

# బండి సంజయ్‌కు మద్దతుగా బీజేపీ శక్తి ప్రదర్శన

- కేసీఆర్ - కేటీఆర్ ఫోన్ టాపింగ్ బాగోతం బహిర్గతం
- భాగ్యనగరంలో బీజేపీ గర్జన..
- సిట్ విచారణకు ఆధారాలు సిద్ధం..
- జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు సంటి మహేష్



**నేటి సాక్షి ప్రతినిధి, వేములవాడ: ( కోక్కుల వంశీ ) :** తెలంగాణ సమాజం సిగ్గుపడేలా అనేక మంది నాయకులు, సామాన్యుల ఫోన్ కాల్స్‌ను టాపింగ్ చేయించి రాక్షసానందం పొందిన తండ్రీ - కొడుకులు కేసీఆర్, కేటీఆర్‌ల బాగోతాన్ని ఆధారాలతో సహా సిట్ విచారణ కమిటీకి అందించేందుకు నేతలు హైదరాబాద్ తరలి వెళ్ళామని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు సంటి మహేష్ తెలిపారు. కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌కు సంఘీభావం ప్రకటించేందుకు రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ కార్యకర్తలు భారీ సంఖ్యలో భాగ్యనగరంలో చేరారు. ఫోన్ టాపింగ్ వ్యవహారంపై సత్యాన్ని వెలికితీయాలనే సంకల్పంతో బీజేపీ శక్తి ప్రదర్శనగా ఈ తరలివచ్చిన నేతలు బహిరంగంగా ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి మహంకాళి శీను, పట్టణ కార్యదర్శి చిక్కుడు మల్లేశం, బుర్ర విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ గృహాలను సకాలంలో నిర్మించుకోండి



## రాష్ట్ర ఉత్తమ సర్పంచ్ అవార్డు గ్రహీత పర్వతగిరి రాజు

**నేటి సాక్షి ఆత్మకూర్ :** రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ గృహాలను లబ్ధిదారులు వెంటనే నిర్మించుకోవాలని రాష్ట్ర ఉత్తమ సర్పంచ్ అవార్డు గ్రహీత పర్వతగిరి రాజు పిలుపునిచ్చారు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మెరకు ఆత్మకూర్ పిఏసిఎస్ మాజీ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్ తో కలిసి ఆత్మకూర్ మండలం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళకు భూమి పూజ కార్యక్రమం, ఆత్మకూర్ గ్రామంలో నీ ఇందిరమ్మ లబ్ధిదారులైన కొలగాని మమత నూతన ఇండ్ల నిర్మాణ పనులను పాల్గొని కొబ్బరి కాయ కొట్టి ఇందిరమ్మ ఇళ్లకు నూతన నిర్మాణ పనులు ప్రారంభించినారు ఈ కార్యక్రమం లో ఆత్మకూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బయ్యా కుమారస్వామి మండల్ వర్కింగ్ అధ్యక్షుడు పరికిరాల వాసు ప్యాక్స్ డైరెక్టర్ రేవూరి జయపాల్ రెడ్డి ఆత్మకూరు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తనుగుల సందీప్ మైనారిటీ అధ్యక్షుడు ఎండి ఖాజా గ్రామ ప్రధాన కార్యదర్శి అలువాల రవి కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్ తజ్జోద్దీన్ హౌస్‌బుజ్‌గూర్ యువ నాయకులు సయ్యద్ కరీం ఇందిరమ్మ కమిటీ సభ్యులు నాయకులు పాల్గొన్నారు,

# మహా ధర్నా ను జయప్రదం చేయండి

## టీఎస్ యుటిఎఫ్



**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 8 :** ఉపాధ్యాయ, ఉద్యోగ సమస్యలు పరిష్కారం కోసం మూడు దశల పోరాటంలో భాగంగా యు పి ఎస్ సి ఆధ్వర్యంలో హైదరాబాద్ లో ఈనెల 23న జరిగే మహా ధర్నాను జయప్రదం చేయాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం. వేణుగోపాల్,దేవరకద్ర మండల అధ్యక్షుడు కె. శంకర్ కోరారు. టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో మండలంలోని పీఎస్ బస్వాయిపల్లి, జెడ్ పి హెచ్ ఎస్ బస్వాయిపల్లి, యుపిఎస్ జీనుగురాల, జడ్.పి.హెచ్.ఎస్ దోకుర్, జడ్.పి.హెచ్.ఎస్ గోపనపల్లి లతో పాటు వివిధ పాఠశాలలను వారు సందర్శించి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం మూడవ దశ పోరాటమైన హైదరాబాద్ లో జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు అజయ్, వేణుగోపాల్ ,మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శంకర్, కృష్ణయ్య, మండల కోశాధికారి రవీంద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల శ్రేయస్సే నాందిగా సుప్రీంకోర్టు సంచలన తీర్పు

**నేటిసాక్షి ప్రతినిధి చందుర్తి (సతీష్):** కొఠారి కమిషన్ అధ్యయనం ప్రకారంగా (1964-66) దేశ భవిష్యత్తు పాఠశాలలో రూపుదిద్దుకుంటుంది. కుటుంబం మరియు పాఠశాలలు పిల్లల్ని, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా రూపొందించడంలో ప్రముఖ పాత్ర వహిస్తారు. ఇది ఒక సామాజిక మరియు సాంఘీకీకరణ ప్రక్రియ, మారుతున్న సామాజిక నేపథ్యంలో మరియు ఆధునిక విద్యావిధాన పద్ధతులలో తల్లిదండ్రులు ఉపాధ్యాయులు తమ వంతు పాత్ర పిల్లల ఉజ్వల భవిష్యత్తుకై పోషిస్తారు .ప్రస్తుత పరిస్థితులలో విద్యా అనునది.వ్యక్తిగత మరియు సామాజిక శ్రేయస్సుకు అత్యవశ్యకం. ఈనాడు విద్యార్థులు విభిన్నమైన సబ్జెక్టులను వాటికి సంబంధించిన విషయ అవగాహన పెంచుకునేందుకు తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు చేస్తున్న కృషి అభినందనీయమైనది ,కానీ కొన్ని ప్రత్యేక కారణాల దృష్ట్యా విద్యార్థులు తమ వంతు అభ్యాసన విధిని పూర్తి చేయలేకపోతున్నారు. అందుకు మనం అనేక కారణాలను గుర్తించవచ్చు ఇందులో భాగంగా విద్యార్థుల మానసిక/ ప్రజ్ఞ స్థాయి ఇంటలిజెంట్ క్వాసెంట్ INTELLIGENT QUOTIENT సబ్జెక్టు పై ఇష్టం లేకపోవడం మితిమీరిన లేదా శక్తికి మించిన అభ్యసన పని భారం (హెూంవర్క్, వర్క్ బుక్, అసైన్మెంట్స్ )మొదలగునవి.పుస్తకాలు మితిమీరిన బరువు భారము మోత ఇంట్లో తల్లిదండ్రుల యొక్క సహాయ సహకారములు చాలినంతగా లేకపోవడం- ఎందుకనగా తల్లిదండ్రుల యొక్క నిరక్షరాస్యత మొదలగునవి విద్యార్థి ఉపాధ్యాయుని మధ్య సఖ్యత తీరు ఇతర విద్యార్థులతో పోల్చడం,పొంతన పరచడం చివరగా ఆత్మా న్యూణత భావం పెరగడం పై విషయా లన్నింటినీ క్రితం విద్యా కమిటీలు పరిగణ లోకి తీసుకొని సలహాలు సూచించిన కానీ ఆర్థిక కారణాల దృష్ట్యా పాఠశాల వ్యవస్థ మరియు నిర్వహణలో చాలినంతగా అభివృద్ధి జరగలేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్లో విద్యా విషయమై కమిటీలు సూచించిన ప్రకారంగా బడ్జెట్ ను కేటాయిస్తే పరిస్థితులు మెరుగవుతాయి. తల్లిదండ్రుల ఆశయాలు కోరికలు పిల్లలపై దినదిన ప్రవర్తమానమవ్వడం వల్ల మరియు పాఠశాల యాజమాన్యం కూడా పిల్లల ఫలితాలు ఉత్కృష్టంగా ఉండాలని ఆశించడం వల్ల మరియు తోటి పిల్లలతో పోల్చడం వల్ల విద్యార్థులు ఆందోళనకు గురై అనుకున్న ఫలితాలు సాధించలేని తరుణంలో ఆత్మహత్యకు పాల్పడడం అత్యంత శోచనీయం.పై విషయాన్ని కేంద్ర అత్యున్నత న్యాయస్థానం పరిగణించి దేశస్థాయిలో పాఠశాలలలో/ కళాశాలలలో మానసిక కౌన్సిలర్లను నియమించాలి మరియు ప్రతి వంద మంది విద్యార్థులకి ఒక కౌన్సిలర్ ఉండేట్టుగా విధివిధానాలు రూపొందించి నియామకాలు జరపాలని తత్సంబంధిత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను సూచించడం జరిగింది. స్కూల్ సోషల్ వర్క్ అభివృద్ధి చెందిన దేశాలలో ఒక వృత్తిగా గుర్తింపబడి పాఠశాలలో స్కూల్ సోషల్ వర్కర్స్ ని నియమించడం జరిగింది ఉదాహరణలుగా అమెరికా బ్రిటన్ లాంటి దేశాలను తీసుకోవచ్చు మొట్టమొదటిసారి భారతదేశ చరిత్రలో అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు విద్యార్థుల శ్రేయస్సుకై ,భవితకై కౌన్సిలర్లను నియమించాలని సూచించడం ద్వారా ప్రొఫెషనల్ స్కూల్స్ సోషల్ వర్కర్స్ యొక్క ఔనత్యాన్ని అవసరాన్ని, గుర్తించడం జరిగిందని చెప్పవచ్చు . 1936 నుండి భారత దేశంలో ప్రొఫెషనల్ సోషల్ వర్కర్స్ ని తయారుచేసి విభిన్న విభాగాలలో ముఖ్యంగా మెడికల్ సైకియాట్రి, ఇండస్ట్రీ ,ఫ్యామిలీ చైల్డ్ వెల్ఫేర్ మరియు కమ్యూనిటీ డెవలప్మెంట్స్ మొదలగు విభాగాలలో బిఎస్డబ్ల్యూ / ఎమ్మెస్ డబ్ల్యూ కోర్సుల్లో ఉత్తీర్ణులైన వారిని నియమించడం జరిగింది .సోషల్ వర్క్ కోర్సులో భాగంగా స్కూల్ సోషల్ వర్క్ ఒక స్పెషలైజేషన్ గా గుర్తించబడింది. స్కూల్ సోషల్ వర్క్ మరియు కౌన్సిలర్లను తమ యొక్క నైపుణ్యాలును పద్ధతులను వినియోగించి విద్యార్థుల ఉన్నతికి దోహదపడేందుకు స్కూల్ యాజమాన్యం ,తరగతి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు ఇతర సహచర విద్యార్థులతో ఇంటర్వ్యూ ల ద్వారా సంప్రదించి విద్యార్థుల మానసిక ధైర్యాన్ని పెంచుతూ వారి ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు రెమిడీయల్ పద్ధతులను సూచిస్తారు. విద్యార్థి సామాజిక ఆర్థిక పరిస్థితులను అంచనా వేయడానికి ప్రొఫెషనల్ సోషల్ వర్కర్లు హెూమ్ విజిట్స్ నిర్వహిస్తారు. ఈ విధంగా స్కూల్ సోషల్ వర్కర్స్ కౌన్సిలర్లు ఒక స్నేహితుడిగా , ఒక మార్గదర్శకుడిగా, ఒక ప్రేరకుడిగా విద్యార్థులకు ఎడ్యుకేషనల్ కౌన్సిలింగ్ నిర్వహిస్తారు తద్వారా విద్యార్థులు పరిపూర్ణమైన ఆశావాహ దృక్పథంతో ,నమ్మకంతో సామర్థ్యంతో వారు అనుకున్న ఉద్దేశాలను సాధించేందుకు అడుగులేస్తారు అందుకని అత్యున్నత న్యాయస్థానం యొక్క తీర్పును శిరసావహిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థి మరియు దేశ మనుగడను దృష్టిలో ఉంచుకొని తక్షణమే పాఠశాల/ కళాశాలలో ప్రొఫెషనల్ సోషల్ వర్కర్లను కౌన్సిలర్లుగా నియమిస్తూ తక్షణమే చర్యలు చేపట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా వుంది.

**( ఈ వ్యాసకర్త ఒక సామాజిక కార్యకర్త మరియు సోషల్ వర్క్ లో మాస్టర్స్ డిగ్రీని కాకతీయ యూనివర్సిటీ లో పూర్తి చేయడం జరిగింది ) ఈ వ్యాసంలో ప్రస్తావించిన విషయాలు వ్యాసకర్త యొక్క అనుభవ పూర్వకమైన స్వీయ సంకలనాలు.**

**గమనిక: కళాశాలను కూడా స్కూల్ గా వ్యవహరించే సంప్రదాయం వేరే దేశాలలో ఉంది ఉదాహరణకు : స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ మొదలగునవి. వ్యాసకర్త : తిరుపతి నాయక్ కాకతీయ యూనివర్సిటీ, 8074787481**



# ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 8 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని కురుమూర్తి దేవస్థానం వద్ద కొనసాగుతున్న ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ పనులను శుక్రవారం దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) పరిశీలించారు. చిన్నచింతకుంట మండలంలోని కురుమూర్తి దేవస్థానం వద్ద ఘాట్ రోడ్డు తో కూడిన ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ పనులు గత కొన్ని రోజులుగా ముమ్మరంగా కొనసాగుతున్నాయి. దీంతో పనుల పురోగతిని తెలుసుకోవడానికి స్థానిక నాయకులతో కలిసి జరుగుతున్న పనులను దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ తల్లికి మందడి సరోజ్ రెడ్డి పూజలు



**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 8 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం తిరుమలపూర్ లో శుక్రవారం పోచమ్మ తల్లి అమ్మవారిని దేవరకద్ర నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు మందడి సరోజ్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న ఆయన ఈ పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి నిర్వహించిన ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు తదితర పూజా కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. పూజా కార్యక్రమానికి హాజరైన మందడి సరోజ్ రెడ్డికి గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ రాధాకృష్ణరెడ్డి లతో పాటు మండల నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ధర్నాకు సంఘీభావం తెలిపిన ఉప్పల్ కాంగ్రెస్ శ్రేణులు

## ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి



**నేటి సాక్షి ఉప్పల్, ఆగస్టు 8 :** తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం ఢిల్లీలో నిర్వహించిన మహా ధర్నా లో ఉద్యమానికి మద్దతుగా వెళ్లిన మాజీ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి, ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడ్డం రవికుమార్, జన్నంపల్లి వెంకటేశ్వర రెడ్డి, బోరంపేట కృష్ణ తదితరులు ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మహాధర్న వేదికపై కలిసి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు కేంద్రంపై ఒత్తిడి తేవడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన నిరసన కార్యక్రమాలకు తమ సంపూర్ణ మద్దతు తెలిపేందుకు ఢిల్లీకి వచ్చామని తెలిపారు. ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అగ్రనాయకులు పాల్గొన్న ఉద్యమం విజయవంతమైందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధించే వరకు అన్ని విధాల కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నేతలకు హామీ ఇచ్చారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
12
శనివారం
9 ఆగస్టు 2025

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే జీఎంఆర్



**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 8 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం కేంద్రంలోని దేవరకద్ర మండలంలో ని ఆయా గ్రామాలలో మృతి చెందిన మృతుల కుటుంబాలను శుక్రవారం దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) పరామర్శించారు. ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొండ గోవర్ధన్ రెడ్డి తల్లి కొండ సత్యమ్మ మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే దేవరకద్ర కు వచ్చి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కొండ గోవర్ధన్ రెడ్డిని అన్ని విషయాలు అడిగి తెలుసుకున్నారు. సత్యమ్మ భౌతిక కాయంపై పూలమాలవేసి నివాళులర్పించారు. అలాగే దేవరకద్ర మండలం బస్వాయిపల్లిలో మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త శేఖర్ కుటుంబ సభ్యులను కూడా ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి పరామర్శించారు. మృతుడి కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మృతుడి పార్టీవ దేహం పై పూలమాలవేసి ఎమ్మెల్యే నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, య-ువకులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో ఎద్దు మృతి



**నేటి సాక్షి,నారాయణపేట, ఆగస్టు 8 :** నారాయణపేట జిల్లాలోని మక్తల్ మండలం మాదన్పల్లి గ్రామానికి చెందిన రైతు జి.రాములుకు సంబంధించిన ఎద్దు ఎలిగండ్ల శివారులోని లీజుకు తీసుకున్న మామిడి తోటలో ఆయనకు సంబంధించిన సుమారు రూ,12 వేలు విలువచేసే ఎద్దు ప్రమాదవశాత్తు తోటలోని ట్రాన్స్ఫార్మర్ కు ఉన్న విద్యుత్ వైర్లు తగిలి చనిపోయింది.విద్యుత్ శాఖ అధికారుల స్పందించి రైతుకు నష్టపరిహారం ఇప్పించాలని రైతు కోరుతున్నారు.

## డ్రైనేజీ పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ శాంతి శేఖర్



**నేటి సాక్షి ఉప్పల్ ఆగస్టు 8 :**ఐదు లక్షల రూపాయల వ్యయంతో స్నేహపురి కాలనీ లో జరుగుతున్న భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ పర్యవేక్షించడం జరిగింది చాలా కాలంగా ఉన్న సమస్యను పరిష్కరిస్తున్నందుకు కాలనీవాసులు కార్పొరేటర్కు కృతజ్ఞతలు తెలియజేశారు డ్రైనేజీ నిర్మాణం తరువాత సిమెంటు రోడ్డు వేయాలని కోరడం జరిగింది దానికి కార్పొరేటర్ ప్రతిపాదనలు పంపడం జరిగిందని తొందర్లోనే నిధులు మంజూరు చేయించి రోడ్లు కూడా వేయిస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో డాక్టర్ కే జే ఎన్ రెడ్డి భూపాల్ రెడ్డి వెంకటస్వామి భూమయ్యబి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ సీవరేజ్ సూపర్వైజర్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## వరలక్ష్మి వ్రత శుభాకాంక్షలు

**మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ**
**మహిళా అధ్యక్షురాలు సమతా ప్రకాష్**

**(నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 8) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం ప్రజల అందరికీ కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు సమత ప్రకాష్ మాట్లాడుతూ...వరలక్ష్మి అమ్మవారు చల్లగా దీవించాలని ప్రతి ఏడాది శ్రావణ మాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం రోజు ఈ వ్రత వేడుకను భక్తి శ్రద్ధలతో జరుపుకోవడం ఎంతో సంతోషకరమైన విషయమని అన్నారు.వ్రతం అనేది శ్రేయస్సు మరియు సంపద దేవత అయిన లక్ష్మీ దేవతను దీవించే ఒక పండుగ అని అన్నారు. ప్రధానంగా దక్షిణ భారత దేశంలో వివాహిత మహిళలు ఈ వ్రతాన్ని శ్రావణమాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం రోజు ఆచరిస్తారన్నారు.



## ఘనంగా పండుగల సాయన్న జయంతి వేడుకలు



**ధన్వాడ లో ఘనంగా పండుగల సాయన్న జయంతి వేడుకలు**

**నేటి సాక్షి,నారాయణపేట, ఆగస్టు 8 :**ధన్వాడ మండల కేంద్రంలోని బస్టాండ్ దగ్గర శ్రీ నీరటి నర్సిములు నాయుడు ముదిరాజ్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా ఉపాధ్యక్షులు & ధన్వాడ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు గారి ఆధ్వర్యంలో తెలంగాణ రాబిన్ హుడ్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పండుగ సాయన్న ముదిరాజ్ 165 వ జయంతి మహోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. శ్రీ నీరటి నర్సిములు నాయుడు ముదిరాజ్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా ఉపాధ్యక్షులు & ధన్వాడ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ పండుగ సాయన్న గారు బడుగు బలహీన వర్గాల కోసం అహర్నిశలు పోరాటం చేసి బానిస సంఖ్యలను తెంచి వారి జీవితాలలో వెలుగులు నింపాడని అదేవిధంగా దొరలపై పెత్తందారులపై పోరాటం చేసి పేదలకు అండగా ఉన్నాడని తెలిపారు అదేవిధంగా ఆయన ఆశయ సాధనలో ప్రయాణించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో నీరటి రామచంద్రయ్య మార్కెట్ కమిటీ డైరెక్టర్, జట్రం గోవర్ధన్ మాజీ ఎంపిటిసి, సంద బాల నరసింహులు ఉపాధ్యక్షులు, మాణిక్యాల శివరాములు, సంద బాలరాజు, ఆనంద్, శ్రీహరి, శ్రీనివాసులు, రాజు, రాజశేఖర్ రెడ్డి, రామాంజనేయులు, లక్ష్మన్న, బోడ సత్తయ్య, బోయ రవికుమార్, వెంకటయ్య, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ బన్నాల సుడిగాలి పర్యటన

- **చిల్కానగర్ డివిజన్ లో కార్పొరేటర్ బన్నాల సుడిగాలి పర్యటన**



**నేటి సాక్షి ఉప్పల్ ఆగస్టు 9 :** చిల్కానగర్ డివిజన్లోని పలు బస్తీల్లో కాలనీలో జిహెచ్ఎంసి, వాటర్ వర్క్స్ అధికారులతో బస్తీ వాసులతో కలిసి సుడిగాలి పర్యటన చేసిన కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, డివిజన్ లో నీ న్యూ రామ్ నగర్ కాలనీలో, అదేవిధంగా యాదగిరి రేషన్ షాప్ వీధిలో (10) పది లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న స్టార్మ్ వాటర్ డ్రైన్ పైప్ లైన్ పనులను పర్యవేక్షించారు శివాలయం వీధిలో బొడ్రాయి ప్రాంతంలో పెద్ద మస్జిద్ ప్రాంతంలో మరల మైసమ్మ ఆలయం ప్రాంతంలో, తెలంగాణ తల్లి విగ్రహం వెనకాల ప్రాంతంలో, ఎస్సీ కమ్యూనిటీ హాల్ ప్రాంతంలో నాగదేవత ఆలయ ప్రాంతంలో స్టార్మ్ వాటర్ డ్రైన్లను, పలు సిసి రోడ్లను సీవరేజ్ లైన్ లను పరిశీలించడం జరిగింది బాగా దెబ్బతిన్న పైప్ లైన్ లను సిసి రోడ్లకు సీవరేజ్ పైప్ లైన్లకు యుద్ధ ప్రాతిపదికన నూతన ప్రతిపాదనలు తయారు చేయాల్సిందిగా జిహెచ్ఎంసి వాటర్ వర్క్స్ అధికారులను ఆదేశించడం జరిగింది. అనంతరం బస్తీ వాసులతో కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారం తో జిహెచ్ఎంసి వాటర్ వర్క్స్ నుంచి నిధులను వెచ్చించి వీలైనంత తొందరలో పరిశీలించిన పనులు అన్నిటినీ కూడా త్వరగా పూర్తయ్యే విధంగా చర్యలు చేపడతానని బస్తీ వాసులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఈ వెన్నెల గౌడ్, ఏఈ రాధిక, వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్ ,వాటర్ వర్క్స్ మేనేజర్ సత్యనారాయణ, సూపర్వైజర్ ఉపేందర్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి, కోకుండా జగన్, మాజీ అధ్యక్షులు చేర్యాల శ్రీనివాస్, సకినాల ప్రసాద్, రామ్ రెడ్డి, ఎండి షఫీ,ఎండీ గౌస్, సకినాల చందు, ఎండీ హమీద్, ఫరీద్, సూరజ్, మొయినుద్దీన్, బస్తీ మహిళలు శారద, చంద్రకళ, జహీదా బేగం, అనసూయ తదితరులు పాల్గొన్నారు.


## టీబీ వ్యాధిపై అవగాహన కార్యక్రమం



**నేటి సాక్షి (రేగుంట ప్రసాద్)లక్సెట్టిపేట :** టీబీ ముక్త్ భారత్ అభియాన్ అను టీబీ పై అవగాహన కార్యక్రమాన్ని మండలంలోని ఊత్కూర్ ,ఇటిక్యాల గ్రామాలలో శుక్రవారం మంచిర్యాల జిల్లా కలెక్టర్ మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఆదేశాల మేరకు ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సుధాకర్ అధ్యర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రోగ్రామ్ ఆఫీసర్ మాట్లాడుతూ.. ఈ వైద్య శిభిరం లో 60 మందికి ఎక్స్ రే మరియు తెమడ పరీక్షల నిమిత్తం లక్షెట్టిపేట ప్రభుత్వ ఆసుపత్రికి సిబ్బందితో కలిపి 102 వాహనాల్లో పంపించామన్నారు. మరో 50 మందికి సాధారణ పరీక్షలు నిర్వహించి వారికి మందులను అంజేయడం జరిగిందన్నారు. అనంతరం టిబి వ్యాధి గురించి ఎవరు భయపడొద్దని ఉదహరిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో వెంకట్రావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సతీష్ కుమార్, ఆర్ బీఎస్ కే వైద్యులు డాక్టర్ శరత్ బాబు, డాక్టర్ శోభ , టీబీ జిల్లా కో ఆర్డినేటర్ సురేందర్, జిల్లా ఎన్ సీడి డీపీసి లక్ష్మణ స్వామి ,సూపర్ వైజర్లు సురేష్, శోభ ,మార్త , ఎంఎల్ హెచ్ పి మౌనిక ,హెల్త్ అసిస్టెంట్లు గఫూర్, ఇసాక్ అహ్మద్, ఏఎన్ఎం విజయదర్శిని, చిలకమ్మ మరియు ఆశావర్కర్స్ పాల్గొన్నారు.

## తిరుమల శ్రీవారి సన్నిధిలో నవదీప్ రక్తదానం

- **11 సార్లు రక్తదానం చేసిన డాక్టర్ అశ్విని నవదీప్**



**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 8 :** తిరుమల శ్రీవారి సన్నిధిలో మహబూబ్ నగర్ జిల్లా కు చెందిన డాక్టర్ అశ్విని నవదీప్ శుక్రవారం రక్తదానం చేశారు.పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు, జూనియర్ రెడ్ క్రాస్ సమన్వయ కర్త లయన్ అశ్విని చంద్రశేఖర్ తనయుడు , తెలంగాణ జూనియర్ డాక్టర్ల సంఘం రాష్ట్ర ప్రతినిధి డాక్టర్ అశ్విని నవదీప్ రక్తదానం అవశ్యకతను గుర్తించి ఆపదలో ఉన్న వారిని రక్షించేందుకు వివిధ ప్రాంతాల్లో ఇదివరకు 10 సార్లు రక్తదానం చేసి యువతకు స్ఫూర్తిగా నిలిచారు. 11వ సారి తిరుమల శ్రీవారి సన్నిధిలో రక్తదానం చేయాలనే తలంపుతో డాక్టర్ అశ్విని నవదీప్ తిరుమల లోని అశ్విని హాస్పిటల్ (టిటిడి రక్త నిధి కేంద్రం )లో రక్తదానం చేశారు. తిరుమల శ్రీవారి సన్నిధిలో రక్తదానం చేసిన డాక్టర్ అశ్విని నవదీప్ ను టి టి డి రక్త నిధి కేంద్రం వైద్యాధికారి డాక్టర్ గౌరి ప్రశంసా పత్రాన్ని ప్రదానం చేశారు. అంతే కాకుండా రక్తదానం చేసిన డాక్టర్ అశ్విని నవదీప్ కు శ్రీవారి ప్రత్యేక దర్శనం అవకాశం కలిగించారు. అనంతరం రక్తదాత డాక్టర్ అశ్విని నవదీప్ మాట్లాడుతూ అన్ని దానాల కన్నా రక్తదానం ఉన్నతమైనది అన్నారు. రక్త దాతలు ఆపదలో ఉన్న వారికి ప్రాణ దాతలతో సమానమని అన్నారు.రక్తదానం చేయడం ఆరోగ్యానికి మంచిదని అన్నారు. తిరుమల శ్రీవారి సన్నిధిలో రక్తదానం చేయడం ఒక గొప్ప అవకాశంగా భావిస్తున్నట్లు డాక్టర్ నవదీప్ అన్నారు. రక్తదానం ప్రాణ దానంతో సమానమనే విషయాన్ని యువత గుర్తించి రక్తదానం చేయాలని కోరారు. ఇదిలా ఉండగా తిరుమల శ్రీవారి సన్నిధిలో రక్తదానం చేసిన డాక్టర్ అశ్విని నవదీప్ ను పలువురు ప్రముఖులు ప్రత్యేకంగా అభినందించారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శనివారం
9 ఆగస్టు 2025


# దివ్యాంగుల ఉపాధి పై ఉచిత శిక్షణ అవగాహన సదస్సు



**నేటి సాక్షి, గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్):** యూత్ 4 ఫౌండేషన్, సంస్థ సహకారంతో దివ్యాంగులకు కరీంనగర్ జిల్లాలోని ఎనిమిది మండలాలలో ఉచిత శిక్షణ, ఇవ్వనున్నట్లు సంస్థ తెలంగాణ అసిస్టెంట్ మేనేజర్ మొహమ్మద్ షాహిద్, మోరే కృష్ణ, తెలిపారు. శుక్రవారం గన్నేరువరం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన దివ్యాంగుల ఉపాధి పై ఉచిత శిక్షణ అవగాహన సదస్సులో ముఖ్యఅతిథిగా వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగులకు కంప్యూటర్ .టైలరింగ్. ఎలక్ట్రిషన్. ప్లంబింగ్. బ్యూటిషన్ తదితర కోర్సుల్లో 30 రోజులలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన వివరించారు.. కోర్సు పూర్తి చేసిన దివ్యాంగులకు సర్టిఫికెట్ అందజేస్తామని కోర్సును బట్టి లోన్, వృత్తి సామాగ్రిని అందజేస్తామని అన్నారు . దివ్యాంగులు ఈ కోర్సులో శిక్షణ పొందేందుకు అర్హులన్నారు. దరఖాస్తు చేసుకోవడానికి గన్నేరువరం మండల కేంద్రంలోని సూపర్ మార్కెట్ ఎదురుగా ఉన్న యూత్ 4 ఫౌండేషన్ శిక్షణ కేంద్రంలో ఫోన్ నెంబర్: 9281152803 కు సంప్రదించాలన్నారు. ఈ అవకాశాన్ని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ పాశం ఎల్లయ్య, మల్టీ ట్రైనర్ బత్తిని శారద, కొలుపుల మహేందర్, మొగిలి ఐలయ్య, కొండా శ్రీనివాస్, బుర్ర రామచంద్ర,, ముక్కెర భూమయ్య, బుర్ర భారతి, బుర్ర చంద్రం గౌడ్ సంధవేణి తిరుపతి, కాంతాల వసంత్ రెడ్డి, తిప్పర్తి ఉపేందర్, రామంచ మల్లేశం, కొవ్వంపల్లి ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# దారిలేక ధరంపల్లి బారేగూడ గ్రామాలకు తెగిపోయిన బంధం?

- ధరంపల్లి బారేగూడ గ్రామాలలో మళ్ళీ మొదలైన కష్టాలు?
- చందాలు వేసుకుని మరమత్తులు చేపట్టిన రైతులు గ్రామస్థులు



**నేటి సాక్షి,కొమరం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి ఆగస్టు 8 :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలం డబ్బా గ్రామ పంచాయతీ పరిధిలో ధరంపల్లి బారేగూడ గ్రామాల మధ్య వాగు సమీపంలో రోడ్డు సౌకర్యం లేక రెండు గ్రామాల ప్రజలు రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు వాగు సమీపంలో అటు ధరంపల్లి ఇటు బారేగూడ గ్రామాల సరిహద్దులో రోడ్లు తెగిపోయి రైతులు నరక యాతన అనుభవిస్తున్న పట్టించుకునే నాధుడే కరువయ్యాడు అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గత కొన్ని సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం వర్షాకాలం వస్తే చాలు రైతులకు కూలి పనులకు వెళ్లేవారికి సైతం ఈ కష్టాలు తప్పడం లేదు అధికారులకు ప్రజాప్రతినిధులకు ఎన్ని సార్లు చెప్పిన పట్టించుకున్న పాపాన పోలేదని రైతులు వాపోయారు అధికారులకు ప్రజాప్రతినిధులకు ఎన్ని సార్లు చెప్పిన పట్టించుకోక పోవడంతో గత మూడు సంవత్సరాలు ఎస్ ఆర్ ఎస్ యూత్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు గుర్లే శ్రీనివాస్ సొంత ఖర్చులతో రోడ్డుకు మరమత్తులు చేశారు కానీ ఈ సంవత్సరం వర్షాకాలం మొదలుకొని బారి వర్షాలతో తాత్కాలిక రోడ్డు కొట్టుకు పోవడంతో రెండు గ్రామాల ప్రజలకు రైతులకు మళ్ళీ మొదలయ్యాయి గత కొన్ని సంవత్సరాలుగా వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు గ్రామంలో వచ్చి రోడ్డుకు శాశ్వత సౌకర్యం కల్పించి సమస్యను పరిష్కరిస్తామని హామీలు ఇచ్చి పోటోలకు పోజులిచ్చి పోటోలకు మాటలకే మరిమిత మయ్యారు తప్ప గ్రామాల ప్రజలకు ఒరిగిందేమీ లేదని ఆవేదన చెందుతున్నారు అధికారులకు ప్రజా ప్రతినిధులకు పాలకులకు చెప్పిన ఫలితం లేకుండా పోయిందని రాజకీయ నాయకులపై విరక్తి చెందిన గ్రామస్థులు రైతులు చందాలు వేసుకుని మరమత్తులు చేపట్టారు

# చట్టబద్ధ,రాజ్యాంగబద్ధ సంస్థల నిర్వీర్యాన్ని వ్యతిరేకించండి



## సిపిఎం పార్టీ డిమాండ్.

**నేటి సాక్షి వికారాబాద్:** చట్టబద్ధ,రాజ్యాంగబద్ధ సంస్థల నిర్వీర్యానికి పాల్పడుతున్న బీజేపీ విధానాలను దేశ ప్రజలు ముక్తకంఠంతో వ్యతిరేకించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మైపాల్ ప్రజలకు పిలుపునిచ్చారు.కేంద్ర కమిటీ పిలుపు మేరకు బీహార్ రాష్ట్రంలో ఓటర్ సవరణ జాబితాకు వ్యతిరేకంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎన్నెపల్లి చౌరస్తా అంబేద్కర్ దగ్గర నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీహార్ రాష్ట్రంలో ఎన్నికలు సమీపిస్తున్న సందర్భంగా అర్హులైన 65 లక్షల మంది ఓటర్లను ఓటరు జాబితా నుండి తొలగించడాన్ని ప్రజలందరూ వ్యతిరేకించాలన్నారు. కుల, మత ప్రాతిపదికగా ఓటర్ల తొలగింపు రాజ్యాంగ వ్యతిరేకమన్నారు.బీహార్ రాష్ట్రంలో ఎన్నో సంవత్సరాలుగా నివాసం ఉంటూ, స్థానికంగా ఉపాధి పొందుతున్న ప్రజలను ఓటరు జాబితా నుండి తొలగించడం అన్యాయం అన్నారు. 65 లక్షల మందిని ఓటర్ జాబితా నుండి తొలగించడంపై అత్యున్నత న్యాయస్థానం సైతం అభ్యంతరాలు వ్యక్తం చేసినప్పటికీ, బిజెపి ఎన్నికల కమిషన్ అడ్డం పెట్టుకొని తన నియంతృత్వాన్ని కొనసాగించడం దారుణమన్నారు.బీహార్ రాష్ట్రంలో ప్రజల వ్యతిరేకతను దృష్టి మరల్చుడానికి,సమస్యల నుంచి ప్రజలను పక్కదోవ పట్టించడానికి అర్హులైన వారిని ఓటర్ జాబితా నుండి తొలగించడం దుర్మార్గమన్నారు.ఎన్నికల కమిషన్ ను అడ్డుపెట్టుకొని బీజేపీ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నదని విమర్శించారు.బిజెపి అధికారం దక్కించుకోవడం కోసం ఎంతకైనా తెగిస్తుంది అని తెలియజేయడానికి ఇది ఒక నిదర్శనం అన్నారు. కొన్ని రాష్ట్రాలలో గవర్నర్ వ్యవస్థను అడ్డం పెట్టుకొని,మరి కొన్ని రాష్ట్రాలలో ఈడీ, సీబీఐ వంటి సంస్థలను అడ్డం పెట్టుకొని తమ విధానాలకు మద్దతు పలకని వారిని తమ మాట వినని, ప్రతిపక్షపాలిత రాష్ట్రాలను, ప్రజా ప్రతినిధులను వేధించడం పరిపాటిగా మారిందని విమర్శించారు.అధికార నిలుపుదల కోసం చట్టబద్ధ, రాజ్యాంగబద్ధ సంస్థలను అడ్డం పెట్టుకుని అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న కేంద్ర ప్రభుత్వ చర్యలను ప్రజలందరూ వ్యతిరేకించాలన్నారు. చట్టబద్ధ రాజ్యాంగబద్ధ సంస్థలలోకి రాజకీయ ప్రమేయాన్ని జొప్పించి వ్యవస్థలు నిర్వీర్యానికి పాల్పడుతున్న బిజెపి విధానాలను దేశమంతా ఖండించకపోతే, భవిష్యత్తులో అన్ని రాష్ట్రాలలో ఇవే పరిస్థితిలో తలెత్తుతాయని హెచ్చరించారు. బిజెపి అనుసరిస్తున్నటువంటి నియంత్రత్వాలకు వ్యతిరేకంగా, భారత రాజ్యాంగం ప్రసాదించిన ఓటు హక్కు పరిరక్షణ కోసం ప్రజలు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పి రామకృష్ణ బుగ్గయ్య సుదర్శన్ నవీన్ ఉప్పలి మల్కయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు

## వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.



**నేటి సాక్షి వికారాబాద్:** వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయ కాన్ఫరెన్సు హాలు నందు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై జిల్లా అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేస్తూ...ఎలాంటి సమస్యలు తలెత్తకుండా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జయప్రదం చేయాలన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను కలెక్టర్ కార్యాలయ ఆవరణలో నిర్వహించనున్నామని అందుకనుగుణంగా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. వేడుకలకు వచ్చే అతిథికి పోలిసు గౌరవ వందనంతో పాటు వేడుకలలో పోలిసు బందోబస్త్ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తెలిపారు.వేడుకల సందర్భంగా విద్యుత్ అంతరాయం కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలకు ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై సంబంధిత శాఖల అధికారులు స్టాళ్లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.ఆరోగ్య, అగ్నిమాపక సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆయన తెలిపారు.ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, ఎం.సుదీర్, జిల్లా రెవెన్యూ అధికారి మంగీలాల్, అడిషనల్ ఎస్పి మురళీధర్, ఆర్డిఓ వాసుచంద్ర, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వర్షాలతో నేల కూలిన ఇల్లు

## సాయం చేయాలని వేడుకుంటున్న బాధితుడు



**నేటి సాక్షి, నల్లబెల్లి ప్రతినిధి ఆగస్టు 08:** వర్షంతో నేల కూలిన ఇల్లు నల్లబెల్లి మండలం రుద్రగూడెం గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే గురువారం రాత్రి వర్షం పడటంతో రుద్రగూడెం గ్రామానికి చెందిన భాష బోయిన భాస్కర్, తండ్రి ఎర్రయ్య, గురువారం రాత్రి కురిసిన వర్షానికి ఇంటి గోడలు నాని ఇంటి పైకప్పుతో సహా మొత్తం ఇల్లు నేలమట్టం అయింది. ఇంట్లో ఉన్న కుటుంబ సభ్యులు అప్రమత్తమై ముందుగానే ఆ రాత్రి వేరే ఇంట్లో తలదాచుకున్నారు. విషయం తెలుసుకున్న నల్లబెల్లి తహసిల్దార్ ముప్పుకృష్ణ కూలిపోయిన ఇంటిని చూసి విచారణ చేయడం జరిగినది, అంటూ తెలిపారు. తక్షణమే జిల్లా కలెక్టర్ కు, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఆర్థిక సాయం కొరకు ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామంటూ తెలిపారు.అకాల వర్షంతో ఇల్లు కూలిపోయిన భాష బోయిన భాస్కర్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని. బాధితులు, ప్రజా ప్రతినిధులు,గ్రామస్తులు, విజ్ఞప్తి చేశారు. కూలిపోయిన ఇల్లును పరిశీలించి, తక్షణ ఆర్థిక సాయంతో పాటు, ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని బాధిత కుటుంబం కోరారు.

# మహేశ్వరం పోలీస్ స్టేషన్లలో ఎస్ఎఫ్ఐ రక్షాబంధన్



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 8 :** లిఖిత్ కుమార్ ఆధ్వర్యంలో మహేశ్వరం మరియు కందుకూరు పోలీస్ స్టేషన్లలో రక్షాబంధన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కే.వై.ప్రణయ్ హాజరై మాట్లాడుతూ:-నేటి సమాజంలో మహిళలు ఇంకా అణచివేతకు గురవుతున్నారు.వారిని వంటింటికే పరిమితం చేయకుండా సమాన హక్కులు,సమాన గౌరవం కల్పించాలి.మనందరం కలిసి వారి హక్కుల కోసం పోరాడాలి అన్నారు.రాఖీ పండుగ సోదర-సోదరీ అనుబంధానికి ప్రతీక అని,ఆ అనుబంధం జీవితాంతం నిలిచేలా చూడాలని ఆయన పిలుపునిచ్చారు.రంగారెడ్డి జిల్లాలో చదువుతున్న ప్రతి ఒక్క విద్యార్థినికి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో కీర్తన, తరుణ్, శ్వేత, శిరీష, రమ్య పాల్గొన్నారు.

# తపోవన్ పాఠశాలో ఆర్ఎస్ఎస్ రక్షాబంధన్ వేడుకలు



**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 8 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని దేవరకద్ర మండలం డోకూర్ తపోవన్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడాది పాఠశాలలో రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ ఏడాది కూడా రక్షాబంధన్ వేడుకలను భక్తిశ్రద్ధలతో సాంప్రదాయరీతిలో విద్యార్థులు, ఉపాధ్యాయులు నిర్వహించారు.ఈరక్షాబంధన్ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వర్కుటి నిరంజన్ రెడ్డి,పాఠశాల ఉపాధ్యాయులు చంద్రయ్య, నర్సింహులు , రవి, శ్రీనివాసులు, ఇక్బాల్ పాష, తిరుపతయ్య, కురుమూర్తి, అనురాధ, ఉమ, సబీహా, పావని, అనిత, భవాని, స్వప్న, శిరీష, కరిష్మా, మౌనిక, లత పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# రోడ్ సేఫ్టీ పై డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం



**నేటి సాక్షి ( రేగుంట ప్రసాద్ )లక్షెట్టిపేట :** పట్టణంలోని కే ఎస్ ఆర్ ఫంక్షన్ హాలులో శుక్రవారం రోడ్డు సేఫ్టీపై ఆటో, టాటా ఏసీ, స్కూల్ బస్ డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన మంచిర్యాల ఎసిపి ప్రకాష్ డ్రైవర్లకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా ఎసిపి డ్రైవర్లను ఉద్దేశించి మాట్లాడుతూ.. వాహనాల పత్రాలు అనగా ఆర్సీ, ఇన్సూరెన్స్, ఫిట్నెస్, పొల్యూషన్ అన్ని వాహనాల వెంట ఉంచుకోవాలన్నారు. ముఖ్యంగా స్కూల్ బస్ డ్రైవర్లు జాగ్రత్తగా అంకిత భావంతో వృత్తి చేపట్టాలని సూచించారు. మిమ్మల్ని నమ్మే పిల్లలను వాళ్ళ తల్లితండ్రులు మీతో స్కూల్స్ కి పంపడం జరుగుతుందని, వాళ్ళ నమ్మకాన్ని వమ్ము చేయకుండా తల్లితండ్రుల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలన్నారు. ప్రతి బస్సుకు డ్రైవర్ మరియు క్లినర్ తప్పకుండా ఉండాలి. వాళ్ళ వివరాలు బస్సులో అంటించుకోవాలని తెలిపారు. వివిధ ప్రాంతాల్లో పిల్లలను బస్ దింపిన తర్వాత క్లినర్ వాళ్ళను దగ్గరుండి రోడ్డు దాటించాలన్నారు. వాళ్ళు వెళ్తారులే అని ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యం వహించకూడదన్నారు.ఇప్పటి నుండి అన్ని వాహనాలు ఆకస్మిక తనికీలు చేయడం జరుగుతుందనీ గుర్తుంచుకొని డ్యూటీలు చేయాలన్నారు. ఈ ఆవగాహన కార్యక్రమంలో లక్షెట్టిపేట సీఐ రమ-ణమూర్తి, ఎస్సై గోపతి సురేష్, ఎస్సై-2 రామయ్య, దండేపల్లి ఎస్సై తహసీయోద్దీన్ తో పాటు పోలీస్ సిబ్బంది మరియు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సుమారు 200మంది డ్రైవర్లు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యలు లేకుండా చూడండి

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు**
**డైనమిక్ లీడర్ దంతోజి నరసింహచారి**



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం,ఆగస్టు 8 :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం లో... డైనమిక్ లీడర్ దంతోజి నరసింహ చారి మాట్లాడుతూ విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ప్రణాళికలతో వ్యవహరించాలని విద్యుత్ శాఖ అధికారులకు తెలియజేస్తూ మహేశ్వరం ఏ ఈ చక్రపాణి కి మరియు కందుకూరు ఏఈ కి ప్రతినిత్యం రాత్రి వేళల్లో నియోజకవర్గంలో ఎక్కడ సమస్య ఉంది అంటూ ఫోన్ కాల్ మీకు వచ్చిన వెంటనే స్పందించవలసిందిగా తెలియజేశారు అదే విధంగా ప్రజలు కూడా సహకరించాలి ఎవరు కూడా వర్షం పడే టైంలో బయటికి రావద్దు మరియు చెట్ల కింద ముఖ్యంగా ఉండరాదు విద్యుత్ స్తంభాల దగ్గరికి ఎవరు కూడా వెళ్లొద్దు ముఖ్యంగా ఇనుప స్తంభాలు ఏవైతే ఉంటావో వాటి దగ్గరికి వెళ్లకుండా దూరంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి ప్రస్తుతం సెలవులో ఉన్న సందర్భంగా ప్రతి ఒక్కరూ పిల్లలని జాగ్రత్తగా చూసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేస్తూ అలాగే నియోజకవర్గంలో ఉన్నటువంటి ఏఈలకు ముఖ్యంగా.. నియోజకవర్గ వ్యాప్తంగా ఎక్కడ ఎలాంటి కరెంటు సమస్య లేకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని తెలియజేశారు

# నీకు నేను రక్ష..! నాకు నువ్వు రక్ష..!!

**మాస్ట్రో పాఠశాల ఆధ్వర్యంలో ముందస్తు రాఖీ వేడుకలు**

**పోలీస్ శాఖ, వైద్య సిబ్బందికి రాఖీలు కట్టిన విద్యార్థులు**





**నేటి సాక్షి ప్రతినిధి, రుద్రంగి : ( కోక్కుల వంశీ ) :**వేములవాడ నియోజకవర్గంలోని కథలాపూర్ మండలకేంద్రలోని మాస్ట్రో పాఠశాల కరస్పాండెంట్ ఆకుల రాజేష్, ప్రిన్సిపాల్ ఆకుల రంజిత్ ఆద్వర్యంలో స్థానిక పోలీస్ శాఖ సిబ్బందితో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బందికి, ఆర్ ఎంపీలకు విద్యార్థులు నేను నీకు రక్ష.. నువ్వు నాకు రక్ష.. అంటూ రాఖీలు కట్టి, ఆశీర్వదించారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ ఆకుల రాజేష్, ప్రిన్సిపాల్ ఆకుల రంజిత్ మాట్లాడుతూ... సమాజానికి రక్షణ కల్పిస్తున్న టువంటి పోలీసు శాఖతో పాటు వైద్యులు దేవుళ్లతో సమానమని, మనిషి ప్రాణాపాయ స్థితిలో ఉన్నప్పుడు ముందుగా దేవుడిని, తరువాత డాక్టర్నే మొక్కుతారని అలాంటి వైద్యులు మనల్ని రక్షిస్తున్నారు. కాబట్టి మనందరం వారికి రక్షణగా ఉండాలని రాఖీ పండగ వేడుకలు నిర్వహించామని మాస్ట్రో పాఠశాల కరస్పాండెంట్ ఆకుల రాజేష్, ప్రిన్సిపల్ ఆకుల రంజిత్, డైరెక్టర్ ఆకుల రాజేందర్ లు తెలిపారు.

# షైనింగ్ స్టార్ విస్డం పాఠశాలలో రాఖీ వేడుకలు



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** పట్టణంలోని షైనింగ్ స్టార్ విస్డం పాఠశాలలో విద్యార్థులు ముబ్బుగా శనివారం రాఖీ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కుర్ర కాంతి, డైరెక్టర్ వినోద్ లు మాట్లాడుతూ, విద్యార్థులు పాఠశాలలో అందరూ కలిసి మెలిసి ఉంటూ, సోదర భావంతో అన్న చెల్లలు భావన తో కలసి మెలగాలని, రాఖీ పండుగ యొక్క విశిష్టత గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థినులు, విద్యార్థులకు రాఖీ కట్టి సోదర-సోదరీమణుల బంధాన్ని గుర్తు చేసుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాలాజీ, సోమయ్య, కుసుమ, కాంతమణి, మంగమ్మ, చిన్న తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్**



**నేటి సాక్షి వికారాబాద్ :** వికారాబాద్ జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో పోలింగ్ స్టేషన్ ల హేతుబద్ధీకరణకు సన్నాహాలు, కొత్త పోలింగ్ స్టేషన్ ఏర్పాటు తో పాటు భవనాల గుర్తింపు తదితర అంశాలపై వివిధ రాజకీయ పార్టీల ప్రతి నిధులతో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ తో కలిసి జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీలనుద్దేశించి కలెక్టర్ మాట్లాడు తూ పోలింగ్ కేంద్రాల్లో బూతు స్థాయి ఏజెంట్ల ప్రాధాన్యత ఎంతో అవసరమని, వంద శాతం ఏజెట్ల నియామకానికి ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ఏజెంట్ల నియామకం ఆగస్టు 14 లోపు పూర్తి చేయాలన్నారు. పోలింగ్ కేంద్రంలో 1200 మంది కంటే ఎక్కువ మంది ఓటర్లు ఉండకూడదనే నిబంధనల మేరకు ఎన్నిక కమిషన్ అనుమతి మేరకు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయవలసి ఉంటుందని ఆయన తెలిపారు.జిల్లాలో 118 పోలింగ్ కేంద్రాలలో 1200 కు పైగా ఓటర్లు ఉన్నట్లుగా గుర్తించి సిద్ధంగా ఉంచినట్లు కలెక్టర్ తెలిపారు. ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు చేసుకునే విధంగా ప్రజలకు చేరే విధంగా చూడాలని కలెక్టర్ సూచించారు.100 సంవత్సరాలు పూర్తయిన ఓటర్లను గుర్తించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కుటుంబంలోని ఓటర్లు ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని రాజకీయ పార్టీల ప్రతినిధులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, ఏవైనా సందేహాలు, డూప్లికేట్ ఓటర్ల వివరాలతో పాటు 4 నియోజక వర్గాల ఎన్నికల రిటర్నింగ్ అధికారుల దృష్టికి తీసుకు వెళ్లాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నేమత్ అలీ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి రామ్ రెడ్డి,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ ఎమ్మెల్యే కవ్వంపల్లి

- **యూరియా కొరత గులాబీల సృష్టే**
- **గన్నేరువరం మండలంలో 70 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంచిన ఎమ్మెల్యే కవ్వంపల్లి**



**నేటిసాక్షి,గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్) :** రైతులకు అవసరమైనంత మేరకు యూరియా బస్తాలను అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మాన కొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. గన్నేరువరం మండల కేంద్రంలోని రైతు వేదికలో మండలానికి చెందిన 70 మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు 18 లక్షల 73 వేల రూపాయల విలువగల చెక్కులను శుక్రవారం ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో యూరియాకు కొరత లేదని, అయినప్పటికీ బీఆర్ఎస్ నాయకులు యూరియా కొరత ఉందంటూ దుష్ప్రచారం సాగిస్తున్నారని విమర్శించారు. ఆ పార్టీకి చెందిన వారే ఎరువుల దుకాణాల యజమానులను బెదిరింపులకు గురిచేస్తూ ఒక్కొక్కరు 30 /40 బస్తాలు చొప్పున తీసుకెళ్లి కృత్రిమ కొరత సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ వాళ్లు చెబుతున్నట్టుగా యూరియా కొరత లేదని, ఈ విషయంలో రైతులెవరు ఆందోళన చెందావద్దన్నారు. రైతులకు అవసరమైన ఎరువులను అందజేస్తామని ఆయన తెలిపారు. నిరుపేదల వైద్యం ఖర్చులకు సీఎంఆర్ఎఫ్ పథకం ఆర్థికంగా అండగా నిలుస్తున్నదని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. పేదల వైద్యానికి సీఎంఆర్ఎఫ్ పథకం భరోసా కల్పిస్తూ వారిని ఆదుకుంటుందని అన్నారు. నిరు పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఆయన చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమని ఆయన గుర్తు చేశారు. ప్రజల ఆశలు ఆకాంక్షలకు అనుగుణంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తున్నదని ఎమ్మెల్యే కవ్వంపల్లి చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి కిరణ్మయి, గన్నేరువరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి,రాష్ట్ర నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, చింతల శ్రీధర్ రెడ్డి, మాతంగి అనిల్, బొడ్డు సునిల్, తాళ్ల పెల్లి శ్రీనివాస్ గౌడ్, ముస్కు కరుణాకర్ రెడ్డి,బద్దం సంపత్ రెడ్డి న్యాత జీవన్, కయ్యం సంపత్, నక్క మహేష్, హరీష్, తదితరులు పాల్గొన్నారు.

# హిమాయత్ సాగర్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

- **హిమాయత్ సాగర్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి**



**నేటి సాక్షి ప్రతినిధి రంగారెడ్డి ఆగస్టు 8 :** భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా వాసులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా క్షేత్ర స్థాయిలో అప్రమత్తంగా ఉండేందుకు సంబంధిత అధికారులు వారి బృందాలతో సిద్ధంగా ఉన్నారని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి తెలిపారు. శుక్రవారం రాజేంద్రనగర్ మండలంలోని హిమాయత్ సాగర్ చెరువు నాలుగు గేట్లను ఎత్తిన సందర్భంగా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి గేట్లను, చెరువులోని నీటి సామర్థ్యాని పరిశీలించారు. నాలుగు గేట్లను వదిలి దిగువకు నీటిని వదిలినందున పరివాహక ప్రాంతాల్లో వాస్తవ పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ వాస్తవ పరిస్థితిలను ఎప్పటికప్పుడు పరిశీలించి సిబ్బందికి తగిన సూచనలు, సలహాలు ఇవ్వాలని ఆయన అన్నారు. రానున్న రెండు రోజులు భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి సామాజిక మాధ్యమాలలో అవగాహన కల్పించాలని సూచించారు. లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సిద్ధంగా ఉండాలని, అక్కడ అన్ని సదుపాయాలు కల్పించాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ప్రతి సమస్యకు తక్షణ పరిష్కారం చూపించాలని, ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.గురువారం రాత్రి శేరిలింగంపల్లి, షాద్ నగర్, మరికొన్ని ప్రాంతాల్లో 7 నుంచి 10 సెంటి మీటర్ల వర్ష పాతం నమోదు అయినందున, దీనిపై ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి, జిల్లా మంత్రి ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నందున జిల్లా యంత్రాంగం కూడా ఎలాంటి సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉన్నదని ప్రజలు అధికారులకు సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శనివారం
9 ఆగస్టు 2025


# అనుచిత పోస్టులు చేసేవారిపై కఠిన చర్యలు

- **సామాజిక మాధ్యమాల్లో ఇతరుల మనోభావాలను దెబ్బతీసేలా అనుచిత పోస్టులు చేసేవారిపై కఠిన చర్యలు**

**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి ఆగస్టు 8 :** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పరిధిలో సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు, దుష్ప్రచారం మరియు ఇతరుల మనోభావాలు దెబ్బతీసే విధమైన పోస్టులు పెట్టేవారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐ.పి.ఎస్ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ. ఒక ప్రకటన ద్వారా తెలిపిన వివరాలు.రాబోయే గణేష్ ఉత్సవాలు, మిలాద్ ఉన్ నబి పండగల సందర్భంగా జిల్లా ప్రజలు కులమతాలకు అతీతంగా తమ పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలని కోరారు.సామాజిక మాధ్యమాలు ఇన్స్టాగ్రామ్, వాట్సప్ ఫేస్బుక్ ట్విట్టర్.గ్రూపులలో ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా, ఒక వర్గానికి



కించపరిచే విధంగా ఉన్న, తమకు తెలియని వీడియోలు, ఫోటోలు పోస్టులు చేసిన, వాటిని ఇతరులకు ఫార్వర్డ్ చేసిన ఆ గ్రూపు అడ్మిన్ నీ బాధ్యుడిగా చేస్తూ, ఫార్వర్డ్ చేసిన వారిపైన కేసులు నమోదు చేయబడుతాయి అని తెలిపారు. సామాజిక మధ్యమాలను మంచి పనులకు తప్ప వేరే రకంగా వినియోగించే వాళ్లపైన ప్రత్యేకంగ నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు. జిల్లాలో ఈ తరహా కార్యకలాపాలకు పాల్పడే వారిని అనుక్షణం పోలీసులు గమనిస్తూ ఉండాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది కావున ఈ తరహా నేరాలకు పాల్పడే వారిని వెంటనే పట్టుకొని అట్టి వారిపై కేసులు నమోదు చేయాలని పోలీసులకు సూచించారు. పోలీసులు నిరంతరం 24/7 పరిశీలిస్తుంటారని తెలిపారు. లేని వార్తలను ఉన్నట్లు సృష్టించి, ఇతర పత్రికల పేర్లను వాడుతూ సోషల్ మీడియాలో షేర్ చేసిన, ఇతరుల మనోభావాలను దెబ్బతీసేలా మార్ఫింగ్ చేసిన ఫోటోలు వీడియోలు క్రియేట్ షేర్ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.సోషల్ మీడియాలో ఎవరైనా పోస్టులు చేసిన, ఫార్వర్డ్ చేసిన జాగ్రత్తగా గమనించి చేయాలని ఎస్పీ సూచించారు. ప్రజలు అత్యవసర సమయంలో పోలీస్ కంట్రోల్ రూమ్ 8712670551 కి లేదా డయల్ 100 కి సమాచారం అందించాలని తెలిపారు.

# విద్యుత్ సమస్యలు రాకుండా చూడాలి

## విద్యుత్ అధికారులతో సమీక్ష నిర్వహించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**నేటి సాక్షి ప్రతినిధి షాద్ నగర్ ఆగష్టు 08 :** షాద్ నగర్ నియోజకవర్గంలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ప్రణాళికతో వ్యవహరించాలని విద్యుత్ శాఖ అధికారులకు షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ సూచించారు.శుక్రవారం షాద్ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విద్యుత్ అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా నిర్వహించారు.నియోజకవర్గంలో ట్రాన్స్ఫార్మర్ల, పోల్స్, వైర్స్ కోసం కొంత మంది రైతులు ఇబ్బంది పడుతున్నారని తన దృష్టికి వచ్చిందని,అందుకే ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కని కలిసి పెద్ద ఎత్తున ట్రాన్స్ఫార్మర్లు,విద్యుత్ సామాగ్రిని మంజూరు చేయించానని తెలిపారు.ఇప్పుడు మంజూరు అయిన ట్రాన్స్ఫార్మర్,విద్యుత్ సామాగ్రి తో వెంటనే సమస్యలు పరిషారమయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఎక్కడైనా ట్రాన్స్ఫార్మర్ రిపేర్ అయితే రిపేర్ అయిన ట్రాన్స్ఫార్మర్ స్థానంలో బిగించడానికి ప్రత్యా



మ్నాయంగా కొన్ని ట్రాన్స్ఫార్మర్ లను అందు బాటులో ఉంచుకోవాలి కోరారు.గ్రామాల్లో విద్యుత్ సమస్యలు ఏర్పడితే విద్యుత్ శాఖ సిబ్బంది అందుబాటులో ఉండి సమస్య పరిష్క రించాలని కోరారు. సమీక్షలో అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ముఖ్య, విద్యుత్ డీఈ, ఎడిఈ, ఏఈలు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ నులిపురుగుల నివారణ దినం

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి లలిత దేవి

**నేటి సాక్షి వికారాబాద్ :** జిల్లాలోని 1 నుండి 19 సంవత్సరాల వయసు గల 2,34,632 మంది బాలబాలికలు అందరికీ పాఠశాలలు, కళాశాలలు అంగన్వాడి కేంద్రాలలో చదువుతున్నటువంటి విద్యార్థులకు, బడికి వెళ్ళని పిల్లలకు కూడా 1 నుండి 19 సంవత్సరాల వయస్సు గల వారందరికీ నులిపురుగు నిర్మూలన టాబ్లెట్ ఆల్బెండజోల్ మాత్రను వేయడం జరుగు తుందని తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాఠశాలలు , కళాశాలలు అంగన్వాడి కేంద్రాలలో ఆల్బెండజోల్ మాత్రలు వేయడం జరుగుతుంది. కనుక 19 సంవత్సరాల వయసులోపు వారందరికీ ఆల్బెండజోల్ మాత్రలు వేసే విధంగా పాఠశాల ఉపాధ్యాయులు లేదా తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలని కోరారు.ఆగస్టు 11న ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోకుండా తప్పిపోయిన వాళ్లకు ఆగస్టు 18 వ తేదీన మాత్రలు వేయడం జరుగుతుంది.సాధారణంగా నులిపురుగులు మానవ శరీరంలోకి కలుషితమైన ఆహారము, అపరిశుభ్రమైన చేతులు ద్వారా చేరుతాయి.నులి పురుగులు కలిగిన



పిల్లలలో రక్తహీనత, అలసట, బుద్ధి మాంద్యం, శారీరక, మానసిక ఎదుగుదల లోపించడం వంటి లక్షణాలు కనిపిస్తాయి కాబట్టి పిల్లలు చదువులలో వెనుకబడే అవకాశం ఉంటుంది. పిల్లలలో ఎదుగుదల లేకుండా ఇబ్బంది పడే పిల్లలకు నులిపురుగు నివారణ మాత్ర ఆల్బెండజోల్ అనేది ఒక శక్తి మాదిరిగా పనిచేసి నులి పురుగులను నివారించి వాళ్లు తీసుకున్న ఆహార మొత్తం శరీరానికి పట్టేలా సహాయపడుతుంది.కనుక పిల్లలు బలంగా శక్తివంతంగా తయారవుతారు. ఆటలలో చదువులో చురుకుగా ఉంటారు.కాబట్టి వైద్య సిబ్బంది, వైద్యులు నిర్దేశించిన మోతాదు మేరకు పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయడం జరుగుతుంది. సమాజంలో ప్రతి ఒక్కరూ కూడా పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం వల్ల ఇటువంటి వ్యాధులు దరి చేరకుండా జాగ్రత్త వహించవచ్చు. ముఖ్యంగా భోజనానికి ముందు మలవిసర్జన తర్వాత సబ్బుతో చేతులు కడుక్కోవడం ద్వారా నులిపురుగులు వ్యాప్తి చెందకుండా అడ్డుకోవచ్చు.గత అనేక సంవత్సరాలుగా ఎటువంటి దుష్పరిణామాలు లేకుండా మనము నులిపురుగుల నివారణ కార్యక్రమము జరుపు కుంటున్నాం.కాబట్టి నాయకులు, ప్రజా ప్రతినిధులు, పిల్లల తల్లిదండ్రులు ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించాలని కోరడమైనది.

# కురుమ సంఘము నూతన కార్యవర్గం ఎన్నిక



- **కందుకూర్ కురుమ సంఘం నూతన అధ్యక్షునిగా-పాముల శ్రీశైలం**

**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ మండల కేంద్రంలో... కందుకూరు గ్రామ కురుమ సంఘము నూతన కార్యవర్గం ఎన్నిక అభ్యక్షులుగా పాముల శ్రీశైలం కురుమ,ఉపాధ్యక్షులు గాఎగ్గిడి గణేష్ కురుమ, కందడి నర్సింహా కురుమ, ప్రధాన కార్యదర్శి గా పాముల కృష్ణ కురుమ కోశాధికారి గా చిందం ప్రశాంత కురుమ,సంయుక్త కార్యదర్శి గా బండ బీరప్ప కురుమ సహాయ కార్యదర్శి గా..పాముల రవీందర్ కురుమ, ప్రచార కమిటి :- ఇమ్మి శ్రీకాంతి కురుమ,కార్యవర్గ సభ్యులు గా ఎగ్గిడి రాజు కురుము కందడి లక్ష్మిన్ కురుమ పాముల బుగ్గ రాములు కురుమ, ఇమ్మిడి శ్రీశైలం కురుమ , పట్నం సురేష్ కురుమకందుకూరు గ్రామ కురుమ సంఘము నూతన కార్యవర్గం ఎన్నిక అభ్యక్షులుగా పాముల శ్రీశైలం కురుమ ఉపాధ్యక్షులు గా ఎగ్గిడి గణేష్ కురుమ, కందడి నర్సింహా కురుమ ,ప్రధాన కార్యదర్శి గా పాముల కృష్ణ కురుమ కోశాధికారి గా చిందం ప్రశాంత కురుమ,సంయుక్త కార్యదర్శి గా బండ బీరప్ప కురుమసహయ కార్యదర్శి గా పాముల రవీందర్ కురుమ, ప్రచార కమిటి :- ఇమ్మి శ్రీకాంతి కురుమ, కార్యవర్గ సభ్యులు గా ఎగ్గిడి రాజు కురుము కందడి లక్ష్మిన్ కురుమ పాముల బుగ్గ రాములు కురుమ, ఇమ్మిడి శ్రీశైలం కురుమ , పట్నం సురేష్ కురుమకందుకూరు గ్రామ కురుమ సంఘము నూతన కార్యవర్గం ఎన్నిక అభ్యక్షులుగా పాముల శ్రీశైలం కురుమ, ఉపాధ్యక్షులు గాఎగ్గిడి గణేష్ కురుమ, కందడి నర్సింహా కురుమ,ప్రధాన కార్యదర్శి గా పాముల కృష్ణ కురుమ, కోశాధికారి గా చిందం ప్రశాంత కురుమ,సంయుక్త కార్యదర్శి గా బండ బీరప్ప కురుమ, సహాయ కార్యదర్శి గా పాముల రవీందర్ కురుమ, ప్రచార కమిటి :- ఇమ్మి శ్రీకాంతి కురుమ,కార్యవర్గ సభ్యులు గాఎగ్గిడి రాజు కురుము,కందడి లక్ష్మిన్ కురుమ పాముల బుగ్గ రాములు కురుమ, ఇమ్మిడి శ్రీశైలం కురుమ , పట్నం సురేష్ కురుమ ఈ యొక్క కార్యక్రమంలో.. మండల కురుమ సంఘము అధ్యక్షులు అచ్చన పండు కురుమ, నియోజక వర్గ ప్రధాన కార్యదర్శి ఎగ్గిడి సత్తయ్య కురుమ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

## గౌతమి మోడల్ హైస్కూల్లో



**నేటి సాక్షి,నారాయణపేట, ఆగస్టు 8 :** నారాయణపేట జిల్లాలోని లాల్కోట క్రాస్ రోడ్ వద్ద ఉన్న గౌతమ్ మోడల్ హైస్కూల్ విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేయడమేమనగా ఈరోజు మన పాఠశాలలో రక్షాబంధన్ సెలబ్రేషన్స్ అంగరంగ వైభవంగా నిర్వహించుకోవడం జరిగింది. రక్షాబంధన్ యొక్క విశిష్టతను టీచర్లు విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గౌతమ్ మోడల్ హై స్కూల్ కరస్పాండెంట్ రాజేందర్ రెడ్డి, ప్రిన్సిపల్ రాధిక, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# బిసి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పండగ సాయన్న జయంతి వేడుకలు




**నేటిసాక్షి, మిర్యాలగూడ :** పట్టణంలోని బిసి భవన్ లో బిసి సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం పండగ సాయన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిసి సంఘం నాయకులు సాయన్న చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిసి సంఘం నాయకులు కస్తూరి ప్రభాకర్, కోలా సైదులు, పెద్ది శ్రీనివాస్ గౌడ్ లు మాట్లాడుతూ, అట్టడుగు వర్గాల ప్రజల హక్కుల కోసం పోరాడి, హత్యకు గురయిన సాయన్న ఆశయ సాధన కోసం బీసీ సంఘం నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ కో కన్వీనర్లు దాసరాజు జయరాజు, చేగొండి మురళీ యాదవ్, బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్, బీసీ సంఘం నాయకులు, మహేష్ గౌడ్, బంటు రమేష్ ముదిరాజ్, జవాజీ సత్యనారాయణ, ఈశ్వరా చారు,రాజశేఖర్, చిరంజీవి, ఎస్ యాదగిరి నారాయణ, లక్ష్మణ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన అంజిల్ రెడ్డి



**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 8 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం ప్రజలకు దేవరకద్ర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూనేటి అంజిల్ రెడ్డి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఆయన శుక్రవారం మాట్లాడారు. మన సంస్కృతి, సాంప్రదాయాలకు రాఖీ పండుగ అద్దం పడుతుందన్నారు. నియోజకవర్గంలోని ప్రజలందరూ రాఖీ పండుగను సుఖ సంతోషాలతో, ఆనందోత్సాహల మధ్య జరుపుకోవాలని అంజిల్ రెడ్డి ఆకాంక్షించారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన తాజా మాజీ సర్పంచ్



**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 8 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం మదనాపురం పట్టణ తాజా మాజీ సర్పంచ్ రాంనారాయణ శుక్రవారం దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన రాంనారాయణ ను కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి స్వాగతం పలికారు.